26-6Pg1exHMNWJQE.qxd:26-6Pg1exHMNWJQE.qxd 1/1/02 7:54 AM Page 1

: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
26-6-2026 శుక్రవారం
సంపుటి: 32 సంచిక: 146
పేజీలు: 16 వెల: 6.50



గురువారం వెనిజులాలో భూకంపం ధాటికి కుప్పకూలిన భవనాలు

## స్వల్ప వ్యవధిలో రెండు భారీ భూకంపాలు

### రాజధాని, మరికొన్ని నగరాల్లో నేలకొరిగిన భవనాలు, హోటళ్లు

### ఆకాశం నిండిపోయిన ధూళి మేఘాలు

### మృతులు 200 పైనే, వెయ్యి మందికి పైగా క్షతగాత్రులు

**కారకాస్,జూన్ 25:** వెనిజులా కరీబియన్ తీరప్రాంతంలో బుధవారం సాయంత్రం సంభవించిన రెండు వరుస భారీ భూకంపాలు ఆ దేశాన్ని వణికించాయి. రాజధాని కారకాస్ సహా పలు నగరాల్లో భూమి కంపించడంతో అనేక భవనాలు కుప్పకూలాయి. భారీ ఆస్తి నష్టం సంభవించడంతో పాటు కరీబియన్ తీర ప్రాంత దేశాలు సునామీ భయంతో వణికిపోయాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే నివేదిక ప్రకారం మొదట కారకాస్‌కు పశ్చిమాన 160 కిలోమీటర్ల దూరంలోని మొరోన్ సమీపంలో 7.1 తీవ్రతతో భూకంపం సంభవించగా, సరిగ్గా దాని తర్వాతి నిమిషంలోనే అదే ప్రాంతంలో 7.5 తీవ్రతతో రెండో భూకంపం కుదిపేసింది. భూ అంతర్భాగంలో కేవలం 10 నుండి 13 కిలోమీటర్ల లోతులోనే ఈ ప్రకంపనలు కేంద్రీకృతం కావడం వల్ల నష్టం తీవ్రత ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం 164 మందికిపైగా మృతిచెందగా971 మంది తీవ్ర గాయాల పాలయ్యారని తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగో తెలిపారు. శతాబ్ద కాలంలో వెనిజులా ఎదుర్కొన్న అత్యంత బలమైన >>2


క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది

## టిబి డ్యాం క్రెస్ట్ గేట్లు ప్రారంభించిన సిఎంలు చంద్రబాబు, రేవంత్, డికె శివకుమార్

### ఎపి, తెలంగాణ కర్ణాటక సిఎంలు కలిసి రైతు సమస్యలపై చర్చలు అపూర్వం

### గంగ, కావేరి అనుసంధానంతో భారత్ అన్‌స్టాపబుల్

### తుంగభద్ర కొత్తగేట్లతో రైతులకు పూర్తి భద్రత

### మునీరాబాద్ బహిరంగసభలో సిఎం చంద్రబాబు


గురువారం మునీరాబాద్ బహిరంగ సభలో కేంద్రమంత్రి పాటిల్‌తో కలిసి సంఘీభావం ప్రకటించిన ముగ్గురు సిఎంలు చంద్రబాబు, రేవంత్, శివకుమార్. చిత్రంలో తెలంగాణ మంత్రి ఉత్తమ్, ఎపి మంత్రి నిమ్మల

# ఈ కలయిక చరిత్రాత్మకం

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో:** రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ నేతృత్వంలో ఆంధ్ర-కర్ణాటక- తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కర్ణాటకలోని టిబి డ్యాం వద్ద కలవడం, రైతుల ప్రయోజనాలపై కలిసి చర్చించడం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రాలు వేరైనా దేశంలోని మనమంతా ఒక్కటేనని రైతులప్రయోజనాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల రైతులకు సాగునీటిని, ప్రజలకు తాగునీటిని అందిస్తున్న తుంగభద్ర డ్యాం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గురువారం తుంగభద్ర జలాశయం సమీపంలోని ఒప్పల్ జిల్లా మునిరాబాద్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా టిబి డ్యాం ప్రాజెక్టుకు సంబంధించి 51 కోట్ల వ్యయంతో 33 కొత్త గేట్లను ఎపి, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. గురువారం గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎపి సిఎం చంద్రబాబు, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సిఎం డికె.శివకుమార్, కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్ పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాంలో 19 నెంబర్ గేటును సిఎం చంద్రబాబు, 18వ గేట్‌ను కర్ణాటక సిఎం డికె.శివకుమార్, 17వ గేట్‌ను కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్, 20వ గేట్‌ను తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభానికి ముందు కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ నేతృత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తుంగభద్ర ప్రాజెక్టు, జలాల వినియోగంపై సమావేశం అయ్యారు. 3 రాష్ట్రాల ప్రయోజనాలపై నలుగురు నేతలు విస్తృతంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా సభలో >>2

## సాగునీటి ప్రాజెక్టుల్లో పూడికతీతకు భారీ ప్రణాళిక

### - కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్

**అనంతపురం, జూన్ 25 ప్రభాతవార్త బ్యూరో :** దేశ వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల్లో పేరుకుపోయిన పూడిక తీసి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళిక చేపడుతోందని కేంద్ర ప్రభుత్వ జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ వెల్లడించారు. గురువారం కర్ణాటకలోని టిబి డ్యాం నూతనగేట్లను ముగ్గురు ముఖ్య >>2

## ప్రైవేటునుంచి ప్రభుత్వ బడులకు లక్షపైగా విద్యార్థులు

### సెప్టెంబరు 5 నుంచి 9,10 విద్యార్థులకు ఎఐ ట్యూటర్ విధానం: మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో ఈ యేడాది విద్యార్థుల హాజరు, అభ్యసన ఫలితాలపై దృష్టిసారించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూళ్లనుంచి... ప్రభుత్వ పాఠశాలలకు ఈ యేడాది 1,06,000 వేల మంది విద్యార్థులు కొత్తగా ప్రవేశాలు పొందారని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ముఖ్యంగా ప్రాథమికోన్నత పాఠశాలలు 7,620 ఉండగా.. 3,515(46.13 ) పాఠశాలల్లో గరిష్ట సామర్థ్యం మేర విద్యార్థుల ప్రవేశాలు పొందారని చెప్పారు. విద్యారంగంలో సంస్కరణల ఫలితంగానే విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయన్నారు. ఈ >>2

## జులై 1 నుంచి పాస్‌పోర్టు దరఖాస్తు ఫీజులు పెంపు

5లో

## 9వ తరగతిలో పాఠ్యాంశంగా 'ఎమర్జెన్సీ'



26-06pg2exHMNWJQET.qxd:26-06pg2exHMNWJQET.qxd 1/1/02 7:52 AM Page 1





గురువారం టిబి డ్యాంవద్దకు కేంద్రమంత్రితో కలిసి ఒకే బస్సులో ప్రయాణించిన ముగ్గురు సిఎంలు

## ఈ కలయిక చరిత్రాత్మకం

>> సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2024లో 19వ గేటు కొట్టుకుపోయినప్పుడు స్టాప్‌లాక్ గేట్ ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టామన్నారు. ప్రస్తుతం 33 క్రస్ట్ గేట్లను పునరుద్ధరించి ప్రాజెక్టును మరింత బలోపేతం చేశామన్నారు. ఈ ప్రక్రియలో ఎపి, కర్ణాటక ప్రభుత్వాలు సమన్వయంతో పని చేశాయని వెల్లడించారు. తుంగభద్ర నది చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను గుర్తు చేస్తూ విజయనగర సామ్రాజ్యానికి, హంపికి, తుంగభద్ర నది సహజ రక్షణ కవచంగా నిలిచిందన్నారు. జోగులాంబ ఆలయం, హంపి విరుపాక్షి ఆలయం, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం వంటి పుణ్యక్షేత్రాలు ఈ నది వెంబడి వెలిశాయని సిఎం చంద్రబాబు అన్నారు. దేశ భవిష్యత్తు కోసం నదుల అనుసంధానం అత్యంత అవసరమని సిఎం అభిప్రాయ పడ్డారు. కెన్-బెత్వా ప్రాజెక్టు ద్వారా ఉత్తర భారత దేశంలో నదుల అనుసంధానం విజయవంతంగా అమలు అవుతోందని, అదే తరహాలో గోదావరి నదుల అనుసంధానం జరిగితే ఎపిపి, తెలంగాణ, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. 1983లో ప్రధానితోపాటు నలుగురు సిఎంలు కలిసి తమిళనాడుకు 5 టిఎంసిల నీరు ఇవ్వాలని, ఉమ్మడి ఎపి, కర్ణాటక, మహారాష్ట్ర అంగీకారంతో చెన్నైకి 15 టిఎంసిలు అందించామని ఆయన గుర్తు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో జలాశాయాలకు నీటి ప్రభావం తగ్గుతోందని, నీటి వనరులను పొదుపుగా వాడాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఎపి మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.



గేట్లు తెరవడానికి ముందు పూజలు చేస్తున్న ముగ్గురు సిఎంలు చంద్రబాబు, రేవంత్, శివకుమార్

## పూడికతీతకు భారీ ప్రణాళిక

>> మంత్రులతో కలిసి ప్రారంభించిన తర్వాత జరిగిన సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తుంగభద్ర జలాశయంలో పూడిక పేరుకుపోవడంతో ఘననీయంగా నీటి నిల్వ తగ్గిపోయిందన్నారు. ఆంధ్ర-కర్ణాటక-తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన ఈ ప్రాజెక్టులో పూడిక తీయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టుల్లో పూడిక తీతకు సాంకేతిక సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని పూడిక తీసే బాధ్యత ఆయా రాష్ట్రాలదేనని ఆయన చెప్పారు. గతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి నీటి పంపిణీ విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండేవని సిఆర్ పాటిల్ గుర్తు చేశారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రులు ఇక్కడ కలుసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు.

భారత దేశంలో జాతీయ రహదారులను అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అదే విధంగా దేశంలో సాగునీటి ప్రాజెక్టుల నీటిని అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోందని, ప్రధాని నరేంద్ర మోడీ ఇందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి, డి.కె.శివకుమార్‌లతోపాటు ఎపి మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుతోపాటు కర్ణాటక, తెలంగాణ మంత్రులు పాల్గొన్నారు. తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2029లో మళ్లీ గెలుస్తాం

## విజన్ 2047 అమలు చేస్తాం

### మంత్రాలయం నియోజకవర్గం పార్టీ శ్రేణుల సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు

**మంత్రాలయం, జూన్ 25, ప్రభాతవార్త;** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలు, నాయకులకు సిఎం చంద్రబాబునాయుడు దిశా నిర్దేశం చేశారు. మంత్రాలయం మండలం మాధవరంలో గురువారం జరిగిన మంత్రాలయం నియోజకవర్గం పార్టీ శ్రేణుల సమీక్షా సమావేశం మంత్రాలయం టిడిపి ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జై తెలుగుదేశంతోనే సమావేశం ప్రారంభం కావాలన్నారు. కార్యకర్తలు, నాయకుల ఉత్సాహం చూస్తుంటే గెలుపే ఖాయమనిస్తుందన్నారు. బలమైన కులంలో ఉన్నవారు కావునా టికెట్ ఇచ్చామని, దామాషా పద్ధతిలోనే ఇచ్చామన్నారు. అన్ని కులాలకు న్యాయం చేస్తామన్నారు. కురువలకు ఎంపీ టికెట్ ఇచ్చి న్యాయం చేశామన్నారు. వైసీపీకి ప్రతిపక్షం కూడా రాలేదన్నారు. వైసీపీకి 11 వస్తాయా ఒకటి వస్తాయా అని తెలుసుకోవాలన్నారు. వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. నియోజకవర్గం మీ హక్కు పౌరషం తెచ్చుకుని పని చేయాలని పిలుపునిచ్చారు. నా ప్రణాళికలకు ఎప్పుడూ ఫెయిల్ కాలేదని, జెండా మోసిన కార్యకర్తల కోసం సమయం కేటాయిస్తామన్నారు. కార్యకర్తలకు అండగా ఉండాల్సిన బాధ్యతన ఉందన్నారు. ఓడిపోతామనే అనుమానం ఉండకూడదన్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ మళ్లీ గెలుస్తామన్నారు. యుద్ధానికి వెళ్లేటప్పుడు గెలుపు కోసమే వెళ్తామన్నారు. విజన్ 2047 అమలు చేస్తామన్నారు. దేశంలోనే అతి పెద్ద గని స్వర్ణగిరి అని, పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. టిబి డ్యాంకు వెళ్లి గేట్లు మార్చామని, ఆర్‌డీఎస్, గుండ్రేవులను కూడా నిర్మిస్తామన్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల సిఎంలతో మాట్లాడి ఆమోద యోగ్యంగా చేస్తామన్నారు. స్వర్ణాంధ్రగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మారుస్తామన్నారు. హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమను తయారు చేస్తామని తెలిపారు. మంత్రాలయంలో వలసలను పూర్తిగా నివారిస్తామన్నారు. 2004 తరువాత నాయకులు లేరని, పార్టీకి ద్రోహం చేశారన్నారు. అందరూ కలిసి పని చేయాలని సూచించారు. నియోజకవర్గంలో వర్గపోరు ఉండకూడదన్నారు. అభివృద్ధి బాధ్యత నాది, ఓట్లు వేయించే బాధ్యత మీది అని తెలిపారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మంత్రాలయం టిడిపి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డిపై నమ్మకం పెరిగిందని, ఆయనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నాడని సిఎం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను అందరినీ కలుపుకుని వెళ్తున్నాడని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయదుందుభి మోగించాలని పిలుపునిచ్చారు.

మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రాలయం టిడిపి ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాల ఏర్పాటుకు సిఎం కృషి చేయడంపై కృతజ్ఞతలు తెలియజేవారు. సాగు, తాగునీరు అందించాలని, హాఫ్ టిఎంసి నీరు కేటాయించాలని సిఎంను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, మాజీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, ముత్తురెడ్డి, సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

26-06-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, ఆరుద్ర కార్తె
ద్వాదశి రా.10.23, విశాఖ రా.7.16
వర్జ్యం : రా.11.45-రా.1.33
దు.ఉ.8.13-ఉ.9.05,
2) మ.12.36-మ.1.28
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు. ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.బంధువుల కలయిక.

**వృషభం:** సకుటుంబంగా వివాహాది శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానపరంగా బాధ్యత కలిగి వుంటారు.

**మిథునం:** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** ఏది లాభించే అంశమో, ఏది నష్టపరిచే అంశమో తెలివిగా తెలుసుకొని తదతనుగుణంగా మసలుకుంటారు.

**సింహం:** అందరిలోనూ ప్రత్యేకమైన గుర్తింపు లాభిస్తుంది. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. బంధువుల కలయిక.

**కన్య :** అదృష్టానికి దగ్గరగా రోజులు గడుస్తున్నట్లు తోస్తుంది. సంపూర్ణ శుభ ఫలితాలు మాత్రం చేతికి అందవు. ఆస్తి వివాదాలు.

**తుల:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసి నప్పుడు ఆలోచించి ముందుకు సాగడం మంచిది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** అధిక ప్రయోజనాలు కలిగి చౌకగా వచ్చే వస్తువులను కొనుగోలు చేస్తారు. లలిత కళలు అభ్యసిస్తారు.

**ధనుస్సు:** డబ్బు కన్నా మానవత్వానికి విలువనిచ్చి కొన్ని మంచి పనులు చేస్తారు. వ్యాపార విస్తరణ చేస్తారు.వస్త్రలాభం.

**మకరం:** ముఖ్యమైన బరువు బాధ్యతలను దించుకోగలుగుతారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొన్నప్పటికీ చికాకులు తప్పవు.

**కుంభం:** మాతృవర్గీయులు మీ సహాయ సహకారాలు అందుకుంటారు. పూర్వంలా కాక కొత్త తరహా ఆలోచనలు చేస్తారు.

**మీనం:** మీ గురించి చెడుగా ప్రచారం చేసే వ్యక్తులకు, దుష్టులకు దూరంగా వుండండి. స్పెక్యులేషన్ లాభించదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వైభవంగా సాగిన క్రెస్ట్‌గేట్ల ప్రారంభోత్సవం

### డ్యామ్ ప్రాంగణమంతా పండుగ వాతావరణం

**ఆదోని, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జీవనాడిగా పేరుగాంచిన తుంగభద్ర జలాశయంలో పునరుద్ధరించిన 33 క్రెస్ట్ గేట్ల ప్రారంభోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమక్షంలో కొత్త క్రెస్ట్ గేట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఒకేసారి నాలుగు గేట్లను తెరిచి జలాశయ భద్రతకు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. కర్ణాటక ముఖ్యమంత్రి డికె శివకుమార్ తన ఆరాధ్య దైవమైన గంగాధర అజ్జయ్య స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్యామ్ గేట్ల మరమ్మతు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తవడంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ప్రవేశ ద్వారాలను పూలతో, విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. దక్షిణ భారతదేశ దృష్టిని ఆకర్షించిన ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కట్టుదిట్టమైన భద్రత వివిఐపిల పర్యటన నేపథ్యంలో జలాశయం పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జలాశయంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ గుర్తింపు కార్డులు, అధికారిక పాస్‌లు పరిశీలించిన తర్వాతే అనుమతించారు. బాంబు నిర్వీర్య దళాలు, శునక దళాలు కీలక ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాయి. ప్రముఖులను క్రెస్ట్ గేట్ల ప్రారంభోత్సవ ప్రదేశానికి ప్రత్యేక బ్యాటరీ వాహనాల్లో తరలించారు. భద్రతా ఏర్పాట్లను సీనియర్ పోలీసు అధికారులు స్వయంగా పర్యవేక్షించారు. పర్యాటకులకు నిరా శప్రారంభోత్సవం సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యల కారణంగా పర్యాటకులను జలాశయ ప్రాంగణంలోకి అనుమతించలేదు. భద్రతకు హైటెక్ రక్ష ణతుంగభద్ర జలాశయం చరిత్రలో తొలిసారిగా క్రెస్ట్ గేట్ల భద్రత కోసం అత్యాధునిక ట్రైయాక్సియల్ టిల్ట్ సెన్సార్ సాంకేతికతను అమలు చేశారు. సాంప్రదాయ తనిఖీ విధానాలకు బదులుగా డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అత్యాధునిక సెన్సార్ల ఏర్పాటు క్రెస్ట్ గేట్ల కీలక భాగాల్లో 10 ప్రాంతాల్లో ట్రైయాక్సియల్ టిల్ట్ సెన్సార్లను అమర్చారు. ఈ సెన్సార్లు గేట్లలో సంభవించే అతి సూక్ష్మమైన కదలికలు, వంపులు, ఒత్తిడి మార్పులను మూడు కోణాల్లో (ఎక్స్. వై. జెడ్ ) నిరంతరం పరిశీలిస్తాయి. గేట్లు మిల్లీమీటర్ స్థాయిలో కదిలినా వెంటనే గుర్తించే సామర్థ్యం ఈ వ్యవస్థకు ఉంది. సెన్సార్లు సేకరించిన సమాచారాన్ని వైర్‌లెస్ రిపీటర్ల ద్వారా ప్రధాన నియంత్రణ కేంద్రానికి పంపిస్తాయి. దీంతో ఇంజనీర్లు ప్రతి క్షణం గేట్ల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించగలుగుతారు. లైవ్ డేటాతో ముందస్తు హెచ్చరికలు గరిష్ట నీటిమట్టం సమయంలో గేట్లపై పడే ఒత్తిడి, నిర్మాణ స్థిరత్వం, ఆపరేషన్ సమయంలో ఏర్పడే మార్పులను ఈ వ్యవస్థ నిరంతరం నమోదు చేస్తుంది. నిర్దేశిత పరిమితికి మించి కదలికలు లేదా ఒత్తిడి నమోదైతే వెంటనే హెచ్చరికలు జారీ అవుతాయి. దీంతో ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించే అవకాశం ఉంటుంది. భద్రతే ప్రథమ ప్రాధాన్య తగతంలో ప్లంబ్ లైన్ వ్యవస్థ ద్వారా గేట్లు, కాంక్రీట్ నిర్మాణాల స్థితిని పరిశీలించేవారు. ప్రస్తుతం అప్‌స్ట్రీమ్ ఒత్తిడి, లీకేజీలు తదితర అంశాలను కూడా కొత్త డిజిటల్ వ్యవస్థతో అనుసంధానించారు. లక్షలాది రైతులకు జీవనాధారమైన తుంగభద్ర జలాశయం భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రైవేటునుంచి ప్రభుత్వ బడులకు లక్షపైగా విద్యార్థులు



గురువారం పాఠశాల విద్యపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష దృశ్యం

>> యేడాది 159 పాఠశాలలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా రూపాంతరం చెందాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణపైనా సమావేశంలో చర్చించారు. అధిక ఫీజుల నియంత్రణకు ఇతర రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఈ యేడాది సెప్టెంబర్ 5 నుంచి ఫేజ్1 కింద 175 లీప్ పాఠశాలల్లో 9,10 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి ఏఐ ట్యూటర్ విధానాన్ని ప్రి పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. భవిష్యత్‌లో క్లిక్కర్స్‌కు ఏఐ ట్యూటర్‌ను అనుసంధానించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఐఆర్ పిఎస్ రెగ్యులరైజేషన్, హై స్కూల్ ప్లస్‌లలో గెస్ట్ లెక్చరర్ల రిక్రూట్ మెంట్ అంశంపైనా సమావేశంలో చర్చించారు.

**త్వరలో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి శంకుస్థాపన..**

అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీతో పాటు విశాఖలో డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీ, మంగళగిరిలో స్కిల్ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. ఇందుకు సంబంధించిన భవననమూనాలను మంత్రి పరిశీలించి పలు సూచనలు చేశారు. వచ్చేనెలలో అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీకి శంకుస్థాప నకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులువివరించారు. సమావేశంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి (ఇన్‌ఛార్జి)శ్యామలరావు, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండి దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వెనిజులాలో భూకంపం ధాటికి ధ్వంసమైన ఒక భవనం

## కుప్పకూలిన వెనిజులా

>> భూకంపా లలో ఇదిఒకటి. భూమి ఒక్కసారిగా ఊగిపోవడంతో ప్రజలు ప్రాణభయంతో ఇళ్ల నుండి వీధుల్లోకి పరుగులు తీశారు. అనేక భవనాల గోడలు కూలిపోయి లోపల ఉన్న ఫర్నిచర్ రోడ్డుపైకి కనిపించేలా దెబ్బతిన్నాయి. కారకాస్‌లోని ప్రముఖ అల్టామిరా పరిసర ప్రాంతాల్లో, తీర ప్రాంత నగరమైన లా గుఐరాలో బహుళఅంతస్తుల అపార్ట్‌మెంట్లు, గృహాలు కుప్పకూ లాయి. ప్రమాద స్థలాల నుండి భారీగా ధూళి మేఘాలు గాల్లోకి లేచాయి. విద్యుత్, ఇంటర్నెట్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలిగింది. దేశ అంతర్గత వ్యవహారాల మంత్రి డియోస్డాడో కాబెల్లో ప్రభుత్వ టెలివిజన్ ద్వారా మాట్లాడుతూ అల్టామిరా ప్రాంతంలో భవనాలు, ఇళ్లు కూలిపోయిన అత్యంత ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయి. అందుబాటులో ఉన్న అన్ని వనరులతో సహాయక చర్యలు అందిస్తున్నాయని తెలిపారు. తదుపరి ప్రకంపనలు వచ్చే ముప్పు ఉన్నందున ప్రజలు ఇళ్లలోకి వెళ్లకుండా బహిరంగ ప్రదేశాల్లోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంబులెన్సుల రవాణాకు ఆటంకం కలిగించకుండా వాహనదారులు సహకరించాలని కోరారు. ఈ భారీ భూకంపాల నేపథ్యంలో అమెరికాకు చెందిన పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం ప్యూర్టో రికో, యూఎస్ అండ్ బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్, అలాగే వెనిజులా తీర ప్రాంతాలకు తక్షణ సునామీ అడ్వైజరీ జారీ చేసింది. సముద్ర అలల్లో తీవ్ర మార్పులు, బలమైన పోటు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించినప్పటికీ, సుమారు గంట తర్వాత పరిస్థితి అదుపులోకి రావడంతో ఈ హెచ్చరికలను ఉపసంహరించుకున్నారు. కరీబియన్, దక్షిణ అమెరికా టెక్టోనిక్ ప్లేట్ల సరిహద్దుల్లో ఉండే వెనిజువెలా తీవ్రమైన భూకంపాల జోన్‌లో ఉంది. 1821 నాటి స్వాతంత్ర్య యుద్ధ విజయానికి గుర్తుగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ సెలవు దినం జరుపుకుంటున్న రోజే ఈ ఘోర విపత్తు సంభవించింది.

**పేకమేడలా కుప్పకూలిన 10 అంతస్తులహోటల్**

వెనిజులాలో ఇవాళ ఒక్క నిమిషం తేడాతో రెండు భారీ భూకంపాలు భారీ ఆస్తినష్టం కలిగించాయి. దేశంలోని లా గైరా రాష్ట్రంలో ఉన్న ఓ హోటల్ పేకమేడలా కూలింది. 10 అంతస్తులు ఉన్న ద హోటల్ ఎడువార్డ్ భూకంప ధాటికి శిథిలమైంది. ఆ హోటల్ ముందు నుంచి భూకంపం తర్వాత ఓ బైకర్ తీసిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. అయితే 7.2, 7.5 తీవ్రతతో కేవలం 40 సెకన్ల తేడాతో వెనిజువెలాలో ఇవాళ భూకంపాలు సంభవించిన విషయం తెలిసిందే. భారీ స్థాయిలో ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది.

**వెనిజులా భూకంపంపై ప్రధానిమోడీ విచారం**

వెనిజులాలో సంభవించిన వరుస భూకంపాల్లో ప్రాణ, ఆస్తినష్టం అపారంగా జరగడంపై ప్రధానిమోడీ విచారం వ్యక్తంచేసారు. ఇప్పటివరకూ 164 మంది మృతిచెందగా, 971మందికిపైగా గాయపడినట్లు వార్తలు అందాయి. ఈభూకంపాలపై ప్రధానిమోడీ స్పందించారు. బాధితకుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేసారు. ఈసంక్లిష్టసమయంలో వెనిజులాకుఅండగా ఉంటామని ప్రకటించారు.

**వెంటనే సాయమందిస్తాం: ట్రంప్**

భూకంపాలపై అమెరికాఅధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. వెంటనే తక్షణ సాయం అందిస్తామని వెల్లడించారు. భూకంప ప్రభావితప్రాంతాల్లో సహాయక చర్యలుచేపట్టాలని కోరారు. అన్ని ఏజెన్సీలు ఈ సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని, వెనిజులా ప్రజలు అమెరికాకు గొప్ప స్నేహితులని పేర్కొన్నారు. ఇప్పటికే ఆదేశంలో సహాయక బృందాలను సిద్ధంచేసామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబడియో అన్నారు.

## రాజ్యసభలో నూతన ఎంపీల ప్రమాణ స్వీకారం

### పెద్దల సభలో అడుగుపెట్టిన జనసేన

**విజయవాడ.జూన్ 25, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ నుంచి రాజ్యసభ సభ్యులుగా గురువారం ప్రమాణ స్వీకారం చేసారు. పార్లమెంట్ ఎగువ సభలో వీరు తమ పదవీ ప్రమాణ స్వీకారాన్ని లాంఛనంగా పూర్తి చేశారు. కొత్తగా ఎన్నికైన ఎపి నేతలు లింగమనేని రమేశ్, సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణలతో రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్ ఈ ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో ఒక ఆసక్తికరమైన ఘట్టం చోటు చేసుకుంది. జనసేన పార్టీ తరఫున పెద్దల సభలో అడుగుపెట్టిన మొట్టమొదటి ఎంపిగా లింగమనేని రమేష్ బాబు సరికొత్త చరిత్ర సృష్టించారు. తద్వారా ఎగువ సభలో జనసేన పార్టీ తన తొలి ఖాతాను అధికారికంగా తెరిచి రికార్డులకెక్కింది. టిడిపి నుంచి ఎన్నికైన చింతకాయల విజయ్ జాతీయ భాష అయిన హిందీలో ప్రమాణం చేసి సభ దృష్టిని ఆకర్షించారు. ఇక మిగిలిన ఎంపీలు తమ మాతృభాష అయిన తెలుగులో ప్రమాణ స్వీకారం చేసి తమ ప్రాంతీయ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రమాణ స్వీకారం పూర్తయిన వెంటనే నూతన ఎంపీలు వెళ్లి ఛైర్మన్‌కు అభివాదం చేశారు. రాజ్యసభ సభ్యులుగా కొత్త బాధ్యతలు స్వీకరించిన ఈ నలుగురు ఎంపీలకు ఛైర్మన్ రాధాకృష్ణన్ ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



గురువారం రాజ్యసభ ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్‌ను కలుసుకున్న చింతకాయల విజయ్

## రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్‌ను కలిసిన ఎంపి విజయ్

**విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త:** నూతన రాజ్యసభ సభ్యుడిగా చింతకాయల విజయ్ పార్లమెంట్ భవనంలో లాంఛనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన నేరుగా రాజ్యసభ ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్ ఛాంబర్‌కు వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దల సభకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకుని, తొలిసారి ఎంపీగా బాధ్యతలు చేపట్టిన చింతకాయల విజయ్‌కు ఈ సందర్భంగా ఛైర్మన్ సిపి రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరార్

### అనకాపల్లిలో పట్టివేత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూన్ 25 (ప్రభాత వార్త ):** కాకినాడ జిల్లాలోని పెద్దాపురం సబ్ జైలులో తీవ్ర కలకలం రేగింది. బైక్ దొంగతనం కేసులో రిమాండ్ అనుభవిస్తున్న ఓ ఖైదీ జైలు అధికారుల కళ్లు గప్పి పరారవ్వడం స్థానికంగా సంచలనంగా మారింది.అయితే, పారిపోయిన ఖైదీని పోలీసులు చాకచక్యంగా గాలించి,అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై జైలర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బైక్ దొంగతనం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోతుల సుందరం అనే వ్యక్తి జైలు నుంచి పరారైనట్లు సమాచారం అందడంతో ఒక్కసారిగా సబ జైలు సిబ్బంది ఉలిక్కిపడ్డారు. అయితే ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చేందుకు జైలు అధికారులు గట్టిగానే ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఖైదీ ఎక్కడికీ వెళ్లలేదని, సబ్ జైల్ క్యాంటీన్‌లోనే దాక్కున్నాడంటూ అధికారులు బుకాయించే ప్రయత్నం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.

అంతటి భద్రత ఉండే సబ్ జైలు నుంచి ఖైదీ సుందరం ఎలా పరారయ్యాడు అన్న విషయంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. జైలు సిబ్బంది సహకారంతోనే సుందరం పారిపోయాడా అనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఖైదీ తప్పించుకున్న తీరును తెలుసుకునేందుకు అధికారులు అర్ధరాత్రి వరకు జైలులోని సీసీటీవీ కెమెరాల పుటేజీని క్షుణ్ణంగా పరిశీలించారు.ఖైదీ పరారీ వెనుక అసలు నిజాలు ఏంటి జైలు సిబ్బంది నిరక్ష్యం ఉందా లేక ఎవరైనా సహకరించారా? అనే కోణంలో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.

# రెండేళ్లలో 4.51లక్షల ఇళ్ల నిర్మాణం

● డిసెంబర్‌కి మరో 4లక్షల పిఎంఎవై ఇళ్ల నిర్మాణం: మంత్రి పార్థసారథి





**విజయవాడ, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈరెండేళ్ళ కాలంలో రాష్ట్రంలో 4.51లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసామని, ఈఏడాది డిసెంబర్ నాటికి మరో 4లక్షల పియంఏవై (అర్బన్) ఇళ్ళను పూర్తిచేయటానికి చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలసు పార్థసారధి తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గృహ నిర్మాణ సమస్యలపై నిరంతరం ప్రజలతో ఇంట్రాక్ట్ అవుతున్నామన్నారు. ఇందులో భాగంగా ఫోన్ ద్వారా ప్రజల తెలిపి సమస్యలను తెలుసుకుంటున్నామని వాటిని విని వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం ఇళ్ళనిర్మాణానికి అనువుగా లేని ప్రాంతాల్లో పేదలకు ఇళ్ళస్థలాలు కేటాయించిందన్నారు. గతంలో కేటాయించిన లేఅవుట్‌లలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పియంఏవై-యు2 పథకం కింద పట్టణ ప్రాంతాల్లో గిరిజనులతోపాటు, అర్హులైన లబ్దిదారులకు ఇళ్ళ మంజూరు ప్రక్రియ కొనసాగుతుందని, కొత్తగా వచ్చిన 10లక్షల దరఖాస్తుల్లో 8 నుండి 9లక్షల మంది అర్హులను గుర్తించినట్లు మంత్రి చెప్పారు. అర్హులకు త్వరలో ఇళ్ళస్థలాలు కేటాయిస్తామన్నారు. నూజివీడు నియోజకవర్గ అభివృద్దికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు సారధి స్పష్టం చేసారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నూజివీడు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజిలు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నూజివీడు పట్టణంల ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రింగ్‌రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు నిధులు విడుదలయ్యాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. మామిడి రైతుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందన్నారు. నూజివీడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆదిపత్య రాజకీయాలు, ఆరాచక, విధ్వంసక చర్యలను ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఫోన్ ద్వారా తెలిపిన సమస్యలను సత్వరమే పరష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి సారధి నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.

# జులైలో మెగా ఫిల్మ్ వర్క్‌షాప్

● నవ్యాంధ్రలో సరికొత్త క్రియేటివ్ ఎకానమీ విప్లవం: మంత్రి కందుల దుర్గేష్

● సినిమా మేకింగ్‌తో 'ఎఐ' అనుసంధానం ● 24 క్రాఫ్ట్స్‌పై ట్రైనింగ్‌కు 'జాడెక్స్' ప్లాన్

● సచివాలయంలో మంత్రి దుర్గేష్‌తో 'జాడెక్స్' ప్రతినిధులు భేటీ



**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర రంగానికి సరికొత్త గ్లామర్, గ్లోబల్ టెక్నాలజీని అద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సరికొత్త క్రియేటివ్ ఎకానమీకి తెరలేపింది. ఏపీ యువతలోని సినిమా ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ, ఫిల్మ్ డెవలప్‌మెంట్‌కు అత్యంత ప్రాధాన్యత నిచ్చేలా జులైలో క్రియేటివ్ ఎకానమీపై ఒక వర్క్‌షాప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్‌ను 'జాడెక్స్ ఇన్నోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్' ఫౌండర్ దివ్య కొనకళ్ల, కోఫౌండర్ శశికుమార్ పెయ్యాల మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ, ఫిల్మ్ మేకింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించాలన్న వారి వినూత్న ప్రతిపాదనకు మంత్రి దుర్గేష్ సానుకూలంగా స్పందించారు. తద్వారా ఔత్సాహిక చిత్ర నిర్మాతలు, నూతన కళాకారులు, సాంకేతిక నిపుణులు, రచయితలు, డిజిటల్ కంటెంట్ క్రియేటర్లకు సినిమా నిర్మాణంలోని అత్యాధునిక సాంకేతికతలను పరిచయం చేయడం జరుగుతుందన్నారు. అంతేగాక పరిశ్రమ నిపుణుల పర్యవేక్షణలో వెండితెర అద్భుతాన్ని ఆవిష్కరించే 24 క్రాఫ్ట్స్ లో మెళకువలపై ఈ వర్క్‌షాప్‌లో ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. కథాభివృద్ధి, స్క్రీన్ ప్లే, ఏఐ సహాయక చిత్ర నిర్మాణం తదితర అంశాలపై పాల్గొనే వారికి లైవ్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తామన్నారు.

"ఆంధ్రప్రదేశ్ యువతలో అద్భుతమైన సృజనాత్మకత ఉంది. వారికి సరైన వేదిక, ఆధునిక సాంకేతికత తోడైతే టాలీవుడ్‌లో సరికొత్త సంచలనాలు సృష్టిస్తారు. ఈ క్రియేటివ్ ఎకానమీ వర్క్‌షాప్ ద్వారా స్థానిక టాలెంట్‌కు పెద్దపీట వేసి, ఏపీని సినిమా హబ్‌గా మారుస్తాం అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. జాడెక్స్ ఫౌండర్ దివ్య కొనకళ్ల మాట్లాడుతూ.. మంత్రి కందుల దుర్గేష్ విజనరీ ఆలోచనలకు తగ్గట్టుగా, ఈ వర్క్‌షాప్‌ను కేవలం థియరీ క్లాసుల్లా కాకుండా, ప్రతి ఒక్కరికీ ప్రాక్టికల్ అనుభూతిని ఇచ్చేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా డిజైన్ చేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# అంతర్జాతీయ స్థాయికి ఎపి పర్యాటకం

● పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని ఆ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేసారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో పర్యాటక రంగాన్ని శరవేగంతో ముందుకు తీసుకుని వెళ్తామన్నారు. ఎపికి పెట్టుబడులను ఆకర్షించడం, పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తోందన్నారు. సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్‌ను ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా పర్యాటక రంగాభివృద్ధిపై పలు కీలక సూచనలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించి కీలక ప్రకటనలు చేశారు. త్వరలోనే రాష్ట్రంలోని టూర్ ఆపరేటర్లు, ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని మంత్రి దుర్గేశ్ తెలిపారు.

pnb Housing Finance Limit Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001
ఫోన్: 011-23445200, వెబ్‌సైట్: www.pnbhousing.com CIN NO.: L65922DL1988PLC033856

**సవరణ**

దయచేసి గమనించండి, సవరించిన కార్యాచరణ అవసరాల కారణంగా, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 6-5-1, గ్రౌండ్ ఫ్లోర్, LNT హౌస్, నూకాలమ్మ గుడి వీధి, సూర్యారావుపేట, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001 వద్ద ఉన్న బ్రాంచ్ 28 సెప్టెంబర్ 2026 నుండి మూసివేయబడుతుంది మరియు మా ప్రస్తుత బ్రాంచ్‌తో పాటు తరలించబడుతుంది.

పైన పేర్కొన్న బ్రాంచ్‌లోని డిపాజిట్ హోల్డర్లు మరియు లోన్ కస్టమర్లతో సహా కస్టమర్లందరికీ ఇకపై ఈ క్రింది చిరునామాలో ఉన్న ప్రస్తుత బ్రాంచ్‌లో సేవలు అందించబడతాయి: PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 5వ అంతస్తు, డోర్ నెం. 2-1-47, శ్రీ రంగరాయణిమ్, రెసిడెన్స్, శ్రీనగర్, భానుగుడి జంక్షన్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533003.

సం/-. అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

AU SMALL FINANCE BANK A SCHEDULED COMMERCIAL BANK

## AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

**అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన**

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ ఇచ్చిన పట్టిక ప్రకారం పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది | తనఖా పెట్టిన ఆస్తి వివరణ |
|---|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 21630000013159, మేడిశెట్టి పట్టాభి రామారావు (రుణగ్రహీత), మేడిశెట్టి నాగ దుర్గ (సహ-రుణగ్రహీత), | 10-ఫిబ్రవరి-26 రూ. 8,80,206/- ఎనిమిది లక్షల ఎనభై వేల రెండు వందల ఆరు రూపాయలు మాత్రమే 09-ఫిబ్రవరి-26 నాటికి | 20-జూన్-26 | తూర్పు గోదావరి జిల్లా, మండపేట మండలం, అనపర్తి SRO పరిధిలోని కేశవరం గ్రామ పంచాయతీ, కేశవరం గ్రామంలోని RS నం. 199/9 కింద ఉన్న స్థలం మరియు అందులోని మంగళూరు పెంకుటి ఇల్లు. దీని విస్తీర్ణం 58.125 చదరపు గజాలు లేదా 48.600 చదరపు మీటర్లు మరియు ఇంటి విస్తీర్ణం 381 చదరపు అడుగులు ఇంటి నం. 3-449. సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పున: ప్రధాన రహదారి 33-10, పడమరన: తోటకూర సాంబయ్య స్థలం 33-10, ఉత్తరాన: పంచాయతీ రోడ్డు 15-05, దక్షిణాన: అల్లంపల్లి వెంకట కిషోర్ స్థలం 15-05.** |
| (లోన్ ఎ/సి నెం.) 22660000355422, బొండాల జార్జి (రుణగ్రహీత), బొండాల అనూష (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,42,916/- ఐదు లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల పదహారు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 | స్థిరాస్తి వివరాలు: పశ్చిమ గోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, అనంతపల్లి సబ్-రిజిస్ట్రీ పరిధి, ధుమంతునిగూడెం గ్రామ పంచాయతీ, ధుమంతునిగూడెం గ్రామం, RS నం. 81/4 లోని 121 చదరపు గజాల స్థలం మరియు అందులోని RCC భవనం పాత ఇంటి నం. 1-209 = కొత్త ఇంటి నం. 2-123 ఈ క్రింది సరిహద్దుల మధ్య - **తూర్పున: బొండాల బలరాజు గారి ఇల్లు మరియు 7 అడుగుల వెడల్పు గల దారి, పడమరన: పోలుమటి బలరాజు గారి ఇంటి స్థలం, ఉత్తరాన: బొండాల చెల్లారావు గారి ఇంటి స్థలం, దక్షిణాన: పంచాయతీ రోడ్డు** |
| (లోన్ ఎ/సి నెం.) 23630000032729, మోపాటి నాగ శ్రీనివాసు (రుణగ్రహీత), మోపాటి దేవి (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 9,40,771/- రూపాయలు తొమ్మిది లక్షల నలభై వేల ఏడు వందల డెబ్బై ఒకటి మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 20-జూన్-26 | తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, శ్రీ రాజానగరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, కలవచెర్ల గ్రామ పంచాయతీ ప్రాంతం, కలవచెర్ల రెవెన్యూ గ్రామం, సర్వే నం. 377/1 లోని 168 చదరపు గజాల స్థలం మరియు అందులోని డోర్ నం. 2-40/2 గల RCC దాబా ఇల్లు. ఈ సరిహద్దుల మధ్య ఉన్న 168 చదరపు గజాల స్థలం మరియు అందులోని దాబా ఇల్లు, తలుపులు, ద్వారబంధాలు, విద్యుత్ సదుపాయం, నీటి మార్గాలు మరియు సాధారణ వినియోగ హక్కులతో సహా. సరిహద్దులు - **తూర్పున: 56 అడుగులు - బలం వెంకటలక్ష్మి గారి ఇల్లు, పడమరన: 56 అడుగులు - పిల్ల కనకమ్మ గారి ఇల్లు, ఉత్తరాన: 27 అడుగులు - పంచాయతీ సి.సి. రోడ్డు, దక్షిణాన: 27 అడుగులు - తీర్ర సుబ్బారావు గారి స్థలం.** |
| (లోన్ ఎ/సి నెం.) 23630000035913, మల్లిపూడి కిషోర్ (రుణగ్రహీత), మల్లిపూడి లక్ష్మి (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 7,72,394/- ఏడు లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-2026 నాటికి | 20-జూన్-26 | తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు సబ్-డివిజన్ పరిధి, చాగల్లు మండలం, చిక్కాల గ్రామ పంచాయతీ ప్రాంతం, చిక్కాల గ్రామం, ఆర్.ఎస్. నం. 741/3 లోని మొత్తం ఎక.0-98 సెంట్ల స్థలంలో, ఆగ్నేయ దిశలో సమీప డోర్ నం. 6-57 వద్ద ఉన్న ఎక.0-12 ఎకరాల విస్తీర్ణంలో, 0-03 సెంట్లు లేదా 145.2 చదరపు గజాల ఖాళీ స్థలం. ఇందులో 110 చదరపు గజాల స్థలం మరియు దాత ఏర్పాటు చేసిన దారి స్థలంలో 1/4 వంతు అవిభక్త ఉమ్మడి హక్కు 35.2 చదరపు గజాలు కలిపి మొత్తం 145.2 చదరపు గజాల ఖాళీ స్థలం, సాధారణ దారులు, నీటి మార్గాలు మరియు అన్ని సాధారణ అనుభవ హక్కులతో సహా. సరిహద్దులు: **తూర్పున: 28-0 అడుగులు 7 1/2 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి, పడమరన: 27-9 అడుగులు మల్లిపూడి బాల్జీ స్థలం, ఉత్తరాన: 35-5 అడుగులు మల్లిపూడి అన్వేష్ స్థలం, దక్షిణాన: 35-5 అడుగులు మల్లిపూడి శేఖర్ భవనం మరియు కొంతమంది గ్రహీతల స్థలం.** |
| (లోన్ ఎ/సి నెం.) 23660001386904 & 24660001849333, వజ్రగొట్టి సింహాచలం (రుణగ్రహీత), వజ్రగొట్టి బేబీకుమారి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-2026 రూ. 10,48,701/- పది లక్షల నలభై ఎనిమిది వేల ఏడు వందల ఒక రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 | తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, శ్రీ కొవ్వూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, కపావరం పంచాయతీ, దొమ్మేరు శివారు కపావరం గ్రామం, 15వ బ్లాక్, రివిజన్ సర్వే నం. 404/1లో ఉన్న 223.22 చదరపు గజాల స్థలం మరియు దానిలో ఉన్న పాత డోర్ నం. 15-67, ప్రస్తుత డోర్ నం. 15-66, అసెస్‌మెంట్ నం. 477 కలిగిన ఆర్.సి.సి. దాబా ఇల్లు. సరిహద్దులు మరియు కొలతలు: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య 223.22 చదరపు గజాలు లేదా 186.640 చదరపు మీటర్ల స్థలం మరియు అందులో పైన పేర్కొన్న డోర్ నంబర్లతో కూడిన ఆర్.సి.సి. దాబా ఇల్లు (తలుపులు, ద్వారాలు, అల్మారాలు, కిటికీలు, సీలింగ్, విద్యుత్ సర్వీసు, సాధారణ దారి, నీరు, డ్రైనేజీ మరియు అన్ని సాధారణ వినియోగ హక్కులతో సహా). **తూర్పున: 41.0 అడుగుల పంచాయతీ రోడ్డు, పడమరన: తుపాకుల గోపాల కృష్ణ గారి ఇంటి స్థలం 41.0 అడుగులు, ఉత్తరాన: పేరాబత్తుల కిట్టయ్య గారి ఇంటి స్థలం 49.0 అడుగులు, దక్షిణాన: కట్ట సత్యనారాయణ గారి ఇంటి స్థలం 49.0 అడుగులు.** |
| (లోన్ ఎ/సి నెం.) 24630000007095, సభవతు బాబు నాయక్ (రుణగ్రహీత), సభవతు ఆదిలక్ష్మి బాయి (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 రూ. 5,45,858/- ఐదు లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే 03-జనవరి-26 నాటికి | 20-జూన్-26 | పల్నాడు జిల్లా, నరసరావుపేట రోడ్డు, వినుకొండ SRO, బొల్లాపల్లి మండలం, లాలిపురం గ్రామ పంచాయతీ, మెల్లవాగు గ్రామం, సర్వే నం. 217/1, అసెస్‌మెంట్ నం. 325, ఇంటి నం. 3-125. ఇందులో 98 చదరపు గజాల స్థలం మరియు దానిపై నిర్మించిన 200 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC నివాస గృహం. దీని సరిహద్దులు: **తూర్పున - దాత సభవతు బాబు నాయక్ యొక్క మిగిలిన స్థలం, పడమరన - సిమెంట్ రోడ్డు, ఉత్తరాన - నడిచే దారి, దక్షిణాన - కేతావతు బుజ్జి నాయక్ ఇల్లు.** |
| (లోన్ ఎ/సి నెం.) 24630000038796, దొప్పలపూడి వెంకట్రావు (రుణగ్రహీత), దొప్పలపూడి ఇంద్రమ్మ (సహ-రుణగ్రహీత), | 01-సెప్టెంబర్-25 రూ. 7,16,009/- ఏడు లక్షల పదహారు వేల తొమ్మిది రూపాయలు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 20-జూన్-26 | పల్నాడు జిల్లా, నరసరావుపేట రోడ్డు, వినుకొండ SRO, సావల్యాపురం మండలం, వెలుపూరు గ్రామ పంచాయితీ, వెలుపూరు గ్రామం, సర్వే నం. 270/E, ఇంటి నం. 2-153, అసెస్‌మెంట్ నం. 1431. ఇందులో 88.77 చదరపు గజాలు లేదా 74.56 చదరపు మీటర్లు విస్తీర్ణంలో, 700 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC పైకప్పుతో నిర్మించిన నివాస గృహం విద్యుత్ మీటర్, విద్యుత్ ఫిక్చర్లు మరియు ఇంటికి సంబంధించిన ఇతర సామాగ్రితో సహా ఉంది. దీని మొత్తం కొలత తూర్పు-పడమర మరియు ఉత్తర-దక్షిణ దిశలలో 798.93 చదరపు అడుగులు ఉంటుంది; ఇందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలు కూడా కలిసి ఉంటాయి. సరిహద్దులు: **తూర్పున దొప్పలపూడి వెంకట స్వామి ఇల్లు, పడమరన దొప్పలపూడి రాజారావు ఇల్లు, ఉత్తరాన సిమెంట్ రోడ్డు, దక్షిణాన దొప్పలపూడి యేసు ఇల్లు.** |
| (లోన్ ఎ/సి నెం.) 24630000044354, మేఘావతు అంజిబాయి (రుణగ్రహీత), మేఘావతు జీవల నాయక్ (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 8,49,780/- ఎనిమిది లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 | పల్నాడు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, వినుకొండ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, ఇపూరు మండలం, ఇపూరు గ్రామ పంచాయతీ, ఇపూరు గ్రామం, సర్వే నం. 271-15, అసెస్‌మెంట్ నం. 1204, డోర్ నం. 885. దీనిలో 169.4 చదరపు గజాలు లేదా 141.635 చదరపు మీటర్లు విస్తీర్ణంలో, 570 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC పైకప్పు కలిగిన నివాస గృహం విద్యుత్ మీటర్, విద్యుత్ ఫిక్చర్లు మరియు ఇంటికి సంబంధించిన ఇతర అనుబంధ వస్తువులతో సహా. తూర్పు నుండి పడమర మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు మొత్తం 1524.6 చదరపు అడుగుల విస్తీర్ణం మరియు అందులో ప్రస్తుతం ఉన్న లేదా భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. సరిహద్దులు: **తూర్పున పంచాయతీ బజార్, పడమరన బానవతు కోటేశ్వర నాయక్, ఉత్తరాన మేఘావతు సంధ్య నాయక్, దక్షిణాన మేఘావతు చంద్రు నాయక్.** |
| (లోన్ ఎ/సి నెం.) 24660001735917, అలూరి మోషే (రుణగ్రహీత), అలూరి యశోద (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,00,305/- ఐదు లక్షల మూడు వందల ఐదు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 | నరసరావుపేట రెవెన్యూ డివిజన్, నరసరావుపేట సబ్-డివిజన్, రొంపిచర్ల మండలం, సంతగుడిపాడు గ్రామ పంచాయతీ, సంతగుడిపాడు గ్రామం, సర్వే నం. 151/A, అసెస్‌మెంట్ నం. 1331, డోర్ నం. 5-261. దీనిలో 72.6 చదరపు గజాలు లేదా 60.70 చదరపు మీటర్లు విస్తీర్ణంలో, 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC పైకప్పు కలిగిన నివాస గృహం. మొత్తం 653.4 చదరపు అడుగుల విస్తీర్ణం అందులో ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. **తూర్పున: అలూరి నాగయ్య గారి స్థలం, పడమరన: లింగంగుంట్ల మాణిక్యరావు గారి స్థలం, ఉత్తరాన: అలూరి చిన్నీ గారి ఇల్లు, దక్షిణాన: పంచాయతీ రోడ్డు.** |
| (లోన్ ఎ/సి నెం.) 25660000335005, అనకాపల్లి శివ శంకర్ (రుణగ్రహీత), అనకాపల్లి నాగమణి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 6,43,448/- రూపాయలు ఆరు లక్షల నలభై మూడు వేల నాలుగు వందల నలభై ఎనిమిది మాత్రమే 12-మార్చి-26 నాటికి | 22-జూన్-26 | డోర్ నం. 104-11-175 గల దాబా ఇల్లు మరియు 54.31 చదరపు గజాల స్థలం సర్వే నం. 46. ఇది శ్రీ కడియం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని రాజమహేంద్రవరం రూరల్ మండలం, మోరంపూడి గ్రామం, హుకుంపేట గ్రామ పంచాయతీ, 11వ బ్లాక్‌లో ఉంది. ఆస్తి వివరాలు: 54.31 చదరపు గజాలు లేదా 45.40 చదరపు మీటర్ల స్థలం మరియు అందులోని డోర్ నం. 104-11-175 గల దాబా ఇల్లు విద్యుత్ సర్వీస్ నం. 1433806309018751. సాధారణ దారులు, నీటి ప్రవాహ మార్గాలు మరియు అన్ని సాధారణ అనుభవ హక్కులతో కూడినది. సరిహద్దులు: **తూర్పున 19.9 అడుగుల రోడ్డు, పడమరన 19.9 అడుగుల రోడ్డు, ఉత్తరాన 24.9 అడుగుల మేర మక్కా పెద్దింట్ల గారి ఇల్లు, దక్షిణాన 24.9 అడుగుల మేర అనువులపూడి దుర్గా భవాని గారి ఇల్లు.** |
| (లోన్ ఎ/సి నెం.) 22660001205449, పుచ్చగింజల నారాయణస్వామి (రుణగ్రహీత), పుచ్చగింజల జయలక్ష్మి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 5,87,376/- ఐదు లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 | అనంతపురం జిల్లా, అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా, బుక్కరాయసముద్రం మండలం, రెడ్డిపల్లె గ్రామ పంచాయతీ మరియు గ్రామం పరిధిలోని 1వ వార్డులో ఉన్న ఇంటి నంబర్ 1-41 గల ఆస్తి. వివరాలు: ఇంటి నంబర్ 1-41, అసెస్‌మెంట్ నంబర్ 462, సర్వే నంబర్ 32/2, విస్తీర్ణం ఎక.0-03.75 సెంట్లు లేదా 181.5 చదరపు గజాలు / 589 చదరపు అడుగులు మరియు తూర్పు వైపున రాస్తా (దారి) ఉంది. సర్వే నంబర్ 32/2లో దక్షిణం నుండి ఉత్తరం వైపుకు ఎక.0.15 సెంట్ల విస్తీర్ణంలో గట్టు ఉంది. రుణగ్రహీతలు/దరఖాస్తుదారులు: 1) పుచ్చగింజల జయలక్ష్మి, 2) పుచ్చగింజల రాజు, 3) పుచ్చగింజల గోపి, 4) పుచ్చగింజల రామచంద్ర. సరిహద్దులు - **తూర్పు: పుచ్చగింజల నారాయణ స్వామి తండ్రి: పి. చిన్న రుసింగప్ప ఆస్తి; పడమర: పుచ్చగింజల నారాయణ స్వామి తండ్రి: చిన్న రుసింగప్ప ఆస్తి; ఉత్తరం: పుచ్చగింజల రామచంద్ర ఆస్తి; దక్షిణం: పుచ్చగింజల గోపి ఆస్తి.** |
| (లోన్ ఎ/సి నెం.) 24660000541959, కరణం ప్రమీలమ్మ (రుణగ్రహీత), కరణం శ్రీనివాసులు (సహ-రుణగ్రహీత), | 01-సెప్టెంబర్-25 రూ. 8,71,187/- ఎనిమిది లక్షల డెబ్బై ఒక వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 20-జూన్-26 | అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా (R.D.) మరియు అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా (S.R.D.) పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం, బంతలూరు గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆస్తి. వివరాలు: స్వభావం - ప్రభుత్వ భూమి. మెట్ట భూమి, సర్వే నం. 198-1, విస్తీర్ణం 0.03.67 ఎకరాలు, ఇంటి స్థలం 0.016 ఎకరాలు, ఇంటి నం. 1-119, అసెస్మెంట్ నం. 6. కొలతలు: తూర్పు-పడమర 40 అడుగులు 12.19 మీటర్లు, ఉత్తర-దక్షిణ 40 అడుగులు లేదా 12.19 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 177.77 చదరపు గజాలు. ఇంటి కొలతలు: తూర్పు-పడమర 20 అడుగులు, ఉత్తర-దక్షిణ 30 అడుగులు; మొత్తం విస్తీర్ణం 600 చదరపు అడుగులు. మొత్తం విస్తీర్ణం: 0.03.67 ఎకరాలు లేదా 177.77 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున సి.సి. రోడ్డు, పడమరన ఎం. కొండమీద రాయుడు గారి ఇల్లు, ఉత్తరాన ఎం. కొండమీద రాయుడు గారి ఖాళీ స్థలం, దక్షిణాన రోడ్డు.** |
| (లోన్ ఎ/సి నెం.) 23660001366483, పిన్నదారి శంకర్ (రుణగ్రహీత), పిన్నదారి పద్మావతి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 7,52,663/- ఏడు లక్షల యాభై రెండు వేల అరువందల అరవై మూడు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 | అనంతపురం RD మరియు సింగనమల SRD పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం, చెన్నంపల్లి గ్రామ పొలం, బొమ్మలటపల్లి గ్రామ పంచాయితీ ప్రాంతం, 1వ వార్డులో ఉన్న ఆస్తి వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. స్వభావం-ప్రభుత్వ మెట్ట భూమి, సర్వే నం. 484-3, విస్తీర్ణం ఎకరం 0.01.65, ఇంటి నం. 1-275, అసెస్మెంట్ నం. 275. ఖాళీ స్థలం కొలతలు: తూర్పు-పడమర: 18 అడుగులు లేదా 5.48 మీటర్లు; ఉత్తర-దక్షిణం: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 80 చదరపు గజాలు. ఇంటి కొలతలు: తూర్పు-పడమర: 18 అడుగులు లేదా 5.48 మీటర్లు; ఉత్తర-దక్షిణం: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 720 చదరపు అడుగులు. ఇల్లు మరియు ఖాళీ స్థలం సరిహద్దులు: **తూర్పున కెంచల ఐయ్యమ్మ ఇల్లు, పడమరన బి. రాజా కుల్లయప్ప ఇల్లు, ఉత్తరాన రోడ్డు, దక్షిణాన సాకె తిరుపాలు ఇల్లు.** |
| (లోన్ ఎ/సి నెం.) 24660002606364 & 23660000278445, పోస వెంకటేష్ (రుణగ్రహీత), పోస ఉమాదేవి (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 6,29,389/- (రూ. ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల ఎనభై తొమ్మిది మాత్రమే) & రూ. 7,24,670/- (రూ. ఏడు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల డెబ్బై మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 | అనంతపురం R.D మరియు సింగనమల SRD పరిధిలోని కొండక్రింద అగ్రహారం పొలం హద్దులు, దయ్యాలకుంటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆస్తి వివరాలు: బాబు ప్రభుత్వ మెట్ట భూమి సర్వే నం. 149-1B, D.No. 4-371, Asst No. 371, విస్తీర్ణం 102.94 చదరపు గజాలు. కొలతలు: తూర్పు నుండి పడమరకు 42.5 అడుగులు లేదా 12.96 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 21.8 అడుగులు లేదా 6.64 మీటర్లు; ఇంటి కొలతలు: తూర్పు నుండి పడమరకు 31.7 అడుగులు లేదా 9.66 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 21.8 అడుగులు లేదా 6.64 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 691.06 చదరపు అడుగులు మొత్తం విస్తీర్ణం 102.94 చదరపు గజాలు. హద్దులు - **తూర్పు: సి.సి. రోడ్డు, పడమర: జి. రామ్మోహన్ ఇల్లు, ఉత్తరం: పి. శ్రీనివాసులు ఇల్లు, దక్షిణం: రోడ్డు.** |
| (లోన్ ఎ/సి నెం.) 23660001115846 & 24660000771995, తెలుగు పద్మావతి (రుణగ్రహీత), తెలుగు హేమసుందర్ (సహ-రుణగ్రహీత) | 01-సెప్టెంబర్-25 రూ. 5,66,273/- రూ. ఐదు లక్షల అరవై ఆరు వేల రెండు వందల డెబ్బై మూడు మాత్రమే రూ. 1,50,242/- ఒక లక్షా యాభై వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 22-జూన్-26 | డాక్యుమెంట్ ప్రకారం సర్వే నం. 156, డోర్ నం. 1-128/1, వీరభద్రస్వామి ఆలయం దగ్గర, తాటిపాడు గ్రామం, జూపాడు బంగ్లా మండలం, నందికొట్కూరు, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన గృహ ఆస్తి. మొత్తం విస్తీర్ణం 96.77 చదరపు గజాలు. గృహ ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్) కొలతలు: తూర్పు వైపు 13.0, పడమర వైపు 13.0, ఉత్తర వైపు 67.6, దక్షిణ వైపు 67.6. మొత్తం విస్తీర్ణం 96.77 చదరపు గజాలు; ప్లాట్ విస్తీర్ణం 442.0 చదరపు అడుగులు (RCC నిర్మాణం). సరిహద్దులు: **తూర్పున రాముడు గారి ఇల్లు, పడమరన సురేంద్ర గారి ఇల్లు, ఉత్తరాన ఎడిగ ఎల్లప్ప గారి భూమి, దక్షిణాన రోడ్డు.** |
| (లోన్ ఎ/సి నెం.) 22660001360165, చాకలి మద్దిలేటి (రుణగ్రహీత), చాకలి మమత (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 7,06,901/- ఏడు లక్షల ఆరు వేల తొమ్మిది వందల ఒక రూపాయి మాత్రమే 12-మార్చి-26 నాటికి | 22-జూన్-26 | డాక్యుమెంట్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఇంటి ఆస్తి H.No. 2-82/2, Sy. No. 149B, తాటిపాడు గ్రామ పంచాయతీ, జూపాడు బంగ్లా 35 బల్లవరం మండలం, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. మొత్తం విస్తీర్ణం 54.16 చదరపు గజాలు. కొలతలు (గ్రౌండ్ ఫ్లోర్): తూర్పు వైపు 37'5", పడమర వైపు 37'5", ఉత్తరం వైపు 13'0", దక్షిణ వైపు 13'0". మొత్తం వైశాల్యం 54.16 చదరపు గజాలు, ప్లాట్ వైశాల్యం 351 చదరపు అడుగులు (RCC). సరిహద్దులు - **తూర్పు: జయరాముడు ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: జనార్ధన్ గౌడ్ ఇల్లు, దక్షిణం: చాకలి మహేష్ ఇల్లు.** |
| (లోన్ ఎ/సి నెం.) 23660000273794, డి. మూర్తు జావలి (రుణగ్రహీత), రసూల్ బీ దూదెకుల (సహ-రుణగ్రహీత), | 10-ఫిబ్రవరి-26 రూ. 10,87,955/- పది లక్షల ఎనభై ఏడు వేల తొమ్మిది వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే 09-ఫిబ్రవరి-26 నాటికి | 22-జూన్-26 | డాక్యుమెంట్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఇంటి ఆస్తి Sy. No. 183/B/2B, H.No. 2-373/B3, మండలం గ్రామం, జూపాడు బంగ్లా మండలం, మండలం జి.పి. నందికొట్కూరు సబ్-డివిజన్, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా సర్వే నం. 182/B/2B, ఇంటి నం. 2-373/B3, మండలం గ్రామం, జపాడు బంగ్లా, మండలం, మండలం జి.పి., నందికొట్కూరు సబ్-డివిజన్, నంద్యాల జిల్లా. మొత్తం విస్తీర్ణం: 145.70 చదరపు గజాలు. కొలతలు: ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్) కొలతలు - **తూర్పు వైపు: 32.8, పడమర వైపు: 32.8, ఉత్తరం వైపు: 40.0, దక్షిణం వైపు: 40.0. మొత్తం విస్తీర్ణం 145.70 చ.గజాలు,** ప్లాట్ సరిహద్దులు - తూర్పున: దారి, పడమరన: ప్రభుత్వ భూమి, ఉత్తరాన: దారి, దక్షిణాన: పి. అబ్దుల్ అజీజ్ ఇల్లు. |
| (లోన్ ఎ/సి నెం.) 23660001451393, మేల మనోహర్ బాబు (రుణగ్రహీత), మైలామేరమ్మ (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 4,98,956/- నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 22-జూన్-26 | డాక్యుమెంట్ ప్రకారం సర్వే నం. 693/A2B, ఇంటి నం. 4-60, కాసా నగర్, జూపాడు బంగ్లా గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన గృహ ఆస్తి. బన్నూరు రెవెన్యూ గ్రామం, మొత్తం విస్తీర్ణం 245.44 చదరపు గజాలు. కొలతలు. (గ్రౌండ్ ఫ్లోర్): తూర్పున 47.0, పడమరన 47.0, ఉత్తరాన 47.0, దక్షిణాన 47.0; మొత్తం వైశాల్యం 245.44 చదరపు గజాలు, ప్లాట్ వైశాల్యం 650.00 చదరపు అడుగులు (RCC నిర్మాణం). సరిహద్దులు - **తూర్పు: చిన్న మల్లయ్య గారి ఇల్లు, పడమర: ప్రజా రహదారి, ఉత్తరం: మైల మనోహర్ బాబు గారి ఇల్లు, దక్షిణం: నాగరాజు గారి ఇల్లు.** |
| (లోన్ ఎ/సి నెం.) 23660001289577, బత్తిని మహేశ్వరమ్మ (రుణగ్రహీత), బత్తిని రాజా కుమార్ (సహ-రుణగ్రహీత), | 04-ఫిబ్రవరి-26 రూ. 4,65,422/- నాలుగు లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే 03-ఫిబ్రవరి-26 నాటికి | 22-జూన్-26 | "డాక్యుమెంట్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన ఇంటి ఆస్తి - సర్వే నం. 47/5, ఇంటి సం. 262, తంగడెంచ గ్రామం, జూపాడు బంగ్లా మండలం, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. వివరాలు: డాక్యుమెంట్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు, సర్వే నం. 47/5, ఇంటి సం. 262, తంగడెంచ గ్రామం, జూపాడు బంగ్లా మండలం, నంద్యాల జిల్లా; మొత్తం విస్తీర్ణం 145.66 చదరపు గజాలు. ఇంటి ఆస్తి (గ్రౌండ్ ఫ్లోర్) కొలతలు: తూర్పు వైపు 28'5", పడమర వైపు 28'5", ఉత్తరం వైపు 46'0", దక్షిణం వైపు 46'0". సరిహద్దులు - **తూర్పున: సంజీవయ్య భూమి, పడమరన: మేదరి సుబ్బన్న ఇల్లు, ఉత్తరాన: తెప్పలి వెంకటేశ్వర్లు భూమి, దక్షిణాన: రోడ్డు."** |
| (లోన్ ఎ/సి నెం.) 23660000163012 & 23660002171132, యర్ర లక్ష్మీ దేవి (రుణగ్రహీత), యర్ర పుల్లన్న (సహ-రుణగ్రహీత), | 28-నవంబర్-24 రూ. 9,18,362/- తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల మూడు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే 13-నవంబర్-24 నాటికి | 23-జూన్-26 | అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని బి. యలేరు గ్రామ పొలం, బి. యలేరు గ్రామ పంచాయతీ ప్రాంతంలో ఉన్న ఆస్తి. దీని కొలతలు: తూర్పు నుండి పడమరకు - 71 లింకులు లేదా 46.86 అడుగులు లేదా 14.30 మీటర్లు; ఉత్తరం నుండి దక్షిణానికి - 71 లింకులు లేదా 46.86 అడుగులు లేదా 14.30 మీటర్లు. సరిహద్దులు: **తూర్పున - రోడ్డు, పడమరన - ప్లాట్ నం. 11 మరియు 12, ఉత్తరాన - ప్లాట్ నం. 19, దక్షిణాన - ప్లాట్ నం. 17.** |
| (లోన్ ఎ/సి నెం.) 24660002511452 & 23660002402089, కుంచం సోమశేఖర రెడ్డి (రుణగ్రహీత), కుంచం ముత్యాలమ్మ (సహ-రుణగ్రహీత), | 05-జనవరి-26 రూ. 3,05,080/- మూడు లక్షల ఐదు వేల ఎనభై రూపాయలు మాత్రమే) & రూ. 10,31,851/- పది లక్షల ముప్పై-ఒక వేల ఎనిమిది వందల యాభై-ఒక రూపాయలు మాత్రమే 01-జనవరి-26 నాటికి | 23-జూన్-26 | అనంతపురం జిల్లా, రాతాడు మండలం, పాలచర్ల గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని (అనంతపురం మరియు అనంతపురం రూరల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో) ఇంటి నంబర్ 1A-11 గల ఆస్తి. వివరాలు: అసెస్‌మెంట్ సం. 11, ఇంటి నం. 1A-11, సర్వే నం. 314, విస్తీర్ణం 172.33 చదరపు గజాలు. సరిహద్దులు: **తూర్పున బి. రమణ రెడ్డి గారి ఇల్లు, పడమరన ఎస్. అంజన రెడ్డి గారి ఇల్లు, ఉత్తరాన రోడ్డు, దక్షిణాన బి. శివ రెడ్డి గారి ఇల్లు.** |
| (లోన్ ఎ/సి నెం.) 23660001793648, వేల్పూల నవ మోహన్ (రుణగ్రహీత), వేల్పూల కల్పన (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 7,98,682/- ఏడు లక్షల తొంభై-ఎనిమిది వేల ఆరు వందల ఎనభై-రెండు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 20-జూన్-26 | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - బుచ్చిరెడ్డిపాళెం సబ్-జిల్లా - బుచ్చిరెడ్డిపాళెం మండలం - ఇస్కపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని మేజర్ సొల్లప్రోలు గ్రామం - సర్వే నం. 330 - హరిజనవాడ ప్రాంతం - అసెస్‌మెంట్ నం. 131 గల ఆర్.సి.సి. ఇల్లు. సరిహద్దులు/వివరాలు: 12.9 అంకణాలు లేదా 103.2 చదరపు గజాల స్థలం; ఇందులో 288 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్.సి.సి. ఇల్లు మరియు 270 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఏ.సి.సి. ఇల్లు ఉన్నాయి. నిర్మాణాలు మరియు అమరికలతో సహా, విద్యుత్ సర్వీస్ నం. 3241507000470 మొదలైనవి. **తూర్పున: ఎస్. బాలయ్య ఇల్లు & స్థలం, పడమరన: రోడ్డు, ఉత్తరాన: వి. పెద్ద రమణయ్య ఇల్లు & స్థలం, దక్షిణాన: రోడ్డు** |
| (లోన్ ఎ/సి నెం.) 24630000044414, కాకని నాగేంద్ర (రుణగ్రహీత), కాకని శ్రావణి (సహ-రుణగ్రహీత), | 12-ఫిబ్రవరి-26 రూ. 7,03,682/- ఏడు లక్షల మూడు వేల ఆరువందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి | 20-జూన్-26 | స్థిరాస్తి వివరాలు: SPSR నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, పంచేడు గ్రామ పంచాయతీ, పంచేడు గ్రామం, L.P. నం. 29, సర్వే నం. 46లో 20 అంకణాలు లేదా 160 చదరపు గజాల స్థలం; ఇందులో అసెస్‌మెంట్ నం. 369 కలిగిన RCC స్లాబ్ ఇల్లు మరియు స్థలం మొదలైనవి. సరిహద్దులు: ఈ సరిహద్దుల మధ్య 20 అంకణాలు లేదా 160 చదరపు గజాల స్థలం, అందులో 06 అంకణాలు లేదా 432 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC స్లాబ్ ఇల్లు; ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపు చట్రాలు, కిటికీలు, సీలింగ్ సామాగ్రి, విద్యుత్ సర్వీస్ H.S.C. నం. 3724408000224 మీటర్ మొదలైనవి మరియు అన్ని అనుబంధ హక్కులతో సహా. **తూర్పున: పప్పు చిన వెంకయ్య భూమి, పడమరన: రోడ్డు, ఉత్తరాన: ముటకట్ల కనకమ్మ ఇల్లు, దక్షిణాన: రోకాటి రాజశేఖర్ ఇల్లు** |
| (లోన్ ఎ/సి నెం.) 24660000383795, గొల్ల మనోహర్ (రుణగ్రహీత), గొల్ల రాధమ్మ (సహ-రుణగ్రహీత), | 16-మార్చి-26 రూ. 7,83,155/- ఏడు లక్షల ఎనభై మూడు వేల నూట యాభై ఐదు రూపాయలు మాత్రమే 12-మార్చి-26 నాటికి | 23-జూన్-26 | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా - గూడూరు సబ్-రిజిస్ట్రేషన్ - గూడూరు మండలం - చెన్నూరు బిట్ 2, చెన్నూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, బేస్తవారి వీధి. పాత వార్డు నం. 8 / కొత్త వార్డు నం. 9, సర్వే నం. 1688/2A పరిధిలో; అసెస్‌మెంట్ నం. 674 మరియు 675 క్రింద H.D. నం. 1 మరియు 1-A కలిగిన RCC ఇంటి నిర్మాణం. విస్తీర్ణం: 30 అంకణాలు లేదా 240 చదరపు గజాల స్థలం; ఇందులో 817 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు భాగాలుగా నిర్మించిన ACC షీట్ ఇల్లు, ఇతర నిర్మాణాలు మరియు అమరికలతో H.S.C. నం. 3526 మరియు 1338 మొదలైనవి సహా. సరిహద్దులు: **తూర్పున - ఈ ఆస్తి కాంపౌండ్ వాల్‌కు ఆనుకుని ఉన్న B.C. కాలనీ రోడ్డు; పడమరన - వీధి; ఉత్తరాన - ఈ ఆస్తికి ఆనుకుని ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ ఆలయ కాంపౌండ్ వాల్; దక్షిణాన - ఈ స్థలం కాంపౌండ్ వాల్‌కు ఆనుకుని ఉన్న ఇంటి గోడ & ముంగర కళ్యాణికి చెందిన స్థలం/దారి.** |
| (లోన్ ఎ/సి నెం.) 23660001191641, కుంబా కనకయ్య (రుణగ్రహీత), కుంబా గంగమ్మ (సహ-రుణగ్రహీత), | 15-డిసెంబర్-25 రూ. 5,22,067/- రూ. 5,22,067/- అక్షరాలా ఐదు లక్షల ఇరవై రెండు వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే 12-డిసెంబర్-25 నాటికి | 23-జూన్-26 | తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్-రిజిస్ట్రేషన్ పరిధి, గూడూరు మండలం, తిప్పవరపాడు గ్రామ పంచాయతీ, చెన్నూరు బిట్-1. సర్వే నంబర్ 1075లో, అసెస్‌మెంట్ నంబర్ 1029019704 మరియు HD నంబర్ 2/500-2 కలిగిన నివాస గృహం. దీని విస్తీర్ణం 22 అంకణాలు లేదా 176 చదరపు గజాల స్థలం మరియు దానిపై నిర్మించిన 378 చదరపు అడుగుల విస్తీర్ణం గల నివాస గృహం అందులోని నిర్మాణాలు మరియు అమరికలతో సహా, విద్యుత్ సర్వీస్ నంబర్ 3111201005347 మొదలైనవి. సరిహద్దులు: **తూర్పున సిమెంట్ రోడ్డు, పడమరన చవల చిన్నయ్య గారి ఇల్లు, ఉత్తరాన బదనపురి శేఖర్ గారి ఇల్లు, దక్షిణాన గోవిందు పెంచలయ్య గారి ఇల్లు.** |
| (లోన్ ఎ/సి నెం.) 22660000401527, మోర శ్రీనివాసులు (రుణగ్రహీత), మోర సుభాషిణి దేవి (సహ-రుణగ్రహీత), | 23-డిసెంబర్-25 రూ. 5,48,968/- ఐదు లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే 22-డిసెంబర్-25 నాటికి | 23-జూన్-26 | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్, గూడూరు మండలం, గూడూరు మున్సిపాలిటీ ప్రాంతం, పశ్చిమ గూడూరు గ్రామం, సర్వే నం. 1810, వార్డు నం. 1, ఎగువవీరారెడ్డిపల్లి ప్రాంతం, ఇంటి నం. 4-213-B, అసెస్‌మెంట్ నం. 1029010159; 6 1/2 అంకణాలు లేదా 52 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన RCC మరియు ACC నిర్మాణాలు మొదలైనవి. సరిహద్దులు... 6 1/2 అంకణాలు లేదా 52 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలంలో 324 చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో RCC భవనం నిర్మించబడింది మరియు 72 చదరపు అడుగుల విస్తీర్ణంలో ACC బాత్రూమ్ నిర్మించబడింది మరియు ఆ భవనానికి తలుపులు, వెంటిలేషన్లు, డోర్‌ఫ్రేములు, అలమరాలు, H.S.C. నెం. 3111402034025, విద్యుత్ సేవ, అన్ని ముఖ్యమైన వస్తువులు, ఉమ్మడి ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, అన్ని ఈజ్‌మెంట్ హక్కులు మరియు ఆ భవనంలోని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు అమర్చబడ్డాయి. **తూర్పు: మున్సిపాలిటీ రోడ్డు, పడమర: మోరా శ్రీనివాసులు గారి ఖాళీ స్థలం, ఉత్తరం: మోరా వెంకటేశ్వర్లు గారి ఇల్లు, దక్షిణం: మోరా మురళి గారి ఇల్లు.** |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002) సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందడానికి చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 25.06.2026
స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి,
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త

మహనీయుడు మరణాసన్న దశలో మామూలు మాటలు మాట్లాడినా అవి దైవ వాక్యాలుగానే పరిణమిస్తాయి.

-లియో టాల్‌స్టాయ్

# అమలుకాని చట్టాలెందుకు?

మానవజాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలు, ధూమపానాలను పారద్రోలే విషయంలో పాలకుల ఆరాటమే కానీ పోరాటం త్రికరణశుద్ధిగా లేదని చెప్పాలి. ఈ రెండు వ్యసనాల వల్ల ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయని, రోగస్తులై, మంచానికే పరిమితమై కృంగి,కృశించి ప్రాణాలు వదులుతున్నారనే విషయం పాలకులకు తెలియంది కాదు.చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ త్రికరణ శుద్ధిగా వీటిని నియంత్రించేందుకు మాత్రం ప్రయత్నాలు జరగడం లేదేమోననిపిస్తున్నది. కొందరిని కొంత కాలం మోసం చేయొచ్చు. అందరిని కొంతకాలంమోసం చేయొచ్చు. అందరినీ ఎల్లకాలం మోసం చేయాలంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసిన వారు, వేధించిన వారు ఎందరో చక్రవర్తులు, రాజులు, మరెందరో నేతలు చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, ప్రజావసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, ఆదరాభిమానాలు పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులు ఎందరోఉన్నారు. మాదకద్రవ్యాల విషయంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు, అటు కేంద్ర ప్రభుత్వం నిరోధించేందుకు గట్టిప్రయత్నాలే చేస్తున్నట్లు చెబుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా కన్పించడం లేదు.రోజురోజుకు మాదకద్రవ్యాలు విస్తరించిపోతున్నాయి. ఒక వ్యూహం ప్రకారం ఎప్పటికప్పుడు దారులు మార్చుకుంటూ వినియోగదారులను పెంచుకుంటున్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా ఇరవై యేళ్లలోపు ఉన్న యువతీయువకులు ఈ మత్తులోపడి వారు ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. నేరాలు, ప్రమాదాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. ఇక మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. మద్యం సరే. సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలు అవుతున్నదో తెలుగు రాష్ట్రాల్లోనే కాదు అటు పొరుగునున్న మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. కొన్ని ప్రాంతాల్లో మంచినీరు దొరకని ప్రాంతాలు ఉన్నాయేమోకానీ సారా దొరకని గ్రామం లేదు. గుడుంబా, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా రూపుదిద్దుకున్నది. అయితే కొన్ని రాష్ట్రాలు సారాను నిషేధించేందుకు చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టి అమాయకులకు కిక్కెకిస్తున్నారు. ఎక్కువగా అమ్ముడుపోతున్నది చీప్ లిక్కరే. ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది కూడా ఈ చీప్ లిక్కరే అనేది అందరికి తెలిసిందే. కల్తీ చీప్ లిక్కర్ తాగి ఎందరో ప్రాణాలు వదిలిన సంఘటనలు కూడా తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే రెండోది పిశాచి. ఇందులో మరో వాదనకు తావులేదు.మద్యపానాన్ని ఆదాయం దృష్ట్యానియంత్రించలేకపోతున్నారు. ధూమపానం విషయంలో కూడా విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, కిడ్నీ వ్యాధులు, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువుగా ఎందరో వైద్య నిపుణుల అధ్యయనంలో తేలింది.ప్రపంచవ్యాప్తంగా నూట ముప్పైకోట్లమందికి పైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. యేడాది యేడాదికి విస్తరిస్తూనే ఉన్నది. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటు పడ్డట్టు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇందులో బీడీ తాగే వారే ఎక్కువ శాతం ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆతర్వాత అలవాటుగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఇందువల్ల రోగాల బారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు.సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకు పైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయి. అవిఅనేక రోగాలకు కారణమవుతున్నాయి. అయితే ఈ బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడువుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తున్నది. దీంతో వారంతా ఏకమై ఎదురుతిరగడం, రాజకీయ ఒత్తిడి తోడువకావడంతో విరమించుకోవాల్సి వస్తున్నది. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. యేటా నలభై వేలకోట్ల రూపాయలకుపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నదని అంచనా. లక్షలాది మంది రైతులు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. వారితోపాటు మరెంతో మంది కూలీలు దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలుచేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు.ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధికోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయంచూపి పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ ఆచరణ సాధ్యం కానీ, అమలు చేయలేని చట్టాలు చేస్తే నవ్వుల పాలుకాక తప్పదు.

నేరస్తులను శిక్షించుటే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించటం ముఖ్యం.



ఆల్బర్ట్‌కామూ

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.



సెయింట్ థెరిస్సా

## ప్రజావాక్కు

### బ్రిటన్‌లో పూటకొక్క ప్రధాని చందం

ఈపదేళ్లలో బ్రిటన్ ఆరుగురు ప్రధానమంత్రుల్ని చూసింది. ఇప్పుడు ఏడో ప్రధానిగా బర్న్ హామ్ రాబోతున్నారు. రెండేళ్ల క్రితం ఎన్నికల్లో లేబర్ పార్టీని ఘనంగా గెలిపించి, అప్పటికి 15ఏళ్లుగా అధికారంలో కొనసాగుతున్న కన్సర్వేటివ్‌పార్టీని సాగనంపి,సగౌరవంగా ప్రధాని పదవి చేపట్టిన కీర్ స్టార్మర్ తక్కువ సమయంలోనే రాజీనామా చెయ్యవలసి వచ్చింది.యూరోపియన్‌యూనియన్ నుండి వైదొలగి బ్రెక్సిట్ అమల్లోకి వచ్చిపదేళ్లు నిండకుండానే వరసగా ఆరుగురు ప్రధాన మంత్రులు తమ పదవీకాలం పూర్తిచేసుకోలేకపోయారు. సంవత్సరంలోపే దిగిపోయిన ఉదంతాలు కూడా ఉన్నాయి. రాజీనామాలకు ఒక్కొక్కరి దీఒక్కోకారణమైన నేపథ్యంలోఉన్న అసలైన కారణాలు.. ఒకదానికొకటి పెనవేసుకున్న రాజకీయ,ఆర్థిక, సామాజిక అస్థిరతలు. స్పష్టమైన విధానాలతో నాయకత్వ పటిమ చూపిస్తేనే పదవీకాలం పూర్తి చేయగలడు. లేదంటే ఈ క్యూ లైన్ ఇలాగే కొనసాగుతుంది.

- డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### జర భద్రం

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో కొందరు మోసగాళ్లు అమాయక ప్రజలను వలలో వేసుకుంటున్నారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించి లక్షల రూపాయలు కాజేస్తున్నారు. ఆశ్చర్యకరంగా విద్యావంతులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు సైతం ఈ మోసాలకు బలవుతున్నారు.సోషల్‌మీడియా ప్రకటనలు,నకిలీ యాప్‌లు,తప్పుడు వెబ్‌సైట్లద్వారా ప్రజలను ఆకర్షించడం జరుగుతోంది.అపరిచితుల సూచనలపై డబ్బులు పెట్టుబడిగా పెట్టకుండా, ఆర్థిక విషయాల్లో అప్రమత్తత అవగాహనతో ఉంటెప్రజలుమోసాల బారినపడకుండాఉండగలుగుతారు.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలి

కరీంనగర్లోని చింతకుంట పరిధిలో బిఆర్‌అంబేద్కర్ లైబ్రరీకొరకు గతంలో ప్రభుత్వ భవనం ఆవిష్కరణ చేసినారు కానీ నేటివరకు కూడా గ్రంథాలయంఏర్పడక విద్యార్థులు సెంట్రల్ లైబ్రరీకి టూటౌన్ వద్దకు పోయి చదువుకోవటం జరుగుతుంది.ఇప్పటికైనా దాన్నిప్రారంభించాలి. నిరుద్యోగులు గ్రూప్ 1,2,3,4, ఇతర ఉద్యోగ పోలీస్ వాటికి కొరకు ప్రిపేర్ అయ్యేవారికి అనుగుణంగా లైబ్రరీని అతిత్వరగా ఏర్పాటు చేయాలి.

- సింగు.లక్ష్మీనారాయణ,కరీంనగర్

### నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టవద్దు

ఇప్పటికే దేశంలో నిరుద్యోగం తాండవిస్తుంటే, మూలిగే నక్కపై తాటికాయపడినట్లు మన రాష్ట్రప్రభుత్వాలు తరచు ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచుతూ పోతున్నాయి. అందుకు కారణంనిరుద్యోగులు అసంఘటితంగా వుండటమే. కనుక నిరుద్యోగులంతా సంఘటితమై ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణం భర్తీచేయాలనీ, పెరిగిపోతున్న జనాభాకు తగిన నిష్పత్తిలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాలపై ఒత్తిడితేవాలి. ప్రజల మద్దతుకూడా తప్పక లభిస్తుంది. అత్యధిక పేదల జనాభాగల మన దేశంలో అల్పజనాభా గల అమెరికా వలె ఎక్కువ జీతాలూ తక్కువ వుద్యోగుల వ్యవస్థ కుదరదు. దీనివలన అమెరికావలె ఆర్థిక అసమానతలు పెరుగుతూ సామాజిక న్యాయం దెబ్బ తింటుంది.నిధుల కొరత పేరుతో వుద్యోగుల పదవీ విరమణ వయస్సులు పెంచుతూ పోతుంటే పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లు మారింది నిరుద్యోగుల పరిస్థితి.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### కలుషితమవుతున్న నదులు

భారతీయసంస్కృతిలో నదులకు ప్రత్యేకస్థానం ఉంది. గోదావరి, కృష్ణానదులు దక్షిణ భారతదేశ జీవనాడులుగా, కోట్లాది ప్రజలకుతాగునీరు, సాగునీరు,జీవనోపాధిని అందిస్తున్నాయి. అయితే పారిశ్రామికవ్యర్థాలు,మురుగునీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పూజా సామగ్రి, రసాయనాల కలుషితంతో ఈ నదులు తీవ్ర కాలుష్యానికి గురవుతున్నాయి. ఇది పర్యావరణంతో పాటు ప్రజారోగ్యానికి కూడాముప్పుగా మారుతోంది. ఉత్తర భారత దేశంలో గంగానదిని పరిశుభ్రపరిచేందుకు చేపట్టిన "నమామి గంగే" కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. అదే తరహాలో గోదావరి, కృష్ణా నదుల సంరక్షణకు సమగ్ర కార్యాచరణ అవసరం. నదుల్లోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలి.ప్రతిపట్టణంలో ఆధునిక మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి.పారిశ్రామిక సంస్థలు పర్యావరణ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షణ చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సమయానికి రాని బస్సులు

నగర పరిసర ప్రాంతాల్లో ప్రజలు నిరంతరం రాకపోకలు కొనసాగిస్తారు. కానీ సమయానికి బస్సులు రాకపోవడంతో బస్టాండ్లలో వేచి ఉండాల్సి వస్తుంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున అధికారులు సమయానికి బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలి.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# మాదక ద్రవ్యాల అడ్డుకట్టకు గట్టి కృషి

**చట్టం ప్రకారం మాదక ద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం,నిల్వ, వినియోగం వంటి చర్యలు కఠినశిక్షార్హమైన నేరాలు. అయినప్పటికీ సమస్య పూర్తిగా అదుపులోకి రావడం లేదు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదాలపై నిరంతర అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలి. సమాజంలోని ప్రతివర్గం ఈ సమస్యను కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ముఖ్యంగా వ్యసనానికి గురైన వారిని నేరస్థులుగా కాకుండా బాధితులుగా పరిగణించి వారికి వైద్య చికిత్స, మానసిక సలహా, పునరావాస సేవలు అందించాలి.**



రామ కిష్టయ్య సంగన భట్ల

మాదక ద్రవ్యాలు (డ్రగ్స్) నేడు ప్రపంచ వ్యాప్తంగా మానవ సమాజాన్ని, ముఖ్యంగా ఆధునిక నాగరికతను వేధిస్తున్న అత్యంత ప్రమాదకరమైన సామాజిక సంక్షోభం. ఒకప్పుడు కేవలం సంపన్న వర్గాలకో, విలాసవంతమైన నగరాలకో లేదా అంతర్జాతీయ స్మగ్లర్ల రహస్య స్థావరాలకో పరిమితమైన ఈ వ్యసన సంస్కృతి, నేడు నిశ్శబ్దంగా గ్రామీణ ప్రాంతాలకు, చివరకు పల్లెల్లోని సామాన్య కుటుంబాలకు సైతం విస్తరించడం అత్యంత ఆందోళనకరం. దేశ ప్రగతికి, భవిష్యత్తుకు వెన్నెముక లాంటి యువశక్తిని ఈ మహమ్మారి నీరుగారుస్తోంది. వ్యక్తిగత జీవితాలను ఛిన్నాభిన్నం చేయడమే కాకుండా కుటుంబ వ్యవస్థలను, సామాజిక సంబంధాలను, దేశాల ఆర్థిక వ్యవస్థలను సైతం దెబ్బతీస్తున్న ఈ దురాచారాన్ని అరికట్టేందుకు ప్రపంచ దేశాలు నిరంతరం పోరాడుతున్నాయి. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, వ్యాపారాన్ని నిరోధించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాలదుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1987 డిసెంబర్ 7న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఆమోదించిన తీర్మానం 42/112 ప్రకారం ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ప్రపంచాన్ని మాదక ద్రవ్యాల ముప్పు నుండి రక్షించాలనే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి మాదక ద్రవ్యాలు నేరాల కార్యాలయం అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. యువత మాదక ద్రవ్యాల బారిన పడటం అనేది కేవలం ఒక వ్యక్తిగత ఆరోగ్య సమస్య లేదా నైతిక పతనం మాత్రమే కాదు, అది ఒక కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నానికి, ఆర్థిక నష్టానికి, శాంతిభద్రతల క్షీణతకు, దేశ జాతీయ భద్రతకే పెనుసవాలుగా పరిణమించిన ఒక బహుముఖ సంక్షోభం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి మాదక ద్రవ్యాలు, నేరాల నియంత్రణ సంస్థ విడుదలచేసిన అంతర్జాతీయ నివేదికలను పరిశీలిస్తే భయంకరమైన వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 కోట్లకు పైగా ప్రజలు వివిధ రకాల మాదకద్రవ్యాలను వినియోగిస్తుండగా, అందులో సింహభాగం 15నుంచి 35సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులే కావడం గమనార్హం. భారత దేశంలో కూడా గత దశాబ్దకాలంలో డ్రగ్స్ వినియోగం ఊహించని రీతిలో, గణనీయమైన శాతంలో పెరిగింది. కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ స్థాయిసర్వేల ప్రకారం, దేశంలో లక్షలాది మంది యువత సంప్రదాయ గంజాయి, అఫీముల తో పాటు హెరాయిన్, కొకైన్ వంటి ప్రాణాంతక డ్రగ్స్, ఎల్ఎస్‌డీ, ఎండీఎంఏ, మెథాంఫెటమైన్ వంటి సింథటిక్, రసాయన పదార్థాలకు తీవ్రంగా బానిసలవుతున్నారు. ముఖ్యంగా దేశఆర్థిక రాజధాని ముంబై,జాతీయ రాజధాని ఢిల్లీతో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైవంటి ఐటీ హబ్‌లు, పంజాబ్,మణిపూర్ వంటి సరిహద్దు రాష్ట్రాలు ఈడ్రగ్స్ మాఫియాకు ప్రధాన కేంద్రాలుగా మారుతున్నాయి.యువత ఇంతలా ఈ వ్యసనాల వైపు ఆకర్షితులు కావడానికి వెనుక అనేక సామాజిక, మానసిక, సాంస్కృతిక కారణాలు దాగి ఉన్నాయి. ఆధునిక విద్యావ్యవస్థలో విపరీతంగా పెరిగిపోయిన పోటీ, మార్కులకోసం తల్లిదండ్రుల ఒత్తిడి, పరీక్షల భయం, ఉన్నత ఉద్యోగాల సాధనలో ఎదురవుతున్న వైఫల్యాలు యువతలో తీవ్ర మానసిక ఆందోళనకు దారితీస్తున్నాయి. ఈ ఒత్తిడి నుంచి తాత్కాలిక ఉపశమనం కోసం, మానసిక ఒంటరితనాన్ని మరిచి పోవడం కోసం కొందరు



ఈ తప్పుడు మార్గాన్ని ఎంచుకుంటున్నారు. దీనికితోడు 'పీర్ ప్రెషర్' అనబడే స్నేహితుల ఒత్తిడి, సమ వయస్కుల మధ్య తాము తక్కువ అయిపోకూడదనే అహంకారం కూడా ఒక ముఖ్య కారణం. వీటన్నింటికీ మించి, ఆధునిక సమాజంలో వినోద మాధ్యమాల ప్రభావం విపరీతంగా పెరిగింది. చలనచిత్రాలు, పాశ్చాత్య వెబ్ సిరీస్‌లు, సామాజిక మాధ్యమాలలో డ్రగ్స్ తీసుకోవడాన్ని ఒక 'ఫ్యాషన్'గా, ఆధునికతకు ప్రతీకగా, గొప్ప సాహసంగా ఆకర్షణీయంగా చూపించడం వల్ల పసి మనస్సులు తప్పుదోవ పడుతున్నాయి. ప్రారంభంలో కేవలం కుతూహలంతోనో లేదా స్నేహితుల ముందు గొప్పలు చెప్పుకోవడానికో ఒకసారి ప్రయత్నించే సరదా,క్రమంగా మెదడును తన ఆధీనంలోకి తెచ్చుకొని జీవితాంతం వదిలించుకోలేని భయంకరమైన వ్యసనంగా మారిపోతోంది. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు మొదటగా వ్యక్తిగత ఆరోగ్యాన్ని పూర్తిగా ఛిన్నాభిన్నం చేస్తాయి. డ్రగ్స్ శరీరంలోకి ప్రవేశించగానే కేంద్ర నరాల వ్యవస్థపై, ముఖ్యంగా మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. దీనివల్ల జ్ఞాపకశక్తి మందగించడం, ఆలోచనా సామర్థ్యం హరించుకుపోవడం, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం వంటి నష్టాలు వాటిల్లుతాయి. కాలక్రమేణా ఇది తీవ్రమైన మానసిక అస్థిరతకు,లేనివి ఉన్నట్లు ఊహించుకునే భ్రాంతులకు, ఆందోళన, తీవ్ర నిరాశకు దారితీసి, చివరకు ఆత్మహత్యా ఆలోచనలను రేకెత్తిస్తుంది. శారీరకంగా గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి ముఖ్య అవయవాలు క్రమంగా క్షీణిస్తాయి. మోతాదు మించి తీసుకోవడం వల్ల శ్వాస వ్యవస్థ స్తంభించి ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్ష లాది మంది నడివయస్సులోనే ఆకస్మిక మరణాల బారిన పడుతున్నారు. విద్యావ్యవస్థపై, విద్యార్థులపై ఈ ప్రభావం మరింత వినాశకరంగా ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైనవిద్యార్థి చదువుపై ఏకాగ్రతను పూర్తిగా కోల్పోతాడు. తరగతులకు హాజరు కాకపోవడం, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోవడం, చివరకు చదువును మధ్యలోనే విడిచిపెట్టడం వంటి పరిణామాలు సంభవిస్తాయి.ప్రవర్తనలో విపరీతమైనమార్పులు వచ్చి, హింసాత్మకంగా మారడం, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుంది. విద్యాసంస్థల్లో ఇటీవల కాలంలో తరచూ బయటపడుతున్న డ్రగ్స్ ముఠాల ఉదంతాలు, విద్యారంగాన్ని ఈ మహమ్మారి ఎంతలా కబ్జా చేసిందో స్పష్టం చేస్తున్నాయి. వ్యక్తిగత వినాశనంతో ఆగని ఈ వ్యసనం, ఆ వ్యక్తి ఉన్న కుటుంబ వ్యవస్థను కూడా అగాధంలోకి నెట్టేస్తుంది. డ్రగ్స్ కొనుగోలు చేయడానికి భారీగా డబ్బు అవసరం కావడంతో,విద్యార్థులు లేదాయువకులు ఇంట్లో డబ్బు దొంగిలించడం, అబద్ధాలు చెప్పడం మొదలు పెడతారు. అది చాలనప్పుడు బయటమోసాలకు,చిన్న చిన్న నేరాలకు పాల్పడతారు. దీనివల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి దిగజారడమే కాకుండా, సమాజంలో తల్లిదండ్రులు తలదించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి.తమ బిడ్డ భవిష్యత్తు నాశనమవడాన్ని చూస్తూ ఆ తల్లిదండ్రులు అనుభవించే మానసిక వేదన వర్ణనాతీతం.ఈ మాదక ద్రవ్యాల వ్యాపారానికి, నేర ప్రపంచానికి అవినాభావ సంబంధం ఉంది. ఇది అంతర్జాతీయ మాఫియా ముఠాలకు ప్రధాన ఆదాయ వనరుగా మారింది. భౌగోళికంగా భారతదేశం అక్రమ రవాణాకు అత్యంత అనుకూలమైన,ప్రమాదకరమైన ప్రాంతంలోఉంది. పశ్చిమాన ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌లతో కూడిన 'గోల్డెన్ క్రెసెంట్' (బంగారు నెలవంక) ప్రాంతం, తూర్పున మయన్మార్, థాయిలాండ్, లావోస్‌లతో కూడిన 'గోల్డెన్ ట్రయాంగిల్' (బంగారు త్రిభుజం) ప్రాంతాల మధ్య భారత్ విస్తరించి ఉండటం వల్ల, అంతర్జాతీయ స్మగ్లర్లు దేశ సరిహద్దులను సులభంగా వాడుకుంటున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టాన్ని అమలుచేస్తోంది.ఈ చట్టం ప్రకారం మాదక ద్రవ్యాల ఉత్పత్తి, రవాణా,విక్రయం,నిల్వ, వినియోగం వంటి చర్యలు కఠినశిక్షార్హమైన నేరాలు. అయినప్పటికీ సమస్య పూర్తిగా అదుపులోకి రావడం లేదు.పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదాలపై నిరంతర అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలి.సమాజంలోని ప్రతివర్గం ఈ సమస్యను కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ముఖ్యంగా వ్యసనానికి గురైన వారిని నేరస్థులుగా కాకుండా బాధితులుగా పరిగణించి వారికి వైద్య చికిత్స, మానసిక సలహా, పునరావాస సేవలు అందించాలి. ●

# ఇజ్రాయెల్ మొండిపట్టుతో ఫలించని చర్చలు!

కనుమ ఎల్లారెడ్డి

అమెరికా, ఇరాన్ శాంతి చర్చలు ఫలించినట్లే ఫలించి మళ్ళీ మొదటికి వచ్చింది. కారణం ఇజ్రాయెల్ చేసిన నిర్వాకమే. ఒక ప్రక్క శాంతి చర్చలు జరుగుతుండగా ఇజ్రాయెల్ మాత్రం వాటితో మాకు సంబంధం లేదు అని లెబనాన్‌పై విరుచుకు పడింది. లెబనాన్, ఇరాన్‌కు మిత్ర దేశం. ఇజ్రాయెల్, లెబనాన్‌పై దాడులు ఆపితే సంధి ఫలిస్తుంది అని ఇరాన్ తేల్చిచెప్పింది. కానీ ఇజ్రాయెల్ మాత్రం హెజ్బుల్లాను అంతం చేయడమే మా లక్ష్యం అనే ధోరణిలో ఉంది. ఇదే పెద్ద చిక్కు వచ్చింది. ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే మేము అమెరికాతో చేసే సంతకాలతో ప్రయోజనం ఉంటుంది. ఇక్కడ ఇజ్రాయెల్‌కు అమెరికా నచ్చ జెప్పాలి. కానీ నెతన్యాహూ ఒక పట్టనా వినే రకం కాదు. అందుకే హోర్ముజ్‌ను మూసి వేస్తున్నామని ఇరాన్ చెబుతోంది. ఇది ఇలా ఉండగా అమెరికా, ఇరాన్ హెచ్చరించింది. లెబనాన్, హెజ్బుల్‌ను ఆపకపోతే ఇరాన్ పై దాడికి సిద్ధంగా ఉన్నామని ఈసారి మా దాడి చాలా తీవ్రంగా ఉంటుందని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ శాంతి చర్చల సారాంశం గ్రహించాలని కోరారు. కాని ఇరాన్ విదేశాంగ మంత్రి మాత్రం ఇజ్రాయెల్, లెబనాన్‌తో దాడులు ఆపితేనే అమెరికాతో ఒప్పందం అమలులోకి వస్తుందని చెప్పడం గమనార్హం. హెజ్బుల్లాతో మా సంబంధం కొనసాగుతుందని లెబనాన్ చెప్పడంతో, దాడులు మొదలు అవుతాయాని అమెరికా అంటోంది. ఇలా నాయకులలో చిత్తశుద్ధి కరువవుతుంది. ఇక్కడ అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్, లెబనాన్, హెజ్బుల్లా నాయకులు మాటలు శాంతి చర్చలకు ఆటంకంగా వున్నాయి. అయితే ఇరాన్‌తో సాగిన మా చర్చలలో ఒక అంగీకారానికి వచ్చామని, ఇక శాంతి మంత్రం రావడమే తరువాయి అని అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ చెప్పడం ఆలోచన రెక్కేతిస్తోంది. ఇరాన్‌తో యుద్ధం నివారించడానికి మేము సిద్ధంగా వున్నామని, అందుకు రెండు దేశాలు కలసి పని చేయవల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దిశలో ఇరాన్ న్యూక్లియర్ సమస్యను పరిష్కరిస్తుందని, మధ్య ప్రాచ్యం పూర్తిగా మారిపోతుందని, చర్చలలో లెబనాన్ కూడా చేర్చాలని అభిప్రాయపడ్డారు. వాన్స్ చెప్పినట్లుగా హోర్ముజ్ జలసంధి తాత్కాలికంగా తెరవడం అని చెబితే ఇరాన్ ఎట్టి పరిస్థితులలో హోర్ముజ్‌ను తెరవడానికి తాము సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. ఇలా నాయకుల మాటలలో చిత్త శుద్ధే కనిపించడం లేదు. అసలు అమెరికా, ఇరాన్ మధ్య సంధిపై స్పష్టమైన అవగాహన లేదు. ఒక్కో నాయకుని తీరు స్పష్టంగా లేక అస్పష్టంగా ఉంది. ఇక్కడ ప్రధాన అజెండాఏమిటంటే లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులను అదుపు చేయాలి. ఈఅంశం పై స్విట్జర్లాండ్‌లోని బర్గన్ స్టాక్‌లో ఓఅధునాతనమైన హోటల్‌లో చర్చలు మొదలయ్యాయి. ఈసమావేశంలో అమెరికా, ఇరాన్‌తో పాటు పాక్, ఖతర్ దేశ నాయకులు పాల్గొంటున్నారు. అయితే ఇక్కడ ఇజ్రాయెల్, లెబనాన్‌పై దాడి చేసి చర్చలకు విఘతం కలిగించింది. ఇజ్రాయెల్ దాడి వలన, ఇప్పటివరకు మృతులసంఖ్య దాదాపు నాలుగు వేలకు పైచిలుకు ఉంటుందని లెబనాన్ చెబుతోంది.అసలుఅమెరికా, ఇజ్రాయెల్‌ను నమ్మశక్యంగా ప్రవర్తించడం లేదు.వారినాయకుల మాటలలో చిత్తశుద్ధి లేదు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందానికి ఇజ్రాయెల్ తూట్లు పొడిచింది, తీవ్ర దాడులకు పాల్పడుతున్నది. ఇది ఇలాగే జరిగితే తగిన మూల్యం అనుభవించక తప్పదనిఇరాన్ హెచ్చరిక చేసింది. ఇదే విధమైన హెచ్చరిక ఇరాన్‌లోని ఐఆర్‌జిసి, లెబనాన్‌లోని హెజ్బుల్లా చేసినట్లు భోగట్ట. నాయకుల మాటలలో చిత్తశుద్ధి ఉంటే ఈ యుద్ధం ఆగిపో వటానికి అవకాశం ఉంది. యుద్ధం ఆగిపోతుందని మనం కోరుకుందాం. ●

# సవాళ్ల మధ్య సాగుతున్న వ్యవ'సాయం'

నిలేష్

భారత్ వ్యవసాయ ప్రధాన దేశంగా పేరుగాంచినప్పటికీ నేడు వ్యవసాయ రంగం ఎన్నో సవాళ్లతో సతమతమవుతోంది. దేశానికి అన్నం పెట్టే రైతు అనేక సమస్యలమధ్య జీవన పోరాటం సాగిస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలు, పెరుగుతున్న పెట్టుబడులు, నకిలీ విత్తనాల మోసం, ఎరువుల కొరత, పంటలకు మద్దతు దక్కకపోవడం వంటి సమస్యలు రైతుల ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తున్నాయి.ప్రకృతి రైతుకు వరంగా ఉండాల్సింది శాపంగా మారుతోంది. ఒకవైపు కరవు, మరోవైపు అకాల వర్షాలు,వరదలు,వడగండ్ల వానల కారణంగా పంటలు నాశనమవుతున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావంతో పంటల సాగు అనిశ్చితంగామారింది. రైతు ఎంత కష్టపడి పంట పండించినా ప్రకృతి వైపరీత్యాలు అతని ఆశలను ఆవిరి చేస్తున్నాయి. వ్యవసాయంలో పెట్టుబడులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు భారీగా పెరిగాయి. పంటదిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడం, మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. దీంతో అప్పులు చేయడం తప్ప రైతుకు మరో మార్గం కనిపించడం లేదు. నకిలీ విత్తనాల సమస్య రైతులను తీవ్రంగా వేధిస్తోంది. అధిక దిగుబడి వస్తుందని నమ్మించి విక్రయించే నకిలీ విత్తనాల వల్ల మొలక శాతం తగ్గిపోవడం, పంటలు దెబ్బతినడంతో రైతు కుదేలవుతున్నాడు. మరోవైపు ఎరువుల కొరత రైతులకు తలనొప్పిగా మారింది. సీజన్ సమయంలో ఎరువుల కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అవసరమైన సమయంలో ఎరువులు అందకపోవడంతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కొందరు దళారులు ఈ కొరతను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు ఎరువులు విక్రయించడం రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది.ఇప్పుడు కొత్తగా వచ్చిన యాప్ మరింత చిక్కులు తెచ్చి పెడుతోంది. స్మార్ట్‌ఫోన్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని చెప్పడం, రైతులకు దానిపై సరైన అవగాహన లేకపోవడం, నెట్వర్క్ సమస్యలు వారిని మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. వీటన్నిటి కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. బ్యాంకులతో పాటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులు తీసుకుంటున్నారు. పంట నష్టాలు, ఆదాయం లేకపోవడం వల్ల అప్పులు తీర్చలేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మనోవేదనతో కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూ వారి కుటుంబాలను కష్టాల సుడిగుండంలోకి నెట్టివేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంనుంచి గట్టెక్కించాలంటే ప్రభుత్వాలు రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి. నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎరువుల సరఫరాను సకాలంలో అందుబాటులో



ఉంచాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి.పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే రైతు బాగుండాలి. రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి మూలాధారం అనే విషయాన్ని పాలకులు గుర్తించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 'జై జవాన్ – జై కిసాన్' అనే నినాదంతో దేశాన్ని నడిపించే శక్తులలో రైతు ప్రథమ స్థానంలో ఉంటాడు. కోట్ల మందికి అన్నం పెట్టే అన్నదాత నేడు కన్నీళ్ల పర్యంతమవుతున్నాడు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభమైన వ్యవసాయ రంగం ప్రస్తుతం అనేక సవాళ్లతో కొట్టుమిట్టాడుతోంది. ప్రకృతి వైపరీత్యాల నుండి మొదలై మార్కెట్ మాయాజాలం వరకు ప్రతి ఒక్కటి రైతును అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. రైతు పెట్టుబడి పెట్టే కాలం నుండి పంట చేతికి వచ్చే వరకు అంతా ప్రకృతి చేతుల్లోనే ఉంటుంది. వాతావరణ మార్పుల వల్ల ఒక ఏడాది తీవ్రమైన కరవు ఏర్పడితే, మరో ఏడాది అకాల వర్షాలు, తుఫానులు, వరదలు పంటలను ముంచెత్తుతున్నాయి. చేతికి వచ్చిన పంట కళ్లముందే నీటిపాలు కావడంతో రైతులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది.పంట బీమా పథకాలు ఉన్నప్పటికీ అవి సకాలంలో అందకపోవడం రైతులకు పెను శాపంగా మారుతోంది. వ్యవసాయానికి నాణ్యమైన విత్తనాలు,ఎరువులు ప్రాణాధారం. కానీ మార్కెట్లో స్వార్థపరుల లాభాల కోసం నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు రాజ్యమేలుతున్నాయి.రాత్రింబవళ్లు కష్టపడి, అప్పులు తెచ్చి విత్తనాలు విత్తుకుంటే అవి మొలకెత్తకపోవడంతో పంట దిగుబడి రాక రైతు ఘోరంగా నష్టపోతున్నాడు. దీనికితోడు సాగు సమయానికి ఎరువుల కొరత ఏర్పడటం, వాటిని బ్లాక్‌మార్కెట్లో ఎక్కువ ధరలకుకొనాల్సి రావడం రైతుపై అదనపు భారాన్ని మోపుతోంది. నేడు వ్యవసాయం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారింది. కూలీలఖర్చులు, ట్రాక్టర్ల అద్దెలు, డీజిల్ ధరలు,విత్తనాలు, ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెట్టుబడి రెట్టింపవుతున్నా దానికి తగ్గట్టుగా పంటకు మద్దతుధర లభించడం లేదు. మార్కెట్లలో దళారుల వ్యవస్థ, సిండికేట్లుగా మారిన వ్యాపారులు రైతు శ్రమను దోచుకుంటున్నారు.ఎంతో కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి రైతుది. పెట్టుబడులు పెరిగి, పంట చేతికిరాక, వచ్చిన పంటకు సరైన ధర దక్కకపోయేసరికి రైతు పూర్తిగా అప్పుల్లో మునిగిపోతాడు.బ్యాంకుల నుండి రుణాలు దొరకని చిన్న, సన్నకారు రైతులు గ్రామీణ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తారు. వారు విధించే చక్రవడ్డీలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు తీరే మార్గం కనిపించక సమా జంలో గౌరవం కోల్పోతామనే భయంతో ఎంతో మంది రైతులు పురుగుల మందుతాగి తనువు చాలిస్తున్నారు. ఇంకొందరు ఉరివేసుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఒక అన్నదాత ఆత్మహత్య కుటుంబాలనే కాకుండా దేశాన్నే కుదిపేసే పెను విషాదమని ఈ సమాజం గుర్తించలేకపో తుంది. రైతు లేకపోతే దేశానికి ఆహార భద్రతలేదు. అన్నదాత సుఖీభవ అనేది కేవలం నినాదంగా మిగిలిపోకూడదు. ప్రభుత్వం, సమాజం కలిసి కట్టుగా రైతుకు అండగా నిలవాలి. వ్యవసాయాన్ని కేవలం జీవనాధారంగానే కాకుండా ఒక లాభసాటి రంగంగా మార్చినప్పుడే దేశానికి నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది. ●

26-6Pg5.qxd:26-6Pg5.qxd 1/1/02 7:59 AM Page 1




# 9వ తరగతి పాఠ్యాంశంగా 'ఎమర్జెన్సీ'

## ఎన్‌సిఇఆర్‌టి నిర్ణయాన్ని స్వాగతించిన బిజెపి

## సరైన నిర్ణయం తీసుకుంది: కేంద్ర మంత్రి ప్రధాన్

## ఎన్‌సిఇఆర్‌టిపై మండిపడిన కాంగ్రెస్, ప్రతిపక్షాలు




**న్యూఢిల్లీ, జూన్ 25:** స్వాతంత్ర్యానంతర భారత చరిత్రలో అత్యంత సంక్షోభ భరితమైన ఘట్టాలలో ఒకటైన 1975–77 నాటి అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) గురించి, తొలిసారిగా 9వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకంలో ప్రస్తావించారు. భారత ప్రజాస్వామ్యం ఎదుర్కొన్న, అధిగమించిన ప్రధాన సవాళ్లలో ఒకటిగా ఎన్‌సిఇఆర్‌టి దీనిని ఇందులో పొందుపరిచింది. 'అండర్‌స్టాండింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్' అనే కొత్త సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకం ద్వారా, మాధ్యమిక పాఠశాల పాఠ్యప్రణాళికలో అత్యవసర పరిస్థితికి సంబంధించిన అంశాన్ని తొలిసారిగా చేర్చింది. గతంలో 9వ తరగతి పాఠ్యపుస్తకంలో దీని ప్రస్తావన లేదని, అయితే సవరించిన పాఠ్య ప్రణాళికలో భాగంగా దీనికోసం ఒక ప్రత్యేక విభాగాన్ని జోడించామని ఎన్‌సిఇఆర్‌టి అధికారి పేర్కొన్నారు. 1975లో అత్యవసర పరిస్థితి విధించి ఇటీవల 50 యేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం విశేషం. ఈ అధ్యాయం అత్యవసర పరిస్థితిని కేవలం ఒక వివిక్త చారిత్రక ఘటనగా కాకుండా, భారత రాజ్యాంగ వ్యవస్థకు ఎదురైన ఒక పరీక్షగా పరిగణిస్తూ, ప్రజాస్వామ్య బలాలు, బలహీనతల విస్తృత పరిశీలనలో భాగంగా దీనిని విశ్లేషిస్తుంది. 1970ల ప్రారంభంలో నెలకొన్న రాజకీయ అసంతృప్తి (ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగం, ఇందిరా గాంధీ నేతృత్వంలోని ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత వంటివి) నుండి తదనంతర పరిణామాల వరకు ఉన్న సంబంధాన్ని ఈ పుస్తకం స్పష్టంగా వివరిస్తుంది.

**ఎన్‌సిఇఆర్‌టిది సరైన నిర్ణయమే**

"ఎన్‌సిఇఆర్‌టి సరైన పని చేసింది. భవిష్యత్ తరాలు అత్యవసర పరిస్థితి నాటి చీకటి కోణాలను తెలుసుకోవాలి. అర్థం చేసుకోవాలి, తద్వారా అటువంటి పరిస్థితి మళ్లీ తలెత్తకుండా ఉంటుంది. అందుకే ఎన్‌సిఇఆర్‌టి దీనిని ప్రధానాంశంగా తీసుకు వచ్చింది. ఎన్‌సిఇఆర్ మంచిపనిచేసింది" అని కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభిప్రాయ పడ్డారు. "భారత రాజ్యాంగ చరిత్రలోని ఆ "చీకటి అధ్యాయం" మళ్లీ పునరావృతం కాకుండా చూసేందుకు దానిని గుర్తుంచుకోవాలని పేర్కొంటూ బిజెపి కూడా ఈ నిర్ణయానికి మద్దతు తెలిపింది. అయితే, ఎన్‌సిఇఆర్‌టి నిర్ణయంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. రాబోయే తరాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతికూలతను, విద్వేషాన్ని పెంచేందుకే కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితో పాఠ్యపుస్తకాల్లో ఇలా మార్పులు చేశారని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మండిపడ్డారు. విద్యావ్యవస్థను సైతం రాజకీయాలకు వాడుకుంటు న్నారంటూ విమర్శలు గుప్పించారు.

**ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలపై నదుల పేర్లు**

ఎన్‌సిఇఆర్‌టి తమ నూతన పాఠ్యపుస్తకాల రూపకల్పనలో భారతదేశ సాంస్కృతిక, భౌగోళిక వారసత్వానికి పెద్దపీట వేసింది. ఇందులో భాగంగా వివిధ భాషల పాఠ్యపుస్తకాలకు భారతదేశంలోని ప్రముఖ జీవనదుల పేర్లను పెట్టింది. హిందీ పాఠ్యపుస్తకానికి 'గంగ', ఇంగ్లీష్ పుస్తకానికి 'కావేరి', ఉర్దూ పాఠ్యపుస్తకానికి 'జమున' (యమున) అని నామకరణం చేశారు. కర్ణాటకలో ప్రవహించే ముఖ్య నదులలో ఒకటైన కృష్ణా నది గుర్తుగా కన్న పాఠ్యపుస్తకానికి 'కృష్ణ' అని పేరు పెట్టింది. అలాగే తెలుగు భాషకు 'గోదావరి' అనే పెట్టే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుండగా, అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# 27న సీషెల్స్‌కు ప్రధాని

## మూడ్రోజులు పర్యటించనున్న మోడీ

## ఆ దేశ స్వర్ణోత్సవ వేడుకలకు హాజరు

**న్యూఢిల్లీ, జూన్ 25:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 27 నుంచి 29 వరకు సీషెల్స్‌లో పర్యటించనున్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు ప్రధాని మోడీ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మిని ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ సీషెల్స్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా, ద్వైపాక్షిక సహకారం పూర్తి స్థాయిని సమీక్షించడానికి, పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ప్రధాని మోడీ, అధ్యక్షుడు హెర్మినితో చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ప్రధాని మోడీ సీషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు, ప్రవాస భారతీయులతో కూడా సమావేశం కానున్నారు. "భారత్, సీషెల్స్ దేశాలు ఉమ్మడి చారిత్రక, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాల ఆధారంగా సుదీర్ఘకాల భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయి. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఒక కీలకమైన సముద్ర సరిహద్దు పొరుగు దేశంగా, భారతదేశపు 'మహాసాగర్ విజన్' (వివిధ ప్రాంతాలలో భద్రత, వృద్ధి కోసం పరస్పర, సంపూర్ణ పురోగతి)లో 'గ్లోబల్ సౌత్' పట్ల మా నిబద్ధతలో సీషెల్స్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది," అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రధాని మోడీ సీషెల్స్ పర్యటన, రెండు దేశాల మధ్య ఉన్న బలమైన, శాశ్వతమైన స్నేహాన్ని పునరుద్ఘాటిస్తుందని, అలాగే అన్ని రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకోవడానికి ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతను బలోపేతం చేస్తుందని వివరించింది.



## నా ప్రతిష్టను దిగజార్చేందుకు రాజకీయ కుట్రలు

### పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ధ్వజం

**చండీఘడ్,జూన్ 25:** తన ప్రతిష్టను దిగజార్చేందుకు ఫేక్ వీడియోలను వినియోగిస్తున్నారని పంజాబ్ సింఎ భగవంత్ సింగ్ మాన్‌అన్నారు. రాజకీయ లబ్ధికోసం తనపై మతపరమైన ఆదేశాలను జారీ చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. మద్యం సేవిస్తూ సిక్కు మతగురువుల ఫోటోలపై సిఎం భగవంత్ మద్యం చల్లుతున్నట్లుగా ఉన్న ఓ వీడియో ఇటీవల వైరల్ అయ్యింది. ఆ వీడియో నేపథ్యంలో విపక్ష పార్టీలన్నీ పంజాబ్ సిఎంపై తీవ్ర విమర్శలు చేశాయి. తక్షణమే ఆయన రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో ఇవాళ మీడియాను ఉద్దేశించి సిఎం భగవంత్ మాన్ మాట్లాడారు. ప్రజల మెదళ్లలో తన పట్ల ద్వేషం కలిగేలా విపక్షలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాళ్లు ఆ ప్రయత్నంలో సఫలం కాలేరని ఆయన అన్నారు. మతపరంగా తనను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. గురుద్వారాల ముందు తనకు వ్యతిరేకంగా శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీలు బోర్డులు ఏర్పాటు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. మద్యం తాగుతున్న వైరల్ క్లిప్‌లో ఉన్నది తాను కాదని, కెనడాకు చెందిన ఓవ్యక్తి ఆ క్లిప్‌ను తయారు చేసినట్లు సిఎం ఆరోపించారు.

# ఎమర్జెన్సీ ఓ చీకటి అధ్యాయం : ప్రధాని



**న్యూఢిల్లీ,జూన్ 25:** దేశంలో ఎమర్జెన్సీ విధించి 51 యేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఇది అత్యంత చీకటి అధ్యాయమని, కాంగ్రెస్‌చేసిన ఘోరమైన పాపమని అభివర్ణించారు. ఎమర్జెన్సీని విధించిన వారిని దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించవద్దు.. ఎప్పటికీ మర్చిపోవద్దు అని ఆయన పిలుపునిచ్చారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధాని మోడీ ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఎమర్జెన్సీ 51వ వార్షికోత్సవం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎంతటి చీకటి అధ్యాయమో తెలుసుకోండి అనేశీర్షికతో ఆనాటి పరిస్థితులను వివరించారు. ఎమర్జెన్సీకాలంలో పౌరుల హక్కులను, మీడియా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారు. ప్రతిపక్ష నాయకులందరినీ అరెస్టు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పిన వారిని, రాజకీయ అసమ్మతి తెలిపిన వారిని తీవ్రంగా అణచివేశారు. రచయితలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులతో పాటు సామాన్య పౌరులను కూడా జైళ్లలో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు" అని మోడీ ఆరోపించారు. ఆనాడు రాజ్యాంగాన్ని కాలరాశారని, న్యాయ వ్యవస్థను రాజకీయ నియంత్రణలోకి తెచ్చేందుకు నీచమైన ప్రయత్నాలు జరిగాయని మోడీవిమర్శించారు. మీడియాపై తీవ్రమైన ఆంక్షలు విధించారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని వారిని బెదిరించారు లేదా పత్రికలను మూసివేశారు. ప్రాథమిక హక్కులను సస్పెండ్ చేశారు. పౌరులను రక్షించాల్సిన ప్రతి వ్యవస్థ వారికే వ్యతిరేకంగా మారింది. పార్లమెంటును కేవలం ఒక రబ్బరు స్టాంపుగా మార్చేశారని ఆయన పేర్కొన్నారు. అంతటి నిర్బంధం మధ్య కూడా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎందరో పోరాడారని మోడీగుర్తుచేశారు. వివిధ నేపథ్యాలు, సిద్ధాంతాలకు చెందిన ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ముందుకువచ్చారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జరిగిన ఆ ఉద్యమంలో పాలుపంచుకునే గౌరవం నాకు కూడా దక్కిందని ఆయన తెలిపారు. ప్రజల పోరాట స్ఫూర్తి ముందు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచక తప్పలేదని, చివరికి ఎమర్జెన్సీని ఎత్తివేసి ఎన్నికలు నిర్వహించగా, దానిని విధించిన వారు ఘోరంగా ఓడిపోయారని వివరించారు.

# జూలై 1 నుంచి పాస్‌పోర్ట్ దరఖాస్తు ఫీజులు పెంపు

## ఇక రూ.2500 ఫీజు, తత్కాల్ రూ.5వేలు




**న్యూఢిల్లీ,జూన్ 25:** కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్ట్ దరఖాస్తు ఫీజులను పెంచింది. పెంచిన కొత్త ఫీజులు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ గురువారం నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పాస్‌పోర్ట్ చట్టం-1967లోని సెక్షన్ 24 ప్రకారం, పాస్‌పోర్ట్ నిబంధనలు-1980లో సవరణలు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ సవరణలతో పాస్‌పోర్ట్ జారీ, పునరుద్ధరణ, పోయిన లేదా దెబ్బతిన్న పాస్‌పోర్ట్‌లకు సంబంధించి ఫీజులను పెంచారు. కొత్త ఫీజుల ప్రకారం, 18 యేళ్లు పైబడిన వారు అలాగే ఈ కేటగిరీలో దరఖాస్తు చేసే 15-18 యేళ్ల మైనర్లు 36 పేజీల పాస్‌పోర్ట్‌ను కొత్తగా పొందడానికి లేదా పునరుద్ధరించుకోవడానికి సాధారణ (నార్మల్) విభాగంలో రూ.2,500 చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు 36 పేజీల పాస్‌పోర్ట్ బుక్‌లెట్‌కు పెద్దలు రూ.1,500, 60 పేజీల బుక్‌లెట్‌కు రూ.2,000 చెల్లించేవారు. 18 యేళ్లలోపువారికి రూ.1,000 ఫీజుఉండేది. అలాగే 8 యేళ్ల లోపు పిల్లలకు కొత్త పాస్‌పోర్ట్ దరఖాస్తులపై 10 శాతం రాయితీ లభించేది. తత్కాల్ సేవలకు కేంద్రం భారీగా ఫీజులు పెంచింది. తత్కాల్ కేటగిరీలో 36 పేజీల పాస్‌పోర్ట్‌కు ఫీజును రూ.3,500 నుంచి రూ.5,000కు పెంచారు. 60 పేజీల పాస్‌పోర్ట్ కోసం సాధారణ దరఖాస్తుకు రూ.3,500, తత్కాల్ దరఖాస్తుకు రూ.6,000 చెల్లించాల్సి ఉంటుంది. పాస్‌పోర్ట్ పోయిన లేదా దెబ్బతిన్న సందర్భాల్లో కొత్తగా జారీ చేయించుకోవడానికి మరింత అధిక ఫీజులు వసూలు చేయనున్నారు. 36 పేజీల పాస్‌పోర్ట్ రీప్లేస్‌మెంట్‌కు సాధారణ కేటగిరీలో రూ.5,000, తత్కాల్‌లో రూ.7,500 చెల్లించాలి. 60 పేజీల పాస్‌పోర్ట్ రీప్లేస్‌మెంట్‌కు సాధారణ కేటగిరీలో రూ.6,000, తత్కాల్‌లో రూ.8,500 ఫీజు నిర్ణయించారు.మైనర్లకు కూడా కొత్త ఫీజులు18 యేళ్లలోపు మైనర్లకు 36 పేజీల పాస్‌పోర్ట్‌ను కొత్తగా పొందడానికి లేదా పునరుద్ధరించుకోవడానికి సాధారణ కేటగిరీలో రూ.1,750, తత్కాల్‌కేటగిరీలో రూ.4,250 చెల్లించాల్సి ఉంటుంది. మైనర్లకు చెందిన 36 పేజీల పాస్‌పోర్ట్ పోయినా లేదా దెబ్బతిన్నా, రీప్లేస్‌మెంట్‌కోసం సాధారణకేటగిరీలో రూ.4,250, తత్కాల్ కేటగిరీలో రూ.6,750 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని కేంద్రవిదేశాంగశాఖ స్పష్టం చేసింది.

# జమ్మూ కాశ్మీర్‌లో పోలీసు స్టేషన్‌పై దాడి..

## కల్నల్, మేజర్ సహా 40 మంది సైనికులపై కేసు



**శ్రీనగర్, జూన్ 25:** కమాండింగ్ ఆఫీసర్, మేజర్ సహా 40 మంది సైనిక సిబ్బందిపై జమ్మూ కాశ్మీర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కిష్టావర్ జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్‌పై దాడి చేయడమే కాకుండా, అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులు, పోలీసులను కొట్టారనేది ప్రధాన ఆరోపణ. అథోలి పోలీస్‌స్టేషన్‌పై 17 రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్ అరుణ్‌గాంధీ, మేజర్ వికాస్ శర్మ, నయిబ్ సుబేదార్ శంకర్ గుర్జేతోపాటు 30 నుంచి 40 మంది జవాన్లు దాడికి పాల్పడినట్టు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. హత్యాయత్నం, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం తదితర సెక్షన్లు నమోదయ్యాయి. దీనిపై స్పందించిన ఆర్మీ.. విచారణకు సహకరిస్తామని తెలిపింది. 'ఈ వివాదం కిష్టావర్ అథోలిలో స్థానిక పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌కు సంబంధిది.. ఈ అంశం సంబంధిత సంస్థాగతయంత్రాంగాల ద్వారా పరిశీలనలోఉంది.

న్యాయప్రక్రియలోభారత సైన్యం పూర్తి సహకారం అందిస్తుంది. సంయుక్త దర్యాప్తు ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటాం. దర్యాప్తు కొనసాగుతున్నందున, ఈ దశలో దీనిపై మరింత వ్యాఖ్యానించడం తొందరపాటు అవుతుంది' అని ఒక రక్షణ శాఖ ప్రతినిధి తెలిపారు.

## 12 యేళ్లుగా పాకిస్థానీ గృహనిర్బంధంలో ఫ్రాన్స్ మహిళ

**క్వెట్టా,జూన్ 25:** పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలో ఒక భయంకరమైన గృహ నిర్బంధం ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని బారా అనే మారుమూల పట్టణంలో తన భర్త చేతిలో 12 యేళ్లుగా బందీగా ఉంటూ, తీవ్రమైన గృహ హింసను ఎదుర్కొంటున్న 54 ఏళ్ల ఫ్రెంచ్ మహిళ సిల్వీ యాస్మినాను, ఆమె ఐదుగురు పిల్లలను పాకిస్థాన్ పోలీసులు రక్షించారు. ఈ నెల 18న అందిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఈ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. యాస్మినా కుమారుల్లో ఒకరు ఎలాగోలా ఇల్లు దాటి బయటకు వచ్చి పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం బయటపడింది. వెంటనే స్పందించిన జిల్లా పోలీసు చీఫ్ వకార్ అహ్మద్ నేతృత్వంలోని బృందం బారాలోని ఒక మట్టి ఇటుకల ఇంటిపై దాడి చేసి ఆ కుటుంబాన్ని రక్షించింది. ఆ బాధితురాలు యాస్మినా తెలిపిన వివరాల ప్రకారం 2000వ దశకం ప్రారంభంలో ఆమెకు ఆస్ట్రేలియాలో ఒక పాకిస్థాన్ జాతీయుడితో పరిచయమైంది. ఆ తర్వాత వారు వివాహం చేసుకున్నారు. 2014 నుండి వారు పాకిస్థాన్‌లోని ఈ మారుమూల ప్రాంతంలో నివసిస్తున్నారు. 12 ఏళ్లుగా భర్త తనను, పిల్లలను బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా గృహ నిర్బంధం చేశాడని, రోజూ శారీరక, మానసిక హింసకు గురిచేస్తున్నాడని ఆమె పోలీసులకు వివరించింది. పాకిస్థాన్‌లోనే జన్మించిన ఆమె పిల్లలను కనీసం స్కూళ్లకు కూడా పంపించలేదని తేలింది. యాస్మినా ఇచ్చిన ఫిర్యాదు మేరకు గృహ హింస, అక్రమ నిర్బంధం కేసుల కింద ఆమె భర్త అహ్మద్ ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బాధిత మహిళ, పిల్లలను ప్రస్తుతం పెషావర్‌లోని మహిళా పోలీస్ స్టేషన్‌కు తరలించి రక్షణ కల్పించారు. సుదీర్ఘ కాలం పాటు బందీలుగా ఉన్న కారణంగా పిల్లలు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం యాస్మినా తన పిల్లలతో కలిసి తిరిగి ఫ్రాన్స్ వెళ్లిపోవాలని కోరుకుంటోంది.

# హార్ముజ్‌ను దాటి వచ్చిన 30 భారతీయ నౌకలు

## అనుమతుల కోసం వేచి ఉన్న మరో 26 నౌకలు




**న్యూఢిల్లీ,జూన్ 25:** ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిలో నెలకొన్న ఉద్రిక్తతలు ఎట్టకేలకు తగ్గుముఖం పట్టడంతో నౌకల రాకపోకలు పెరిగాయి. భారత్‌కు వస్తున్న 30 నౌకలు ఇప్పటికే సురక్షితంగా ఈ జలసంధిని దాటాయని, మరో 26 నౌకలు ప్రయాణ అనుమతి కోసం వేచి ఉన్నాయని భారత షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుండి వచ్చే ముడిచమురు, ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ), వ్యవసాయానికి అవసరమైన ఎరువుల సరఫరా కోసం భారతదేశం ప్రధానంగా ఈ మార్గంపైనే ఆధారపడుతుంది. తాజా పరిణామాలతో దేశంలో ఇంధన భద్రతకు ఉన్న ముప్పు తప్పినట్లయింది. ఇటీవలి ప్రాంతీయ ఘర్షణల కారణంగా ఇరాన్ ఈ జలసంధిపై పట్టు బిగించి, నౌకల రాకపోకలను అడ్డుకోవడంతో వందలాది నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోనే నిలిచిపోయాయి. అమెరికా-ఇరాన్ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం రాకపోకలను క్రమంగా పునరుద్ధరిస్తున్నారు. ఇంకా వేచి ఉన్న 26 భారతీయ నౌకల్లో 3 నౌకలు ఇంధన లోడుతో, 10 నౌకలు ఎరువులతో, మిగిలిన 13 నౌకలు ఇతర నిత్యావసర వస్తువులతో ప్రయాణానికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ (ఏడీఎన్‌వోసీ)కి చెందిన రెండు భారీ ఎల్ఎన్‌జీ ట్యాంకర్లు సురక్షితంగా ప్రయాణించి తమిళనాడులోని ఎన్నూర్, కేరళలోని కొచ్చి టెర్మినల్స్‌కు గ్యాస్ చేరవేశాయి. హార్మూజ్ జలసంధి ద్వారా రవాణా సాఫీగా సాగితే దేశంలో ఇంధన ధరలు స్థిరపడతాయని, ఎరువుల కొరత తీరి వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. అయితే, యుద్ధం ముగిసినప్పటికీ బీమా ఖర్చులు పెరగడం, సముద్రంలో మైన్ల తొలగింపు వంటి సవాళ్లు ఉన్నందున రవాణా పూర్వస్థితికి రావడానికి మరికొన్ని వారాల సమయం పట్టే అవకాశం ఉంది.

# మీ నాన్న ఎక్కడ?.. ఆయన వస్తారు!

## సిఎం విజయ్ వ్యాఖ్యలపై డిఎంకె శ్రేణుల ఆగ్రహం

## విజయ్ అలా మాట్లాడకూడదన్న విపక్షాలు

**చెన్నై,జూన్ 25:** తమిళనాడు సిఎం జోసెఫ్ విజయ్ అసెంబ్లీలో చేసిన మీ తండ్రి ఎక్కడ అనే పదునైన వ్యాఖ్య రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఒక్క వ్యాఖ్యతో డిఎంకే శ్రేణుల్లో కొత్త ఆవేశం పెల్లుబుకింది. మాజీ సిఎం, డిఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌ను తిరిగి శాసనసభకు తీసుకు రావాలనే డిమాండ్లు బహిరంగంగా వినిపిస్తున్నాయి. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకేను నడిపించిన ఎంకే స్టాలిన్, తన సొంత నియోజకవర్గం కొలత్తూరులో టివికె అభ్యర్థి చేతిలో అనూహ్యంగా ఓటమిపాలయ్యారు. అప్పటినుంచి ఆయన అసెంబ్లీకి దూరంగా ఉంటుండగా, ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో సిఎం విజయ్ మాట్లాడుతూ ఒక కథ చెబుతూ మీనాన్న ఎక్కడ?అని ప్రశ్నించారు. ఇది ఉదయనిధిని, సభలో లేని ఆయన తండ్రి స్టాలిన్‌ను ఉద్దేశించి చేసిన పరోక్ష విమర్శగా అందరూ భావించారు. అయితే, డిఎంకె సీనియర్ నేత కేఎన్ నెహ్రూ మరింత ఘాటుగా స్పందించారు. మా నాయకుడిని, మీ నాన్న ఎక్కడ అని అడిగారు కదా? ఆయన వస్తారు. తిరిగి బాధ్యతలు స్వీకరిస్తారు. కానీ ఈ వ్యాఖ్య తర్వాత తమిళనాడు వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు ఆయన రావాలని కోరుకుంటు న్నారని అన్నారు. మరోవైపు సిఎం విజయ్ వ్యాఖ్యలపై ఆయన కూటమిలోని భాగస్వామ్య పక్షాల నుంచి కూడా విమర్శలు వచ్చాయి. వీసీకే అధినేత థోల్ తిరుమావళవన్ మాట్లాడుతూ, సిఎం హోదాకు ఇటువంటి వ్యాఖ్యలు తగవని, సభా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత సిఎంపై ఉందని హితవు పలికారు. ఈ రాజకీయ మాటల యుద్ధం కాస్తా వ్యక్తిగత దూషణల స్థాయికి చేరింది.

# సంక్షిప్త వార్తలు

## పదిలక్షల ఓట్లా!: ఇటలీ ప్రధాని మెలోనీ



**రోమ్, జూన్ 25:** ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి భారత్‌పై ప్రత్యేక అభిమానం. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలే అందుకు నిదర్శనం. ఇటీవల ఆ దేశ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోడీ ఆమెకు 'మెలోడీ' చాకెట్లు కానుకగా ఇచ్చిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. తాజాగా తన పుస్తకంలో భారత్ పర్యటన గురించి ప్రస్తావించి మన దేశంపై తన అభిమానాన్ని చాటుకున్నారు. మెలోనీ తన కొత్త పుస్తకంలో 'జార్జియా విజన్'లో భారత్ పర్యటన గురించి రాసుకొచ్చారు. పర్యటన సందర్భంగా ఆమెకు స్వాగతం పలుకుతూ రోడ్డుకు ఇరువైపులా భారీగా పోస్టర్లు ఏర్పాట్లు చేశారు. ఢిల్లీలో ప్రయాణిస్తుండగా పక్కనే ఉన్న ఉప ప్రధాని ఆంటోనియో తజని ఓ సరదా వ్యాఖ్య చేశారట. ఈ పోస్టర్లు చూస్తుంటే.. ఢిల్లీ నియోజకవర్గం నుంచి మీరు పోటీ చేస్తే కనీసం 10 లక్షల ఓట్లు వచ్చేలా ఉన్నాయని ఆయన చమత్కరించారట. ఈ విషయాన్ని మెలోని పుస్తకంలో ప్రస్తావించారు.

## ఇథనాల్ కలిపిన పెట్రోల్ సురక్షితం: కేంద్రం

**న్యూఢిల్లీ, జూన్ 25:** దేశవ్యాప్తంగా 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఇ20) విక్రయాల నేపథ్యంలో, వినియోగదారుల్లో నెలకొన్న ఆందోళనలను కేంద్రం తొలగించే ప్రయత్నం చేసింది. ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వినియోగం వాహన బీమా క్లెయిమ్‌పై ప్రభావం చూపుతుందన్న ప్రచారంలో నిజం లేదని, ఇది ఆర్థికంగా ప్రయోజనకరమని స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా ఆమోదం పొందిన ఈవిధానం యూఎస్, జపాన్ వంటి దేశాల్లో విజయవంతంగా అమలవుతోందని, దీనివల్ల ఇంధన భద్రతతో పాటు కర్బన ఉద్గారాల విడుదలను తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపింది.

## బలోచ్ హక్కుల కార్యకర్తకు జీవిత ఖైదు



**ఇస్లామాబాద్, జూన్ 25:** పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ బలోచ్ హక్కుల కార్యకర్త మహ్రాంగ్ బలోచ్‌కు స్థానిక కోర్టు జీవిత ఖైదు విధించింది. బలోచిస్తాన్ ప్రాంతంలో మానవ హక్కుల ఉల్లంఘనలు, బలవంతపు అదృశ్యాల అంశాలపై మహ్రాంగ్ బలోచ్ ఉద్యమం కొనసాగిస్తున్నారు. ఈ తీర్పుపై మానవ హక్కుల సంస్థలు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే చట్టపరమైన ప్రక్రియలో భాగంగానే చర్యలు తీసుకున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వం తెలిపింది. ఈ పరిణామం బలోచిస్తాన్ సమస్యపై అంతర్జాతీయ దృష్టిని మరింత ఆకర్షించే అవకాశముందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## లెగో ట్రోఫీకి వజ్రాలు.. ధర రూ.70 లక్షలు

**షార్జా, జూన్ 25:** దుబాయ్‌కు చెందిన ప్రముఖ ఆభరణాల వ్యాపారి హేమంత్ కరమ్‌చందానీ తన కుమారుడు లెగో బ్లాక్‌లతో రూపొందించిన ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీని అరుదైన కళాఖండంగా మార్చారు. ఆ ట్రోఫీపై వజ్రాలు, విలువైన రత్నాలను పొదిగి అలంకరించడంతో దాని విలువ దాదాపు రూ.70 లక్షలకు చేరింది. సాధారణ లెగో మోడల్‌ను అత్యంత విలాసవంతమైన జ్యువెలరీ కళాఖండంగా తీర్చిదిద్దిన ఈ వినూత్న ప్రయత్నం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ తండ్రీకొడుకుల సృజనాత్మక నైపుణ్యానికి నెటిజన్లు ఫిదా అవుతూ ప్రశంసిస్తున్నారు.

## ఆ శిలల వయసు 302 కోట్ల సంవత్సరాలు



**సిడ్నీ, జూన్ 25:** వెస్టర్న్ ఆస్ట్రేలియాలోని 'నార్త్ పోల్‌డోమ్' ప్రాంతంలో భూగర్భ శాస్త్రవేత్తలు అత్యంత పురాతనమైన శిలలను గుర్తించారు. కర్టిన్ యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం వీటి వయసు దాదాపు 302.4 కోట్ల సంవత్సరాలుగా నిర్ధారించారు. భూమిపై మొట్టమొదటి ఖండాలు, ప్రాథమిక జీవం ఏర్పడుతున్న అత్యంత పురాతన కాలమైన ఆర్కియన్ యుగానికి చెందిన ఏకైక ఉల్కాపాత గుంత ఇదేనని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు. రాళ్లపైన ఉన్న జర్కాన్, అపటైట్ అనే సూక్ష్మ ఖనిజాలను సేకరించి వయసును నిర్ధారించామని వెల్లడించారు.

26-6Pg6exHMNWJQE.qxd:26-6Pg6exHMNWJQE.qxd 1/1/02 8:00 AM Page 1



## తిరుమల సమాచారం



### అన్నప్రసాదం ట్రస్టుకు రూ.11 లక్షల విరాళం

**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వస్తున్న శ్రీవారి భక్తులకు నిత్యం రుచిగా శుచిగా ఉచితంగా అన్నప్రసాద సేవలను అందిస్తున్న టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.11 లక్షలు విరాళం అందాయి. బెంగుళూరుకు చెందిన హైషాని ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ విరాళాన్ని అందించింది. డిడిని శ్రీవారి ఆలయంలో రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### కృష్ణస్వామిగా పద్మావతి.. తెప్పపై జలవిహారం

**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతిఅమ్మవారి పద్మసరోవరంలో కృష్ణస్వామి దివ్య తెప్ప విహారించింది. పద్మావతి అమ్మవారి ఆలయ వార్షిక తెప్పోత్సవాలు గురువారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు రుక్మిణి, సత్యభామ సమేత కృష్ణస్వామి పద్మసరోవరంలోని సుందరంగా అలంకరించిన తెప్పపై మూడు ప్రదక్షిణలు చేస్తూ భక్తులకు దివ్య మంగళ దర్శనం ప్రసాదించారు.
**పద్మసరోవరంలో దివ్య తెప్ప విహారం:** సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. అనంతరం సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.15 గంటల వరకు జరిగిన తెప్పోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పద్మసరోవరంలో విద్యుద్దీపాల వెలుగుల్లో సాగిన ఈ దివ్య విహారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తెప్పోత్సవాలలో భాగంగా ఆలయ నాలుగు మాడవీధుల్లో నిర్వహించిన భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్, డిప్యూటీ ఇఒ పి.హరింధ్రనాథ్, సూపరింటెండెంట్లు సురేష్, రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ చలపతి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

### నేటి నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకాలు

● ఉత్సవమూర్తుల పరిరక్షణకు జాగ్రత్తలు



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపంలో నిర్వహించే ఈ క్రతువులో ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింప జేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంక రింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు నేడు శుక్రవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు 28వతేదీ ఆదివారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు. జ్యేష్టాభిషేకాన్ని పురస్కరించుకుని 28వ తేదీ కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలను టిటిడి రద్దు చేసింది.

### హర్యానా కురుక్షేత్రలో శ్రీవారి బ్రహ్మోత్సవం



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** హర్యానా రాష్ట్రంలోని పుణ్యక్షేత్రం కురుక్షేత్రలో వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణ మహోత్సవంతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదఘోషలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణలతో ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు పాంచరాత్ర ఆగమోక్త విధానంలో ధ్వజారోహణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు అధికారిక శ్రీకారం చుట్టగా, భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.రాత్రి పెద్దశేష వాహనం వేడుకగా నిర్వహించారు. నేటి ఉదయం చిన్నశేష వాహనం,రాత్రి హంస వాహనం,27న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం,28న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 29న ఉదయం మోహినీ అవతారం, సాయంత్రం శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం, రాత్రి గరుడ వాహనసేవ, 30న ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజ వాహనం, జులై 1న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 2న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వ వాహనం, 3న చక్రస్నానం, ధ్వజావరోహణంతో ముగుస్తాయి. జూన్ 29న ఉదయం మోహినీ అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమివ్వనుండగా, సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. అనంతరం గరుడ వాహనసేవ జరగనుంది. బ్రహ్మోత్సవాల అనంతరం 4న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీవారికి పుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎఇఒ బాలరాజు, ఆలయ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి, అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిటిడి చైర్మన్ కోసం అన్వేషణ?

● సిఎం సొంత జిల్లా వారికి అవకాశముంటుందన్న ఊహాగానాలు



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఆలయ పాలనా వ్యవహారాలు పర్యవేక్షించేందుకు కీలకమైన బోర్డు ఛైర్మన్ పదవికోసం ప్రభుత్వం అన్వేషణ మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. దేశంలోనే అత్యంత ప్రాధాన్యత ఉన్న టిటిడి ఛైర్మన్ పదవికి సిఎం చంద్రబాబు సొంత జిల్లా వాసుల్లో ఆధ్యాత్మిక, భక్తిభావం సేవానిరతి కలిగిన వారికి అవకాశం కల్పించాలని సిఎం ఆలోచనగా ఉన్నట్లు సమాచారం. ఈ దఫా టిటిడి ఛైర్మన్ పోస్టు నియామకంలో ఆచితూచి అడుగేయ నుండటం వల్ల 2029లో జరగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అంతేగాక ఇప్పటికే తన సొంత జిల్లాలో నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేస్తున్న నాయకులకు తగిన ప్రాధాన్యత లేదనేది సీనియర్ నేతలు అసహనం వ్యక్తం చేసిన సందర్భాలు లేకపోలేదు.
రానున్న నవంబర్‌కు బిఆర్‌నాయుడు పదవీకాలం ముగియనుండటంతో 2029 ఎన్నికలే ప్రామాణికంగా టిటిడి బోర్డు నూతన ఛైర్మన్ కోసం చంద్రబాబు అన్వేషణ మొదలుపెట్టినట్లు పార్టీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఛైర్మన్ పదవీకాలం గడువు లోపుగా మంచి సమర్థుడైన వ్యక్తిని ఎంపిక చేయడానికి ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించారని తెలుస్తోంది. ఛైర్మన్ పదవికి తగిన ముగ్గురి పేర్లు సూచించమని పార్టీ సర్వే విభాగం వారిని కోరినట్లు తెలిసింది. ఇక బోర్డు సభ్యుల పేర్లు కూడా పరిశీలిస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది. టిటిడి పవిత్రత కాపాడుతూ భక్తుల సేవలో తరించగల వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించాలన్న లక్ష్యంతో ఉన్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం చూసే వ్యక్తికి బాధ్యత అప్పగించాలని చూస్తున్నారు. దీని కోసం, దైవభక్తి, నిబద్ధత, పరిపాలనా దక్షత కల వ్యక్తి అయితే మంచిదని భావిస్తున్నారు.

#### 'బాబు' మదిలో అదృష్టం ఎవరికో!?

ఈ నేపద్యంలో తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన విద్యావంతుడు, టిటిడి పట్ల అవగాహన, అనుభవం ఉన్న వారి కోసం పరిశీలన ప్రారంభించారు. అయితే సామాజిక న్యాయం, రాజకీయ ప్రయోజనం కూడా కాపాడుకోవాలని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా టిటిడిలో గత వైసిపి హాయాంలో జరిగిన అనేక అక్రమాలు, పొరబాట్లపై తాజా బోర్డు చర్యలకు ఉపక్రమించడంతో వైసిపి నేత ,మాజీ టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి బి ఆర్ నాయుడుపై అనేక ఆరోపణలు చేసి ఇబ్బంది పెట్టారు. ఇప్పటికీ అడుగడుగునా వైసిపి నేతలు టిటిడిని లక్ష్యం చేసుకుని ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నారు. దీనికి తోడు రెండేళ్లుగా టిటిడికి చెందిన ఎస్వీబీసీ చానల్ సిఇఒ, ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి, శ్వేత డైరెక్టర్ నియామకాలు జరగలేదు. ఈ నేపద్యంలో సమర్థుడైన వ్యక్తి కోసం అన్వేషిస్తున్నారు. దీని కోసం చంద్రబాబుకు నమ్మిన వ్యక్తిగా ఉన్న ఒక ఎమ్మెల్యే పేరు పరిశీలనలోకి వచ్చిందని తెలిసింది. అయితే ఆయన అందుకు సుముఖంగా లేరని సమాచారం. టిడిపి అధికారంలో ఉండగా బలిజ, బిసి, కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించారు. కాబట్టి ఇతర సామాజిక వర్గానికి చెందిన వారి పేర్లు పరిశీలనలోకి వస్తాయని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. విషయం తెలిసి ఇప్పటికే ఒకరిద్దరు ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించారనేది గుప్పుమంటోంది.

# ఏపిలో ఆర్థిక వ్యవస్థ ఛిద్రం!

● ప్రభుత్వ అసమర్ధ విధానాలను కప్పి పుచ్చుకునేందుకు వాస్తవాలను పక్కద్రోవ పట్టిస్తున్న సిఎం చంద్రబాబు: ఎక్స్ వేదికగా జగన్ ఆరోపణలు



**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ఛిద్రమైందని వైసిపి నాయకుడు,మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ అసమర్ధ విధానాలను కప్పి పుచ్చుకునేందుకు వాస్తవాలను పక్కద్రోవ పట్టించే దిశలో సీఎం చంద్రబాబు వైఖరి ఉందన్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన కీలక హామీలను చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. వడ్డీ రాయితీ పథకాన్ని నిలిపివేసి మహిళా సంఘాలను నిర్వీర్యం చేస్తోందంటూ ఎక్స్ వేదికగా ఆయన సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2024-25 ఆర్థిక సంవత్సరంలో వడ్డీ రాయితీ కింద ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని జగన్ ఆరోపించారు. 2025-26 బడ్జెట్‌లో రూ.100 కోట్లు, మళ్లీ ఇప్పుడు 2026-27 బడ్జెట్‌లోనూ రూ.100 కోట్లు కేటాయించినప్పటికీ ఆ నిధులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, గ్రౌండ్ లెవెల్లో ఒక్క పైసా కూడా విడుదల కాలేదన్నారు. ఈ వడ్డీ రాయితీ అమలు చేయకపోవడం వల్ల గత రెండేళ్లలో డ్వాక్రా మహిళలకు సుమారు రూ.6 వేల కోట్ల మేర నష్టం జరిగిందని విమర్శించారు. 2023-24లో రూ.49,696 కోట్లుగా ఉన్న డ్వాక్రా రుణ వృద్ధి, కూటమి పాలనలో 2024-25 నాటికి రూ.41,623 కోట్లకు, 2025-26లో మరింత తగ్గి రూ.41,105 కోట్లకు పడిపోయిందని అన్నారు. అంతేకాదు, 2025-26లో రాష్ట్ర పన్ను ఆదాయ వృద్ధి 3.22 శాతంగా నమోదైందని, ఇది ఏపీలో స్పష్టమైన ఆర్థిక మాంద్యానికి సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మహిళా సంఘాలను నిరక్ష్యం చేస్తే రాష్ట్రం మరింత సంక్షోభంలో పడుతుందని హెచ్చరిస్తూ, బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏపీలో పన్ను ఆదాయ వృద్ధి పడిపోయిందని, రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు వెళ్తోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం డ్వాక్రా సంఘాల రుణాలపై వడ్డీ రాయితీ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని సూపర్ సిక్స్ తరహాలో హామీ ఇచ్చిందని జగన్ అన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ మాట తప్పారని మండిపడ్డారు. తమ వైసీపీ ప్రభుత్వ హాయాంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.4,969 కోట్ల మేర వడ్డీ రాయితీతో పాటు ఆసరా, చేయూత వంటి స్కీమ్స్‌తో ఆర్థిక భరోసా ఇచ్చామని జగన్ తెలిపారు.

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

ఎఐసిసి నేత రాగిణి నాయక్

**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త:** దేశంలో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దు ఉదంతాలపై ఏఐసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ రాగిణి నాయక్ మండిపడ్డారు. భవిషత్ డాక్టర్లను నిర్ణయించే నీట్ పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జూన్ 30నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభమయ్యే ఛాత్రోం కీ గూంజ్ ఉద్యమంలో భాగంగా గురువారం విజయవాడకు వచ్చిన డాక్టర్ రాగిణి నాయక్ స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఛాత్రోం కీ గూంజ్ పోస్టర్‌ను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు. ఎన్‌టీఏను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో పేపర్ లీకేజీల వల్ల కోట్లాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత, విద్యార్థుల బాధలను, భయాలను అర్థం చేసుకోవాలంటే స్పందించే గుండె కావాలని, అది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేదని ఏఐసీసీ అధికార ప్రతినిధి రాగిణి విమర్శించారు.

### భక్తుల ఆరోగ్య రక్షణకు అత్యాధునిక ఆహార పరిశోధనాశాల

- తొలి అనాలిసిస్ నివేదిక పరిశీలించిన అదనపు ఇఒ



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఆహార నీటి అనాలిసిస్ పరిశోధనశాల పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చింది. ఈ పరిశోధనశాలను గురువారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పరిశీలించారు. తొలి అనాలిసిస్ రిపోర్ట్‌ను తనిఖీ చేశారు. శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల ఆరోగ్య భద్రతకు టిటిడిఅత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఏడాది మార్చి 21న ప్రారంభించిన ఈ అనాలిసిస్ ల్యాబ్‌లో కేవలం రెండున్నర నెలల్లోనే అన్ని ప్రమాణాలను పూర్తి చేసి, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపీ) మేరకు పరీక్షలు నిర్వహించి తొలి రిపోర్ట్ సిద్ధం చేయడం విశేషమన్నారు.
ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్‌లో 50కి పైగా అత్యాధునిక పరికరాలు ఉన్నాయని తెలిపారు. 30 మంది శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ల్యాబ్ టెక్నీషియన్లు సేవలందిస్తున్నారని చెప్పారు. త్వరలో ప్రభుత్వ అనుమతి మేరకు 20 మంది శాశ్వత ఉద్యోగులను నియమించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విభాగం డిప్యూటీ ఇఒసోమన్నారాయణ, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం, ల్యాబ్ క్వాలిటీ మేనేజర్ లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.



### మళ్లీ ఆడపిల్లే పుడుతుందని 6 నెలల గర్భవతి ఆత్మహత్య

● ఇంటి పైకప్పుకు చీరతో ఉరి వేసుకొని మృతి చెందిన వైనం
● అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం షేక్షానుపల్లిలో విషాదం



మృతురాలి కుమార్తెలు వైష్ణవి, యసశ్విని
విలపిస్తున్న మృతురాలి తల్లి

**ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త:** ఇప్పటికీ ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మళ్లీ ఆడపిల్లే పుడుతుందని మనోవేదనకు గురైన 6 నెలల గర్భవతి సుంకమ్మ (26) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న హృదయ విదారక ఘటన ఉరవకొండ మండల పరిధిలోని షేక్షానుపల్లిలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సీఐ బి.మహానంది, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే లత్తవరం తండాకు చెందిన సుంకమ్మకు దాదాపు 8 సంవత్సరాల క్రితం షేక్షానుపల్లికు చెందిన రమేష్‌నాయక్‌తో వివాహం జరిగింది. వారికి 6 సంవత్సరాల వయసుగల వైష్ణవి, 4 సంవత్సరాల వయసుగల యసశ్విని సంతానం. ఈ క్రమంలోనే మరొకమారు గర్భం దాల్చగా ప్రస్తుతం ఆమె 6 నెలల గర్భవతని సమాచారం. అయితే ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మళ్లీ ఆడపిల్లే పుడుతుందేమోనని ఆమె నిత్యం మదన పడేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈక్రమంలో ఆబార్షన్‌కు కూడా సిద్ధం కాగా భర్త, కుటుంబ సభ్యులు ఎవరైతే ఏముందిలే బాధపడవద్దని సర్దిచెబుతూ వస్తున్నట్లు సమాచారం. మనోవేదనకు గురైన సుంకమ్మ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో ఇంటిలో చీరతో ఉరి వేసుకొంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు, అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. నిండు గర్భిణీ మృతితో షేక్షానుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలి తండ్రి తులసీనాయక్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975 జూన్ 25 చీకటి రోజు

- బిజెపి రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు

**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975 జూన్ 25 అర్ధరాత్రి ఒక చీకటి రోజుగా నిలిచిపోయిందని, అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్రమైన దెబ్బగా మారిందని ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు పేర్కొన్నారు.ఎమర్జెన్సీ విధించి 51 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఇందిరా గాంధీ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారని విమర్శించారు. 1971 ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, ఎన్నికల అవకతవకలకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు ఆమె ఎన్నికను చెల్లదని ప్రకటించిన నేపథ్యంలో, ప్రజాస్వామ్య విలువలను పక్కనబెట్టి ఎమర్జెన్సీని విధించారని అన్నారు. ఎమర్జెన్సీ ప్రకటించిన వెంటనే దేశవ్యాప్తంగా వేలాది మంది రాజకీయ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారని గుర్తు చేశారు. జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్‌కృష్ణ అద్వానీ, చంద్రశేఖర్ వంటి జాతీయ నాయకులను 21 నెలల పాటు జైళ్లలో నిర్బంధించారని శ్రీనివాస్ రాజు తెలిపారు.
ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడిన కాలంగా ఎమర్జెన్సీని దేశ ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, దేశ చరిత్రలో జరిగిన ఈ ఘటనల నుంచి పాఠాలు నేర్చుకుని ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలని ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు పిలుపునిచ్చారు
**ఆంక్షలు విధించి, మీడియా గొంతు నొక్కారు:** కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు ఎలా దెబ్బతిన్నాయో ఎమర్జెన్సీ ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారి దిలీప్ విమర్శించారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ తన అధికారాన్ని కాపాడుకోవడం కోసం దేశంపై ఎమర్జెన్సీని రుద్ది, ప్రజాస్వామ్య విలువలను కాలరాశారని ఆయన విమర్శించారు. పత్రికా స్వేచ్ఛపై తీవ్ర ఆంక్షలు విధించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు ప్రచురించకుండా సెన్సార్ విధానాలను అమలు చేశారని దిలీప్ పేర్కొన్నారు. మీడియా గొంతును నొక్కివేసి, ప్రజలకు నిజాలు తెలియకుండా చేయడం ఎమర్జెన్సీ కాలంలోని అత్యంత దురదృష్టకర పరిణామమని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ప్రజలు ఎప్పటికీ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.



### నిజాయితీకి నిదర్శనం

● రూ.45 లక్షల విలువైన బంగారు ఆభరణాల అప్పగింత

**తిరుపతి, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో కుటుంబ వివాహ కార్యక్రమం ముగించుకుని బెంగళూరుకు తిరుగు ప్రయాణం అవుతున్న ఓ కుటుంబం మార్గమధ్యలో అలిపిరి సమీపంలోని గరుడాద్రి హోటల్‌లో భోజనం చేశారు. అక్కడే సుమారు రూ.45 లక్షలు విలువైన 300 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను మరిచిపోయి వెళ్లిపోయారు. బెంగళూరుకు చేరుకున్న తర్వాత బ్యాగ్ కనిపించక పోవడంతో బాధితుడు భరత్ కుమార్ డయల్112కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే తిరుపతి పోలీసులు స్పందించి హోటల్ వద్ద విచారణ చేపట్టారు. గరుడాద్రి హోటల్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న శశి కష్టమర్లు మరిచిపోయిన బ్యాగ్‌ను గమనించి అందులో విలువైన బంగారు ఆభరణాలు ఉన్నాయని తెలుసుకుని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా అత్యంత భద్రంగా దాచిపెట్టి సంరక్షించినట్లు గుర్తించారు. పోలీసుల సమక్షంలో బ్యాగ్‌ను తెరిచి పరిశీలించగా అందులో ఉన్న సుమారు 300 గ్రాముల బంగారు ఆభరణాలు సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం ఆ బ్యాగ్‌ను బాధితుడు భరత్ కుమార్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం బాధితుడు భరత్ కుమార్ మాట్లాడుతూ తమ కుటుంబంలో జరిగిన వివాహానికి సంబంధించిన విలువైన బంగారు ఆభరణాలన్నీ ఆ బ్యాగ్‌లోనే ఉన్నాయని, బ్యాగ్ తిరిగి దొరకకపోతే కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని తెలిపారు. హోటల్ క్యాషియర్ శశి చూపిన నిజాయితీ, డయల్112కు సమాచారం అందిన వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న పోలీసుల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విలువైన ఆభరణాలు దొరికినా వాటిని యథావిధిగా యజమానికి అప్పగించడం గొప్ప మానవీయ విలువలకు నిదర్శనమని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పేర్కొన్నారు. శశి చూపిన బాధ్యత, నిబద్ధత, నిజాయితీ సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ప్రత్యేకంగా కొనియాడారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో శశిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, చంద్రగిరి డిఎస్పి ప్రసాద్,

### తిరుమలలో దుకాణంలో నెమలి



**తిరుమల, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం అడవిలో ఉన్న జంతువులు, పక్షులు, వన్యమృగాలు తరచూ జనావాసంలోకి వచ్చేస్తున్నాయి. గురువారం ఎస్ఎన్‌సి షెడ్‌పరిధిలోని 36వ నంబర్ దుకాణంలో నెమలి కనిపించింది దీంతో భక్తులు, స్థానికులు నెమలిని ఆసక్తిగా చూశారు. దుకాణంలోపలకు నెమలి రావడంతో గమనించిన యజమాని వెంటనే అటవీ శాఖకు, విజిలెన్స్‌కు తెలిపారు. అటవీశాఖ సిబ్బంది గమనించి ఆరోగ్యంగా ఉండటంతో నెమలిని అడవిలో వదలిపెట్టారు.

### నేటి నుండి తిరుపతిలో జాతీయ స్థాయి జానపద నృత్య మహోత్సవం



**తిరుపతి, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక సాంస్కృతిక నగరమైన తిరుపతిలో కళా వైభవానికి ప్రతీకగా నిలిచే రాయలసీమ రంగస్థలి శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్ 36వ జాతీయ శాస్త్రీయ-జానపద నృత్య పోటీలు నేటి నుండి 28వ తేదీ వరకు మూడు రోజులపాటు మహతి కళాక్షేత్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కార్యదర్శి కేఎన్ రాజా మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో శాస్త్రీయ, జానపద సంగీత-నృత్య పోటీలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ ఏడాది కూడా తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి సైతం కళాబృందాలు పాల్గొనడం ఈ ఉత్సవాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిరంతరాయంగా వివిధ కళారూపాల ప్రదర్శనలు, పోటీలు కొనసాగుతాయని తెలిపారు. శాస్త్రీయ నృత్యాల సౌందర్యం, జానపద కళల ఉత్సాహం, దేశం నలుమూలల నుంచి వచ్చే కళాకారుల ప్రతిభతో ఈ ఉత్సవాలు తిరుపతిలో సాంస్కృతిక పండుగ వాతావరణాన్ని సృష్టించనున్నాయని చెప్పారు. పోటీల చివరి రోజు ఆదివారం విజేతలకు ప్రతిభా పురస్కారాలు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళలను ప్రేమించే నగర ప్రజలు, యువత, విద్యార్థులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ జాతీయ స్థాయి శాస్త్రీయ-జానపద నృత్య పోటీలను ఆస్వాదించి కళాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో రాయలసీమ రంగస్థలి వ్యవస్థాపక కార్యదర్శి కే ఎన్ రాజా, ఛైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, గౌరవ కార్యదర్శి డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభన్, సభ్యులు పొన్నాల జేజిరెడ్డి, కొట్టే సుబ్రమణ్యం రెడ్డి, కుప్పిరెడ్డి రామకృష్ణారెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



### మనోజ్ కుమార్ గ్రంధి 60వ జయంతిని పురస్కరించుకొని..

# వైభవ్ జ్యూయలర్స్ సామాజిక సేవా కార్యక్రమాలు

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

మనోజ్ వైభవ్ జెమ్స్ అండ్ జ్యూయలర్స్ లిమిటెడ్ (వైభవ్ జ్యూయలర్స్) వ్యవస్థాపక అధ్యక్షులు మనోజ్ కుమార్ గ్రంధి 60వ జయంతిని పురస్కరించుకుని, ఆయన జ్ఞాపకార్థం సంస్థ గురువారం పలు సంక్షేమ, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించింది. సామాజిక సేవలో భాగంగా ఎ.ఎస్. రాజా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మందికి పైగా ఉద్యోగులు రక్తదానం చేశారు. అలాగే మ్యాక్సి విజన్ ఐ హాస్పిటల్ 8వ పేజీలో

# రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ మర్యాదపూర్వకంగా కలిసిన విజయ్



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త:

నూతన రాజ్యసభ సభ్యుడి గా చింతకాయల విజయ్ పార్లమెంట్ భవనంలో లాంఛ నంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన నేరుగా రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఛాంబర్‌కు వెళ్లి ఆయనను మర్యాద పూర్వకం గా కలిశారు. పెద్దల సభకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకుని, తొలిసారి ఎంపీగా బాధ్యతలు చేపట్టిన చింతకాయల విజయ్‌కు ఈ సందర్భంగా చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేకంగా అభినందించారు.

# రాజ్యసభ సభ్యుడిగా చింతకాయల విజయ్ ప్రమాణ స్వీకారం



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త:

పార్లమెంట్ భవనంలో గురువారం రాజ్యసభ సభ్యుడిగా చింతకాయల విజయ్ లాంఛనంగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ సమక్షంలో ఆయన ప్రమాణం చేసి, అధికారికంగా తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. రాష్ట్రానికి చెందిన యువ నాయకుడు ప్రతిష్టాత్మక పెద్దల సభలో అడుగుపెట్టడం పట్ల పార్టీ శ్రేణులు, ఆయన అభిమానుల్లో పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో, ప్రజా సమస్యలను జాతీయ స్థాయిలో ప్రస్తావించడంలో పార్లమెంట్ వేదికగా ఆయన తన గళాన్ని బలంగా వినిపిస్తారని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ రాజ్యసభ ఎంపీగా బాధ్యతలు చేపట్టడంతో ఆయనకు పలువురు రాజకీయ ప్రముఖులు, కార్యకర్తలు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



# పేదల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోంది : ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం-ప్రభాతవార్త

పేద ప్రజల వైద్య అవసరాలను తీర్చడంతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం నిరంతరాయంగా కొనసాగిస్తోందని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ పేర్కొన్నారు. విశాఖపట్నంలోని లాసన్స్ బే కాలనీలో గల తన కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి వెంకట అప్పారావుకు రూ.46,225, వాకాడ వెంకటేశ్వరరావుకు రూ.70,918, జెర్రు అప్పలరెడ్డికి రూ.41,500, నీలి వెంకటలక్ష్మికి రూ.45,565 చొప్పున 8వ పేజీలో

# 'అభినవ అల్లూరి' పీవీ చలపతిరావు సేవలు చిరస్మరణీయం



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ నిర్మాణానికి బలమైన పునాది వేసిన ప్రముఖ సిద్ధాంత యోధుడు, మాజీ ఎమ్మెల్సీ, స్వర్గీయ పీవీ చలపతిరావు జయంతి సందర్భంగా ఆయన సేవలను రాజకీయ, సామాజిక వర్గాలు స్మరించుకున్నాయి. వ్యక్తిగత ప్రయోజనాల కంటే జాతి, సమాజ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తూ జీవితాంతం ప్రజాసేవకు అంకితమైన ఆయనను విశాఖ ప్రజలు ప్రేమతో "అభినవ అల్లూరి"గా గౌరవించారు. 1935 జూన్ 26న అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం కొత్తపల్లి గ్రామంలో జన్మించిన చలపతిరావు, విద్యార్థి దశ నుంచే జాతీయవాద భావజాలంతో ప్రజా జీవితంలో ప్రవేశించారు. ఆర్‌ఎస్‌ఎస్, జనసంఘ్, అనంతరం బీజేపీ సంస్థాగత బలోపేతంలో కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ ఉద్యోగం, న్యాయవాద వృత్తిని సైతం త్యజించి పూర్తి స్థాయి రాజకీయ, సామాజిక సేవకు అంకితమయ్యారు. విశాఖ ఉక్కు ఉద్యమం, ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం, ఎమర్జెన్సీ వ్యతిరేక 8వ పేజీలో

### మత్స్యకార గ్రామాల్లోనూ నగర స్థాయి

# మౌలిక సదుపాయాలే మా లక్ష్యం..

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో రూ.69.65 లక్షలతో నాలుగు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



### మత్తు రహిత సమాజమే మన లక్ష్యం..

# చెడు వ్యసనాలకు యువత దూరం కావాలి

మాదకద్రవ్యాలపై సమిష్టిగా పోరాడుదాం.. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



8లో

### దేశ నిర్మాణంలో యువత, సోషల్ మీడియా కార్యకర్తలు

# కీలక పాత్ర పోషించాలి: ఎంపీ శ్రీభరత్

బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని తొలిసారిగా సందర్శించిన ఎంపీకి ఘన స్వాగతం



8లో



### పెళ్లయిన 40 రోజులకే 8లో

# యువతి ఆత్మహత్య

# విశాఖ ఎన్‌ఏడీ ఫ్లైఓవర్‌పై భారీ కంటెయినర్ బోల్తా



8లో

### బ్రాండిక్స్ సంస్థలో 8,853 మంది విద్యార్థులకు

# 'జూనియర్ స్కాలర్‌షిప్' కిట్ల పంపిణీ

ఉద్యోగుల పిల్లల విద్యాభివృద్ధికి బ్రాండిక్స్ ఇండియా సాయహస్తం

-కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ భారతీయ భాగస్వామి దొరస్వామి




8లో

### విశాఖ కెజీహెచ్‌లో

# రోబోటిక్ మోకీలు మార్పిడి సర్జరీలు

ప్రభుత్వ రంగంలో దేశంలోనే ప్రప్రథమం -ఆరోగ్యశ్రీలో ప్రయోగాత్మకంగా అందుబాటు

-మిస్సో రోబోటిక్ కంపెనీతో తాత్కాలిక ఒప్పందం -దాతలు ముందుకు వస్తే సర్జరీలు

కొనసాగింపు : కెజీహెచ్ ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి డాక్టర్ టి.భవానీ ప్రసాద్



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

ఆంధ్రా వైద్య కళాశాల అనుబంధ కింగ్ జార్జి ఆసుపత్రి (కెజీహెచ్) ఆర్థోపెడిక్స్ వైద్య విభాగం రెండు మోకిళ్ళు అరిగిపోయి నడవలేని స్థితిలో ఉన్న నిరు పేద రోగులకు ఉచితంగా ఆధునాతన రోబోటిక్ పూర్తి మోకీలు మార్పిడి శస్త్ర చికిత్సలను అందు బాటులోకి తెచ్చింది. ఈ మేరకు కెజీహెచ్ ఎముకలు (ఆర్థో) శస్త్ర చికిత్స విభాగాధిపతి డాక్టర్ టి.భవానీ ప్రసాద్, ఆసుపత్రి డిప్యూటీ సూపరిం టెండెంట్ డాక్టర్ చంద్ర శేఖర్ నాయుడులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని ప్రభుత్వ వైద్యరంగంలోని భోదనాసుపాత్రుల్లో దేశంలోనే ప్రప్రథమంగా కెజీహెచ్‌లో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పూర్తి మోకీలు మార్పిడి ఆపరేషన్‌లను రోబోటిక్ విధానంలో చేయడానికి శ్రీకారం చుట్టి నట్టు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం వారు ఇటీవల రోబోటిక్ సర్జరీ యంత్ర పరికరాలు తయారు చేసే' మిస్సో ' అనే కంపెనీతో తాత్కాలిక ఒప్పదం కుదుర్చుకొని ప్రయోగాత్మకంగా కొద్ది రోజులు పాటు కంపెనీ సరఫరా చేసిన రోబోటిక్ యంత్ర పరికరం సహాయంతో పూర్తి మొకీలు మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. వారం రోజుల క్రితం నుండి ప్రారంభించి ఇప్పటివరకు ఐదుగురు నిరు పేద రోగులకు అదునాతన రోబోటిక్ టోటల్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించినట్టు తెలిపారు. నావిగేషన్ పద్ధతి ద్వారా చేసిన మోకీలు మార్పిడి సర్జరీ కంటే రోబోటిక్ విధానంలో వందశాతం కచ్చితత్వం సాధ్యమవుతుందని వారు చెప్పారు. కేవలం కార్పొరేట్ ఆసుపత్రులులో సంపన్న వర్గాల వారు మాత్రమే చేయించుకొనే అదునాతన రోబోటిక్ పూర్తి మోకీలు మార్పిడి సర్జరీలను చొరవ తీసుకొని దేశంలోనే తొలిసారిగా విశాఖ కెజీహెచ్ ప్రభుత్వ భోధనా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఆర్థికంగా వెనుక బడిన రోగులకు ఉచితంగా నిర్వహిస్తున్న ఆర్థో పేడిక్స్ విభాగాధిపతి డాక్టర్ భవానీ ప్రసాద్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, ఆర్థోపేడిక్స్ సెకండ్ యూనిట్ చీఫ్ డా.చంద్రశేఖర్ నాయుడులను కెజీహెచ్ సూపరింటెండెంట్ డా.ఐ.వాణి జిల్లా జాయింట్ కలెక్టర్ జీ.విద్యాధరి ఈసందర్భంగా అభినందించారు. రెండు మోకీలు బాగా ఆరిపోయి మంచానికి పరి మితంఅయిన ఆర్థికంగా వెనుక బడిన పేద రోగులకు మేలు చేసేందుకు ఆసుపత్రి ఆర్థోపెడిక్స్ విభాగం వైద్యులు వేసిన ముందడుగు కెజీహెచ్ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుదని పేర్కొన్నారు. రోబోటిక్ సర్జరీలను శాశ్వతప్రతిపదికన ఆసుపత్రిలో నిర్వహించేందుకు రోబోటిక్ యంత్ర పరికరాలను సమాకూర్చే దాతలు ముందుకు రావాలని కెజీహెచ్ ఎముకలు వైద్య విభాగం అధిపతి డాక్టర్ టి. భవానీ ప్రసాద్ ఈసందర్భంగా కోరారు.

### కార్డెలియా క్రూయిజ్ రాకతో..

# విశాఖకు గ్లోబల్ టూరిజం బూస్ట్




(ప్రభాతవార్త-విశాఖపట్నం)

దేశంలో ప్రముఖ క్రూయిజ్ సంస్థ అయిన కార్డెలియా క్రూయిజెస్ 2026లో మరోసారి విశాఖపట్నాన్ని తన క్రూయిజ్ మార్గాల్లో చేర్చడం నగర పర్యాటక రంగానికి అత్యంత శుభపరిణామంగా మారింది. సముద్ర పర్యాటక రంగంలో వేగంగా ఎదుగుతున్న విశాఖపట్నం, ఈ నిర్ణయంతో దేశంలోని ప్రముఖ క్రూయిజ్ టూరిజం కేంద్రంగా మరింత బలపడనుంది. చెన్నై-విశాఖపట్నం-పుదుచ్చేరి మార్గాల్లో 2,3,5 రాత్రుల క్రూయిజ్ ప్యాకేజీలను కార్డెలియా సంస్థ ప్రకటించడం ద్వారా వేలాది మంది పర్యాటకులు విశాఖను సందర్శించే అవకాశం ఏర్పడింది. విశాఖలోని ఆర్‌కే బీచ్, కైలాసగిరి, రుషికొండ, యారాడ, సింహాచలం, బొర్రా గుహలు, అరకు వంటి పర్యాటక ప్రదేశాలకు దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు లభించనుంది. క్రూయిజ్ టూరిజం విస్తరణతో హోటళ్లు, రెస్టారెంట్లు, ట్రావెల్ ఏజెన్సీలు, టాక్సీ సేవలు, హస్తకళల వ్యాపారాలు, షాపింగ్ కేంద్రాలు, వినోద రంగం వంటి అనుబంధ రంగాలకు భారీ ప్రోత్సాహం లభించనుంది.

**యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు..**

పర్యాటకుల రాక పెరగడంతో స్థానిక యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు 8వ పేజీలో

**పర్యాటక రంగానికి కొత్త ఊపు.. -జీఎస్టీ రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీ ఆదాయం**

# ఓటరు నమోదు దరఖాస్తుల పంపిణీ



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు ఓటరు నమోదు దరఖాస్తులను రాజకీయ పార్టీల సమక్షంలో సంబంధిత సచివాలయ సిబ్బంది అర్హత కలిగిన వారు నమోదు చేసుకోవాలని ప్రతి ఇంటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చిన్ని కృష్ణ, ఎలక్షన్ డిటి వీర వాణి ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారి (బిఎల్ఓ) గణేష్ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఎ)లు కర్రీ వెంకట సత్యనారాయణ (కె.వి), కొప్పిశెట్టి వీరబాబు (టిడిపి), అల్లాడ కొండబాబు (వైసిపి) పాల్గొంటున్నారు.

## ఆటోను లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో పలువురి విద్యార్థులకు గాయాలు

### అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు -తప్పిన పెద్ద ప్రమాదం

కసింకోట, జూన్ 25, ప్రభాతవార్త:



కసింకోట మండలంలో బయ్యవరం వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. కసింకోట ఎస్సై బి సతీష్ కుమార్ అందించిన వివరాల ప్రకారం కసింకోటలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విస్సన్నపేట గ్రామానికి చెందిన విద్యార్థులు సాయంత్రం పాఠశాలను ముగిసిన తర్వాత రోజులాగే యథావిధిగా ఆటోలో వస్తుండగా బయ్యవరం జంక్షన్‌లో ఆటో యూటర్న్ తీసుకుంటుండగా వెనుకనుండి ఏపీ 16 టీహెచ్ 99 09 అను నెంబర్ గల లారీ బలంగా ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు విద్యార్థులకు గాయాలైనట్లు తెలిపారు. కసింకోట సిఐ అల్లు స్వామినాయుడు ఆదేశాల మేరకు విద్యార్థులను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ విద్యార్థులకు వైద్యులు వైద్య అందిస్తున్నారు. విస్సన్నపేట గ్రామానికి చెందిన పల్లెల నాగేశ్వరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. ఈ ఘటనలో ప్రాణాపాయం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## మత్స్యకార గ్రామాల్లోనూ నగర స్థాయి ..

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

విశాఖపట్నం నగర ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలను మత్స్యకార గ్రామాల ప్రజలకు సైతం అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ పేర్కొన్నారు. గురువారం జీవీఎంసీ దక్షిణ జోన్ పరిధిలోని 37వ వార్డులో సుమారు రూ.69.65 లక్షల వ్యయంతో చేపట్టనున్న నాలుగు అభివృద్ధి పనులకు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో కలిసి ఎంపీ శ్రీభరత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెందుర్తిపేట, వెంగలరావుపేట, రెల్లివీధి ప్రాంతాల్లో అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులతో పాటు కొత్త అగ్రహారం ప్రవేశ ద్వారం (ఎంట్రన్స్ ఆర్చ్) నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. అలాగే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఇప్పటికే 13 ప్రవేశ ద్వారాల నిర్మాణాన్ని పూర్తి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందేలా, ముఖ్యంగా మత్స్యకార గ్రామాల్లో కూడా నగర స్థాయి సౌకర్యాలు అందేలా కృషి జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా బిటుమిన్ (తారు) కొరత ఏర్పడిందని, దీంతో బిటుమిన్ రోడ్ల నిర్మాణంలో కొంత జాప్యం జరిగే అవకాశం ఉందని ఎంపీ శ్రీభరత్ వివరించారు. అయితే ఈ ప్రాంతాల్లో ప్రధానంగా సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ పనులే చేపడుతున్నందున అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పెద్దగా ప్రభావం ఉండదని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎంపీ శ్రీభరత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖ ఎన్ఏడీ ఫ్లైఓవర్‌పై భారీ కంటెయినర్ బోల్తా

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

విశాఖ ఎన్ఏడీ ఫ్లైఓవర్‌పై పెను ప్రమాదం తప్పింది. గాజువాక నుంచి నగరం వైపునకు వెళ్తోన్న భారీ కంటైనర్ ఒక్కసారిగా బోల్తాపడింది. ఎన్ఏడీ కొత్త రోడ్డు ఫ్లైఓవర్ (బ్రిడ్జ్ రోటరీ పైభాగంలో మలుపు తిరిగే క్రమంలో అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. నిత్యం రద్దీగా ఉండే ఫ్లైఓవర్‌పై ప్రమాద సమయంలో జనసంచారం లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. క్రేన్ సాయంతో బోల్తాపడిన భారీ కంటెయినర్‌ను తొలగించారు.

## 30న రాష్ట్రపతి ముర్ము నగరానికి రాక

### రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, సీపీ

విశాఖపట్నం, జూన్ 25 ప్రభాతవార్త



ఈ నెల 30వ తేదీన విశాఖపట్నంలో జరగనున్న భారత రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ గురువారం సాయంత్రం నోవాటెల్ హోటల్‌లో పరిశీలించారు. విజయనగరంలో ఉన్న సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవ కార్యక్రమం జరగనున్న నోవాటెల్‌లోని వీ-కన్వెన్షన్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్, సీపీ కార్యక్రమ నిర్వహణ, ప్రోటోకాల్, భద్రత, వాహనాల పార్కింగ్, అతిథుల కూర్చునే ఏర్పాట్లు, అత్యవసర సేవలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రపతి భద్రత, ప్రోటోకాల్ నిబంధనలకు అనుగుణంగా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రీన్ రూమ్ ల ఏర్పాటు, అతిథులు ఉండేందుకు ప్రత్యేక వసతి, గవర్నర్, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి కార్యక్రమంలో భాగస్వామ్యం కానున్న నేపథ్యంలో సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏర్పాట్ల పరిశీలనలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మిత్రా, ఇతర ఆచార్యులు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాథుర్, డిప్యూటీ కలెక్టర్లు బీవీ రమణ, మధుసూదనరావు, టీటీడీసీ ఉతామాధురి, మణికంఠ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్రపతి పర్యటన షెడ్యూల్...

భారత రాష్ట్రపతి జూన్ 30వ తేదీన ఉదయం న్యూఢిల్లీ నుంచి భారత వైమానిక దళ ప్రత్యేక విమానంలో బయలుదేరి మధ్యాహ్నానికి విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. అనంతరం నేరుగా నోవాటెల్ లోని వీ-కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే స్నాతకోత్సవ వేడుక వద్దకు చేరుకుంటారు. ఇక్కడ సాయంత్రం 3.00 నుండి 4.00 గంటల వరకు జరిగే సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం ఆమె ఐఎన్ఎస్ డేగాకు, అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో బెంగళూరుకు బయలుదేరుతారు. రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు,కేంద్ర గిరిజన శాఖా మంత్రి, ఇతర రాష్ట్ర మంత్రులు కార్యక్రమంలో భాగస్వామ్యం కానున్నారు.

## గాజువాకలో టీమ్ ఇండియా క్రికెటర్ నితీశ్ రెడ్డి సందడి..

### నానమ్మకు బంగారు గాజుల కానుక

గాజువాక,జూన్ 25,ప్రభాతవార్త



టీమ్ ఇండియా యువ ఆల్రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి గురువారం తన సొంతూరైన గాజువాకలో సందడి చేశారు. సుదీర్ఘ విరామం తర్వాత ఆయన రాకతో స్థానిక కాలనీల్లో పండగ వాతావరణం నెలకొంది. అభిమానులు, స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నితీశ్ రెడ్డి తన నానమ్మపై ఉన్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు. తాను దేశం తరఫున క్రికెట్ ఆడాలని ఆమె ఎంతో కాలంగా కలలు కనేదని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాజాగా తన నానమ్మకు ప్రత్యేకంగా బంగారు గాజులు చేయించి, స్వయంగా ఆమె చేతులకు తొడిగి ఆశీస్సులు తీసుకున్నారు.

### జింబాబ్వే సిరీస్‌తో పునరాగమనం!

ఇటీవల గాయం కారణంగా ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీస్‌లకు దూరమవ్వడంపై నితీశ్ రెడ్డి స్పందించారు. ప్రస్తుతం తాను గాయం నుంచి కోలుకుంటున్నట్లు తెలిపారు. పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి మరో 4 నుంచి 5 వారాల సమయం పడుతుందని పేర్కొన్నారు. ఆ తర్వాత ప్రారంభమయ్యే జింబాబ్వే సిరీస్ నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని, తిరిగి మైదానంలోకి దిగేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## మనోజ్ కుమార్ గ్రంధి 60వ జయంతిని పురస్కరించుకొని..

7వ పేజీ తరువాయి ..

నిర్వహించిన ఐ-క్యాంప్‌లో 120 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు. మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ మరియు శ్రేయ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో 63 మందికి పైగా మహిళా సిబ్బందికి ఆరోగ్య స్క్రీనింగ్ నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన డా. శశికిరణ్ శిబిరాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ మనోజ్ కుమార్ గ్రంధి కేవలం ఒక వ్యాపార సంస్థను నిర్మించిన నాయకుడు మాత్రమే కాకుండా, విలువలు, విశ్వాసం, నాణ్యతకు ప్రతీకగా నిలిచిన ఒక సంస్కృతిని నిర్మించారని అన్నారు. సాధారణ అవకాశాల్లో అసాధారణ భవిష్యత్తును చూడగలిగిన ఆయన దూరదృష్టి అనేక మంది వ్యాపారులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వైభవ్ జ్యూయలర్స్ అత్యున్నత నాణ్యత గల ఆభరణాలు, మెరుగైన కస్టమర్ సేవలు, ఉద్యోగుల స్నేహపూర్వక వ్యవహారశైలి ద్వారా వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకుందని ఆయన కొనియాడారు. తమ అధినేత జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని అన్నారు. సంస్థ ఛైర్‌పర్సన్ భారత మల్లికా రత్న కుమారి గ్రంధి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింధూరి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్‌తో పాటు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా..

7వ పేజీ తరువాయి ..

మొత్తం రూ.2,04,208 విలువైన చెక్కులను ఎంపీ శ్రీభరత్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఊరటనిస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అవసరమైన వారికి సకాలంలో ఆర్థిక సహాయం అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఎంపీ శ్రీభరత్, ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని లబ్ధిదారులకు ఆకాంక్షించారు.

## 'అభినవ అల్లూరి' పీవీ చలపతిరావు సేవలు చిరస్మరణీయం

7వ పేజీ తరువాయి ..

పోరాటం, రామ్ రథయాత్ర వంటి పలు చారిత్రక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని ప్రజా హక్కుల కోసం పోరాడారు. ఎమర్జెన్సీ కాలంలో దాదాపు 19 నెలలు అజ్ఞాతంలో ఉంటూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేసిన పోరాటం ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనంగా నిలిచింది. రెండుసార్లు ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆయన, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ రెండో రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీ విస్తరణకు విశేష కృషి చేశారు. విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంత కార్మికుల సమస్యల పరిష్కారంలోనూ కీలక పాత్ర పోషించి, బీహెచ్‌పీవీ కార్మికుల హక్కుల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి, లాల్‌కృష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషి వంటి జాతీయ నాయకులతో కలిసి పనిచేసిన ఆయన, పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడంలో విశేష కృషి చేశారు. త్యాగం, క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధత, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన పీవీ చలపతిరావు పేరు ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పలువురు బీజేపీ నాయకులు కొనియాడారు. ఆయన చూపిన సిద్ధాంత మార్గంలోనే కుమారుడు పీవీఎన్ మాధవ్ ప్రస్తుతం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పార్టీని ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా సిద్ధాంతం కోసం రాజకీయాలు చేసిన అరుదైన నాయకుడిగా పీవీ చలపతిరావు నేటికీ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని నాయకులు నివాళులర్పించారు.

## బ్రాండిక్స్ సంస్థలో 8,853 మంది విద్యార్థులకు..

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త;

బ్రాండిక్స్ సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రతి ఏటా అందించే 'జూనియర్ స్కాలర్‌షిప్' విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి పి. దొరస్వామి ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులకు విద్యాసామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ, సమాజ పురోగతికి అక్షర శక్తే మూలమని స్పష్టం చేశారు. పేదరికం కారణంగా ఏ ఒక్క చిన్నారి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో, బ్రాండిక్స్ ఇండియా సంస్థ ప్రతి ఏటా తన ఉద్యోగుల పిల్లలకు ఈ విద్యా సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది మహిళా ఉద్యోగుల పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే ఈ విద్యా పథకాల ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

### 8,853 మంది విద్యార్థులకు లబ్ధి

కార్యక్రమంలో భాగంగా దొరస్వామి చేతుల మీదుగా, పలువురు ప్రతినిధుల సమక్షంలో చిన్నారులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, వాటర్ బాటిళ్లు, కంపాస్ బాక్సులు తదితర విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా బ్రాండిక్స్ పరిధిలోని అన్ని యూనిట్లలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు, మొత్తం 8,853 మందికి ఈ 'జూనియర్ స్కాలర్‌షిప్' స్కూల్ కిట్లను ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన వివరించారు.

### ఉన్నత చదువులకు, ఆరోగ్యానికి పెద్దపీట

ఉద్యోగుల పిల్లల విద్యాభివృద్ధి కోసం జూనియర్ స్కాలర్‌షిప్‌లతో పాటు, ఉన్నత చదువులు (ఇంటర్, డిగ్రీ/ప్రొఫెషనల్ కోర్సులు) చదివే విద్యార్థుల కోసం 'సీనియర్ స్కాలర్‌షిప్‌లను' కూడా అందిస్తున్నట్లు దొరస్వామి వెల్లడించారు. విద్యతో పాటు ఉద్యోగుల, పరిసర గ్రామీణ ప్రజల ఆరోగ్యం పట్ల కూడా సంస్థ ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని.. అందుకోసం ఉచిత కంటి పరీక్షలు, వైద్య శిబిరాలను నిర్వహిస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈ విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమంలో బ్రాండిక్స్ సంస్థకు చెందిన మహిళా ఉద్యోగులు, ఉన్నతాధికారులు మరియు పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజమే మన లక్ష్యం..

ఎలమంచిలి, జూన్ 25, ప్రభాతవార్త

నవభారత నిర్మాణంలో భాగంగా మత్తు పదార్థాల రహిత సమాజాన్ని స్థాపించడమే మన అందరి ప్రథమ కర్తవ్యమని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా గురువారం పట్టణంలోని భాష్యం పాఠశాల వేదికగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జూన్ 26న రానున్న 'అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం'ను పురస్కరించుకుని జూన్ 17 నుంచి పది రోజుల పాటు జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్ సప్తాహ్' పేరిట ప్రత్యేక వారోత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, వీధి నాటకాలు, మాస్ ప్లెడ్జ్ డ్రైవ్‌లు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకువస్తున్నామని, ప్రతి పౌరుడూ ఒక 'నషా ముక్తి మిత్ర'గా మారి సమసమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి హాజరైన పరవాడ సబ్ డివిజన్ ఇన్‌ఛార్జ్ డీఎస్పీ బి. మోహనరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పరవాడ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, యువత గుమిగూడే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో నిరంతర తనిఖీలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడానికి సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. కేవలం కఠిన చర్యలకే పరిమితం కాకుండా, పంచాయతీలు, మహిళా సంరక్షణ కార్యకర్తల సమన్వయంతో క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయాలు జరిగితే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలా ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం సీఐ ధనుంజయరావు ఆధ్వర్యంలో 'జీవితంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాం, దేశ నిర్మాణంలో భాగస్వాముల మవుతాం' అంటూ విద్యార్థులచే సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ. శ్రీనివాసులు, ఎన్‌డీపీఎస్ సీఐ పిల్లా రమేష్, స్థానిక ఎస్సైలు సావిత్రి, ఉపేంద్ర, రామకృష్ణ, ప్రసాదరావులతో పాటు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, ఐసీడీఎస్ సిబ్బంది, భాష్యం పాఠశాల యాజమాన్యం ,వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా సాగుతున్న ఈ ప్రత్యేక వారోత్సవాలు జూన్ 26వ తేదీ బుధవారం జరిగే ముగింపు వేడుకలతో ముగియనున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## దేశ నిర్మాణంలో యువత, సోషల్ మీడియా కార్యకర్తలు..

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ గురువారం తొలిసారిగా విశాఖలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్, పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు పరశురామరాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1975 జూన్ 25 న విధించిన ఎమర్జెన్సీ విధించిన రోజును "ప్రజాస్వామ్య హత్యా దినం" పేరుతో నిర్వహించిన సమావేశంలో ఎంపీ శ్రీభరత్ మాట్లాడారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని అన్నారు. ప్రజల హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలను అణచివేసిన ఆ కాలాన్ని దేశం ఎప్పటికీ మరువకూడదన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచంలో అగ్రగామి దేశంగా ఎదగాలంటే అభివృద్ధి, సాంకేతికత, పారిశ్రామికీకరణ అంశాలపై సమాజంలో సానుకూల దృక్పథం అవసరమని అన్నారు. దేశం కృత్రిమ మేధస్సు, డేటా సెంటర్లు, ఆధునిక పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో ప్రపంచానికి నాయకత్వం వహించాలంటే అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు సమాచార వక్రీకరణ అని పేర్కొన్నారు. సోషల్ మీడియా యుగంలో అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారాలు వేగంగా వ్యాపిస్తున్నాయని, వాటిని ఎదుర్కొనేందుకు వాస్తవాలను ప్రజలకు చేరవేయడం అత్యంత అవసరమని చెప్పారు. యువత, పార్టీ కార్యకర్తలు డిజిటల్ వేదికలను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు సరైన సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. సాంప్రదాయ మీడియాతో పాటు సోషల్ మీడియా ప్రభావం విపరీతంగా పెరిగిందని, రాజకీయాలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై పార్టీ కార్యకర్తలు మరింత చురుకుగా స్పందించాలని సూచించారు. దేశ ప్రయోజనాలు, జాతీయ సమైక్యత, అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా యోధుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో భారతదేశం మరింత బలమైన దేశంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ ప్రయోజనాలను ముందుంచుకుని సమష్టిగా పనిచేస్తేనే భారతదేశం ప్రపంచ శక్తిగా అవతరిస్తుందని చెప్పారు. దేశ సమైక్యత, అభివృద్ధి, సాంకేతిక పురోగతి, ప్రజాస్వామ్య పరిరక్షణ అనే నాలుగు అంశాల చుట్టూనే భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు కొనసాగుతున్నాయని, ప్రతి కార్యకర్త ఆ దిశగా కృషి చేయాలని ఎంపీ శ్రీభరత్ పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ విధించిన సమయంలో విశాఖ ప్రాంతంలో జరిగిన పోరాటాల స్ఫూర్తిని వివరించారు.. దేశ ప్రయోజనాలను దెబ్బతీసే చర్యలను విశాఖపట్నం ఎప్పటికీ ఉపేక్షించదని అదే స్ఫూర్తితో భవిష్యత్తును కూడా నిర్మించుకోవాల్సిన అవసరం కూటమి ప్రభుత్వానికి ఒక బాధ్యతని వివరించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెళ్లయిన 40 రోజులకే..

విశాఖపట్నం, ప్రభాతవార్త

కాళ్ల పారాణీ ఆరక ముందే ఒక నవ వధువు బలవన్మరణానికి పాల్పడింది. విశాఖలోని పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. ఆర్‌హెచ్ కాలనీలో యాండ్రపు కృష్ణవేణి (25), యాండ్రపు మురళీ నివాసముంటున్నారు. విజయనగరం జిల్లా మెంటాడ ప్రాంతానికి చెందిన సమీప బంధువు మురళీని గత మే 18న కృష్ణవేణి వివాహం చేసుకుంది. ఇది జరిగి సరిగ్గా 40రోజుల తర్వాత ఆమె ఉరి పోసుకోవడం స్థానికంగా విషాదం నెలకొంది. మురళీ ఒక కంపెనీలో పని చేస్తుండగా, కృష్ణవేణి మాత్రం గోపాలపట్నం ప్రాంతంలోని దుకాణంలో పనికి కుదిరింది. కొత్తగా పెళ్లయిన వీరిద్దరూ 20 రోజులుగా పీఎంపాలెంలో అద్దింట్లో ఉంటున్నారు. బుధవారం ఉదయం డ్యూటీకి వెళ్లిన మురళీ రాత్రి సమయానికి ఇంటికొచ్చాడు. అయితే అప్పటికే కృష్ణవేణి ఉరి వేసుకుని విగత జీవిగా కనిపించింది. దీంతో మురళీ పోలీసులకు సమాచారమిచ్చాడు. సమాచారం తెలుసుకున్న నార్త్ ఏసీపీ ఎస్. అప్పలరాజు, సీఐ బాలకృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని వివరాల్ని సేకరించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కృష్ణవేణి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, ప్రస్తుతం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టామని సీఐ బాలకృష్ణ పేర్కొన్నారు.

## కార్డెలియా క్రూయిజ్ రాకతో..

7వ పేజీ తరువాయి ..



కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా క్రూయిజ్ ప్రయాణాలు, హోటల్ బుకింగ్‌లు, ఆహార సేవలు, స్థానిక రవాణా, షాపింగ్, వినోద కార్యక్రమాల ద్వారా జరిగే ఆర్థిక లావాదేవీలపై జీఎస్టీ రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీ స్థాయిలో ఆదాయం సమకూరనుంది. పర్యాటక రంగం విస్తరించిన కొద్దీ ప్రభుత్వ ఆదాయ వనరులు పెరగడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. కార్డెలియా క్రూయిజెస్ సీఈఓ జుర్గెన్ బైలమ్ సైతం విశాఖపట్నం భారత క్రూయిజ్ నెట్‌వర్క్‌లో కీలక కేంద్రంగా ఎదుగుతోందని పేర్కొనడం విశాఖకు లభిస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. కేవలం పర్యాటక గమ్యస్థానంగానే కాకుండా, క్రూయిజ్ ప్రయాణాల ప్రారంభ కేంద్రంగా కూడా విశాఖ రూపుదిద్దుకుంటోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం, విశాఖ పోర్టు అథారిటీ, పర్యాటక శాఖలు సముద్ర పర్యాటక అభివృద్ధికి చేపడుతున్న చర్యలకు కార్డెలియా క్రూయిజ్ సేవలు మరింత బలాన్నిస్తున్నాయి.

### సముద్ర పర్యాటక హబ్‌గా అవతరించనున్న విశాఖ..

భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ క్రూయిజ్ సంస్థలు విశాఖను తమ ప్రయాణ మార్గాల్లో చేర్చే అవకాశాలు కూడా మెరుగుపడుతున్నాయి. క్రూయిజ్ టూరిజం విస్తరణతో విశాఖపట్నం దేశంలోని ప్రముఖ సముద్ర పర్యాటక హబ్‌గా అవతరించడమే కాకుండా, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు గణనీయమైన జీఎస్టీ ఆదాయం అందించే ఆర్థిక కేంద్రంగా కూడా ఎదగబోతోందని పర్యాటక రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.


**VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, AKKILAM LAXMI W/O AKKILAM TRINADHA RAO previously called AKKILAM LAKSHMI R/O 1-65/A, TARAKARAM NAGAR, PILLAKOMATIPALEM, PM PALEM, VISAKHAPATNAM, now changed my name from AKKILAM LAKSHMI to AKKILAM LAXMI. Henceforth I will be called as **AKKILAM LAXMI** for all purposes. (Ro.No.12119)

★ I, MUDDADA ARYA S/O MUDDADA MOHAN RAO, previously called MUDDADA CHALAPTHIRAO R/O 55-4-76/4/2/ERS, KRISHNA COLLEGE ROAD, SEETHAMMADHARA, HB COLONY, VISAKHAPATNAM, now changed my name from MUDDADA CHALAPTHIRAO to MUDDADA ARYA. Henceforth I will be called as **MUDDADA ARYA** for all purposes. (Ro.No.12122)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


**దావా సమన్లు**

అండర్ ఆర్డర్ 5 రూల్ 1&5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం 1976/2024
ఓ.యస్. నెం.498/2024

చామల జ్యోత్స్నకది వాది బీయింగ్ మైనర్ రెప్.బై ఇట్స్ నేచురల్ మదర్ గార్డియన్ నేక్స్ట్ చామల వీరవేరి @వీరవేణి రెడ్డి- వాది

Vs

చామల శ్రీనివాసులు @ శ్రీనివాసులురెడ్డి మరియు 4 ఇతరులు- ప్రతివాదులు

టు,
మూడవ ప్రతివాది
అడ్రసు,
బుజ్జనూరి విజయమ్మ వైఫ్ ఆఫ్ రమణారెడ్డి
శ్రీరాం పిక్చర్ ప్యాలెస్ దగ్గర,
డే అండ్ నైట్ హాస్పిటల్‌రోడ్డు, ద్వారకా నగర్
విశాఖపట్నం జిల్లా AP. 530016

పై నెంబరుగల వాది దావా భూమి కోరని మీాపైన దావా దాఖలు చేసియున్నారు. కనుక మీాకు ఆక్షేపణలున్నచో తే.10-07-26 దిన పగలు 10.00 గంటలకు మీారు స్వయంగా గాని లేదా ప్లీడర్ ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకునేది, లేనిచో మిమ్ములను ఎక్స్‌పార్టిగా తీర్మానించబడునని తెలుసుకునేది.

" By Order of the Court"

వాయిదా తేది 10-07-2026

కనిగిరి
తేది : 26.06.2026

శీలం మాలకొండారెడ్డి
వాది తరపు న్యాయవాది
కనిగిరి, మార్కాపురం జిల్లా
సెల్. 9440568714

**LIC HFL LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్‌ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ : 0891-2746480.

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన)

(I) ఋణగ్రహీతల పేర్లు : 1) శ్రీ అవాల అనంతరావు (ప్రైమరీ దరఖాస్తుదారు), ఫ్లాట్ నెం. 301, మూడవ అంతస్తు, డి నెం.24-107-52, ఆదిత్య ఎన్‌క్లేవ్, గొంతినవానిపాలెం, కణితి రోడ్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026. మరొక చిరునామా: ఫ్లాట్ నెం.813, 7వ అంతస్తు, బ్లాక్ B, MVV MK పార్క్, ఫకీర్‌టక్యా, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530031. 2) శ్రీమతి ముద్దాడ సుగుణ (సహ-దరఖాస్తుదారు), ఫ్లాట్‌నెం.301, మూడవ అంతస్తు, డి.నెం.24-107-52, ఆదిత్య ఎన్‌క్లేవ్, గొంతినవానిపాలెం, కణితి రోడ్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026. మరొక చిరునామా: ఫ్లాట్ నెం.813, 7వ అంతస్తు, బ్లాక్ B, MVV MK పార్క్, ఫకీర్‌టక్యా, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530031.

(II) ఏరియా ఆఫీస్: విశాఖపట్నం — లోన్ ఖాతా నెం. : 711500012805

(III) చెల్లించవలసిన లోన్ బాకీ మొత్తము : రూ.20,20,153.55/- (అక్షరాల ఇరవై లక్షల ఇరవై వేల నూట యాభై మూడు రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) తేది.10.06.2026 నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేది నుండి 60 దినములలోగా చెల్లించవలెను.

(IV) డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది : 09.06.2026 NPA తేది : 09.06.2026

(V) షెడ్యూల్ ఆస్తి వివరములు : కంపెనీ వారికి ఋణము తిరిగి చెల్లింపు కొరకు హామీగా తేది.06.05.2023 నాటి దస్తావేజు నెం. 2668/2023 మార్ట్ గేజ్ చేసినారు.

షెడ్యూల్ "ఎ" ఆస్తి: విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం యొక్క పట్టా నెంలు.61 & 62, సర్వే నెంలు.59-1B, 60-1, 58-3, 52-5C నందు మొత్తం విస్తీర్ణం 51158.8 చ॥గ॥లులోని విస్తీర్ణం 44557.266 చ॥గ॥లు లేదా 37,255.59 చ॥మీ॥లులోని స్థలం కలదు. హద్దులు: 1వ ఐటమ్: సర్వే నెంలు.59-1B, 60-1, 58-3 నందు విస్తీర్ణం ఎ. 9.99 సెంట్లు లేదా 48351.6 చ॥గ॥లు లేదా 40428.22 చ॥మీ॥లులోని భూమి. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: సర్వే నెం.65లోని ఇతరుల భూమి, పడమర: రాయవాడ కాలువ, ఉత్తరం: రోడ్డు. 2వ ఐటమ్: సర్వే నెం.52-5C నందు విస్తీర్ణం ఎ. 0.58 సెంట్లు లేదా 2807.2 చ॥గ॥లు లేదా 2347.184 చ॥మీ॥లులోని భూమి. హద్దులు: తూర్పు: సర్వే నెం.52Pలోని ఇతరుల భూమి, దక్షిణం: రోడ్డు, పడమర: రాయవాడ కాలువ, ఉత్తరం: సర్వే నెం.52Pలోని ఇతరుల భూమి.

షెడ్యూల్ "బి" ఆస్తి: పైన పేర్కొన్న షెడ్యూల్ "ఎ" నందు మొత్తం విస్తీర్ణం 51158.8 చ॥గ॥లు స్థలంలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 44557.266 చ॥గ॥లు లేదా 37255.59 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 18.077 చ॥గ॥లు లేదా 15.115 చ॥మీ॥లులోని "MVV & MK పార్క్" బ్లాక్-బి నందు ఏడవ అంతస్తులోని పూర్తిగా నిర్మించబడిన మొత్తం సూపర్ బిల్టప్ ఏరియా 895 చ॥అ॥లు, కార్పెట్ ఏరియా 600.75 చ॥అ॥లు, బాల్కనీ ఏరియా 34.87 చ॥అ॥లు, బయటి గోడలు 53.19 చ॥అ॥లు మరియు కామన్ ఏరియా 206.19 చ॥అ॥లుతో కలిపి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.813 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ స్థలంతో కలదు. హద్దులు: తూర్పు: ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, దక్షిణం: ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్.

(ఇప్పటి నుండి సెక్యూర్డు ఆస్తి అని పిలువవలెను).

పైన చెప్పబడిన ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నుండి ఇంటి కొరకు ఋణం పొందియున్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని తనఖాగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ, నిబంధనలను అనుసరించి సకాలంలో బకాయిలు చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. కావున LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు రిజిస్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసును పంపియున్నారు. పంపించిన డిమాండు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదులు / ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు సంతకములు సరిగా లేకుండా మాకు తిరిగి వచ్చినవి. కనుకనే పత్రికా మూలకముగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. కావున సదరు ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు పైన పేర్కొన్న మొత్తములను నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 25.06.2026
స్థలం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



## నితీష్ కుమార్ రెడ్డి సందడి..

మాధవధార, ప్రభాతవార్త

ప్రముఖ క్రికెటర్, ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆల్‌రౌండర్‌గా రాణించిన నీతీష్ కుమార్ రెడ్డి మాధవధారలో సందడి చేశారు. గురువారం తన స్నేహితులు, టీడీపీ లీడర్ మూల రాము ఇంటికి వచ్చారు. ఇంటర్నేషనల్ క్రికెట్ బిజీ కారణంగా మాధవధార గ్రామదేవత పండగకు రాలేకపోయానని తెలిపారు. అమ్మ ఆశీస్సులు అందరికి ఉండాలని తెలిపారు. రాముతో కుటుంబం విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## చిన్నారి వైద్యానికి రూ.2.36 లక్షల సాయం

గాజువాక,జూన్ 25,ప్రభాతవార్త



ఆరు నెలలకే పుట్టి అవయవ లోప సమస్యతో బాధపడుతున్న చిన్నారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2.36 లక్షల ఆర్థిక సాయం అందింది. 72వ వార్డు చైతన్య నగర్‌కు చెందిన రాహుల్ అల్విని, లతా పటేల్ దంపతుల చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఈ నిధులు మంజూరు చేయిం చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం గాజువాక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త, ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ చేతుల మీదుగా చిన్నారి తండ్రికి ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత రెండేళ్లలో నియోజకవర్గంలో బాధితులకు ఎమ్మెల్యే చొరవతో సుమారు రూ.3 కోట్ల సీఎంఆర్‌ఎఫ్ సాయం అందిచామన్నారు. తమకు అండగా నిలిచిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులకు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బొల్లి వ్యాధిపై ఉచిత వైద్య శిబిరం



విశాఖపట్నం, జూన్ 25,ప్రభాతవార్త

ప్రపంచ బొల్లి వ్యాధి నివారణా దినోత్సవం సందర్భంగా భీమిలి, మధువాడ పాంతాలలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల, ఆసుపత్రి చర్మవ్యాధుల విభాగం ఆధ్వర్యంలో గురువారం 25న ఉచిత వైద్య మరియు అవగాహన శిభిరాలను నిర్వహించారు. ఈ శిభిరాల్లో సుమారు 200 మంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెండికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి(జిమ్‌సర్) చర్మవ్యాధి చర్మవ్యాధుల విభాగాధిపతి డాక్టర్ ప్రొఫెసర్ రాహుల్ రే మాట్లాడుతూ బొల్లి (విటిలిగో) అనేది ఎంతమాత్రం అంటువ్యాధి కాదని స్పష్టం చేశారు. అయినప్పటికి ఈ సమస్యతో బాధపడుతున్న వారిలో 50 శాతం నుండి 60 శాతం మంది తీవ్రమైన సామాజిక వివక్షను సమాజంలో ఎదురయ్యే హేళనలను, మానసిక వేదనను ఎదురొంటున్నారని ఆయన తెలిపారు. ప్రపంచ డెర్మటాలజికల్ డేటా ప్రకారం ప్రపంచ జనాభాలో 0.5 శాతం నుంచి 2 శాతం మంది ఈ సమస్య బారిన పడుతున్నారు. అంటే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 70 నుంచి 100 మిలియన్ల మంది దీనితో జీవిస్తున్నారు. ఇది కేవలం చర్మంపై రంగును కోల్పోయే శారీరక సమస్య అయినపటికి, దీని ప్రభావం ఎక్కువగా మానసికంగా, భావోద్వేగపరంగా ఉంటుందని రాయ్ పేర్కొన్నారు. గురువారం జరిగిన వైద్యభిరాలలో విటిలిగో(బొల్లి మచ్చలు) ఉన్న రోగులకు ఉచిత వైద్య సంప్రదింపులతో పాటు అవసరమైన పరిశోధన పరీక్షలు, కౌన్సిలింగ్ సేవలు, ప్రతి రోగి శరీర పరిస్థితికి అనుగుణంగా అధునాతన చికిత్సా విధానాలపై ప్రత్యేక సలహాలు, చికిత్సలు అందించారు. రోగులకు ఉచితంగా చర్మవ్యాధుల చికిత్స, రక్తపోటు(బిపి), రక్తంలో చక్కెర స్థాయి(షుగర్) పరీక్షలను నిర్వహించారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా గీతం ఆసుపత్రి వైద్య నిపుణులు బొల్లి వ్యాధిపై ప్రజలకు శాస్త్రీయమైన అవగాహనను కల్పిస్తూ, రోగుల పట్ల సానుభూతితో కూడిన దృక్పధాన్ని పెంపొందించడానికి నిరంతరం కృషి చేస్తున్నారు.


## స్టీల్ ప్లాంట్ పరిరక్షణ దీక్షలకు వైఎస్సార్‌టీయూసీ మద్దతు

గాజువాక,జూన్ 25,ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అఖిలపక్ష కార్మిక సంఘాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న దీక్షలు ఐదో ఏట కూడా కొనసాగుతున్నాయి. గురువారం నాటి దీక్షా శిబిరానికి వైఎస్సార్‌టీయూసీ సంఘం నాయకులు హాజరై మద్దతు ప్రకటించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి ఆదేశాల మేరకు.. జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కార్మికులు దీక్షల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాజువాక జోనల్ అధ్యక్షుడు పీవీ సురేష్ మాట్లాడుతూ.. ఉక్కు కర్మాగార పరిరక్షణ కోసం కార్మికులు ఐదేళ్లుగా నిరంతరాయంగా పోరాడటం అభినందనీయమన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా కాపాడుకునే ఈ ఉద్యమానికి తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గాజువాక వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షులు పిట్టా రెడ్డి, సంపంగి ఈశ్వర రావు, ధర్మపురి చక్రవర్తి, పిట్టా వెంకటేష్, హెచ్‌పీసీఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రతినిధులు శ్రీను, దుర్గా, రమేష్ పాల్గొన్నారు.

## గాజువాకలో 'భారీ గణపతి' ఉత్సవాలకు కర్ర పూజ



గాజువాక, జూన్ 25,ప్రభాతవార్త

గాజువాక శ్రీనగర్ డీమార్ట్ పక్కన ఉన్న మైదానంలో ఈ ఏడాది నిర్వహించబోయే భారీ గణేష్ ఉత్సవాలకు గురువారం ఘనంగా అంకురార్పణ జరిగింది. గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ గణేష్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా 'కర్ర పూజ' (రాట పూజ) నిర్వహించారు. నవరత్నాలు, నవధాన్యాలు వేసి మండప రాటను నాటారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాజువాకలో గత ఐదేళ్లుగా వినాయక చవితి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ ఉత్సవాల ద్వారా ఎంతోమంది కళాకారులకు, పూజా సామగ్రి అమ్మేవారికి ఉపాధి లభిస్తోందన్నారు. రాబోయే సెప్టెంబర్ 14న వినాయక చవితి రోజు నుంచి భక్తులకు లంబోదరుడి దర్శనాలు ప్రారంభం కానున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకుడు గూటూరు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## పండ్లతోటల పెంపకంలో రైతులకు అదనపు ఆదాయం

పద్మనాభం, జూన్ 25, ప్రభాతవార్త



వ్యవసాయ రంగంలో ఆహారపు పంటలతో పాటు పండ్లతోటలను పెంచుకుంటే రైతులు అదనపు ఆదాయంను పొందుతారని మండల ప్రత్యేక అధికారి జ్ఞానవేణి అన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గురువారం అనంతవరం గ్రామంలో రైతుల పొలాలలో ఆమెతో పాటు పలువురు పండ్ల మొక్కలను నాటారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మామిడి, జామ, సపోటా, డ్రాగన్ పండ్లు,కొబ్బరి, తదితర పండ్ల మొక్కలను సుమారు 35 ఎకరాలలో నాటారు. మొక్కలను ఉచితంగా ఇవ్వడమే కాకుండా మూడు సంవత్సరాల పాటు సంరక్షణ భాధ్యత ప్రభుత్వం వహిస్తుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ బి చిన్నారావు, డిప్యూటీ ఎండిఒలు బి వి రమణ, రామకృష్ణనాయుడు,ఎపిఒ గౌరి, వి ఆర్ పి పాల్గొన్నారు.

## గండిగుండంలో ఆలయ నిర్మాణాలకు శంకుస్థాపన

### శ్రీ బంగారమ్మతల్లి, నూకాలమ్మతల్లి, అచ్చమ్మ పేరంటాల ఆలయాల నిర్మాణ పనులకు శ్రీకారం

ఆనందపురం, జూన్ 25, ప్రభాతవార్త:



ఆనందపురం మండలం గండిగుండం గ్రామంలో శ్రీ బంగారమ్మతల్లి, శ్రీ నూకాలమ్మతల్లి, అచ్చమ్మ పేరంటాల ఆలయాల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడంలో ఆలయాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ గంర్రెడ్డి స్వామినాయుడు, సీనియర్ నాయకులు గంర్రెడ్డి రమేష్, అక్కిరెడ్డి రాము, గంర్రెడ్డి ప్రసాద్, మదపాడ శ్రీను, సత్యనారాయణ, పెంటకోట అప్పలనాయుడు, సియాద్రి పైడిరాజు, ముమ్మన శ్రీను, రాపర్తి కోటేశ్వరరావు, గంర్రెడ్డి నాయుడు, ఎలుబంటి కృష్ణ, ఎలుబంటి గౌరిష్, గవర సొంబాబు, గాంర్రెడ్డి సోంబాబు, సబ్బవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఓటరు యొక్క ఓటును కాపాడాలి..



పద్మనాభం, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో ఉన్న ప్రతి ఓటరు యొక్క ఓటును కాపాడివలసిన భాధ్యత నాయకులు, బి ఎల్ ఎలపైన ఉందని భీమిలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మజ్జి చిన్నశ్రీను అన్నారు. గురువారం జిల్లా పరిషత్ రహదారి బంగ్లాలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల బి ఎ? ఎల సమీక్ష సమావేశంలో ఆయన ఎస్ ఐ ఆర్ పై దిశానిర్దేశం చేసారు. ఎస్ ఐ ఆర్ పై ఆయన పరిశీలన జరిపి స్పష్టమైన అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితా ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని ఆయన అన్నారు.క్షేత్రస్థాయిలో బిఎల్వోలతో సమన్వయంతో పనిచేసి ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించేలా కృషి చేయాలని అన్నారు. 50 బూత్ లను ఐదు క్లసటర్లుగా విభజించి ప్రతినిధులను నియమించారు. అనంతరం సిరమ్మ బి ఎల్ ఎలకి గుర్తింపు కార్డులను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆదిబాబు,బంగారప్పడు, బి సత్యనారాయణ, కె.నారాయణరావు, గోవింద,పద్దు,పాల్గొన్నారు.

## పాండ్రంగి గ్రామంలో వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణం

పద్మనాభం,జూన్ 25, ప్రభాతవార్త



మండలంలో పాండ్రంగి గ్రామంలో వేంచేసియున్న వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం గురువారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు కుమ్మరిగుంట శ్రీ రామాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు వైభంగా నిర్వహించారు. ముందుగా స్వామికి అర్చకులు సుప్రభాత సేవతో మేల్కొలిపి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి గ్రామ సేవ నిర్వహించారు. అనంతరం పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించిన రుక్మిణీ సత్యభామాలతో పాటు స్వామి వారిని ఆలయ ప్రాంగణంలో సిద్ధం చేసిన పెళ్లి పీటలపై వేంచేయించారు. అనంతరం సామంతపూడి హనుమ సత్యన్నారాయణరాజు,హరిప్రియ దంపతులతో వేదమంత్రాలు,మంగళ వాయిద్యాలతో కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామరాజు, రవిబాబు, కుమారరాజు,ప్రశాంతరాజు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహనతోనే ఆత్మహత్యల నివారణ సాధ్యం

### బాలల సంరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ దాసరి చంద్రశేఖర్



ఆనందపురం, జూన్ 25, ప్రభాతవార్త:

మానసిక ఆరోగ్యం పై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉంటే ఆత్మహత్యలు నివారణ సాధ్యమని జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ దాసరి చంద్రశేఖర్ చెప్పారు. మహిళలు, పిల్లల్లో ఆత్మహత్యల నివారణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల కార్యక్రమంలో భాగంగా భీమిలి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని సొంట్యాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి చంద్రశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, యుక్తవయస్సు అనేది జీవితంలో అత్యంత కీలకదశని, ఈ సమయంలో మానసిక ఒత్తిడి, భావోద్వేగ మార్పులు, పరీక్షల భయం, భవిష్యత్తుపై ఆందోళనలు సహజమని అన్నారు. అయితే వాటిని ఒంటరిగా భరించకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవడం ద్వారా పరిష్కార మార్గాలు లభిస్తాయని సూచించారు. ఆత్మహత్య అనేది సమస్యలకు పరిష్కారం కాదని సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని ధైర్యం, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనలతో ముందుకు సాగితే ఎలాంటి సవాళ్లనైనా అధిగమించవచ్చు. ప్రతి విద్యార్థి తన జీవితాన్ని విలువైనదిగా భావించి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో – బేటీ పడావో పథకం లక్ష్యాలను వివరిస్తూ, బాలికల విద్య, సాధికారత, లింగ సమానత్వం మరియు సమాజాభివృద్ధిలో బాలికల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. అనంతరం సోషల్ వర్కర్ నరేంద్ర మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం ద్వారా ప్రభుత్వం బాలల రక్షణ, సంరక్షణ, సంక్షేమం కోసం అందిస్తున్న సేవలను వివరించారు. పిల్లలు ఎలాంటి ఇబ్బందులు, వేధింపులు, అత్యవసర పరిస్థితులు ఎదుర్కొన్నా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. జోగారావు, అంగన్‌వాడీ టీచర్ అర్జునమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయాలను రెవెన్యూ అధికారులు నిత్యం సందర్శించాలి

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త



సచివాలయాలను జీవీఎంసీ రెవెన్యూ అధికారులు తరచూ సందర్శిస్తూ, ప్రజల ఆస్తులు, ఖాళీ స్థలాలకు సంబంధించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన సౌత్ జోన్ పరిధిలోని 29వ వార్డు చందక వీధి ప్రాంతంలోని శ్రీరంగపురం సచివాలయాలు 173, 174లను రెవెన్యూ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సచివాలయ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజల నుంచి అందే ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి, వేగంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆస్తుల పేరు మార్పు (మ్యూటేషన్), రివిజన్ పిటిషన్లు, పేర్లు మరియు డోర్ నంబర్ల సవరణలు, ఆస్తి పన్నుకు సంబంధించిన దస్తావేజుల పరిశీలన వంటి అంశాల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత కాలపరిమితిలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత అనేక పెండింగ్ అంశాలపై ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఆస్తి పన్నుదారులు సచివాలయాల్లో సమర్పించే అర్జీలను కార్యదర్శులు క్షుణ్ణంగా పరిశీలించి, ఆస్తులకు సంబంధించిన పత్రాల నమోదు ప్రక్రియను సక్రమంగా నిర్వహించేలా రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు సమర్పించే దరఖాస్తులు, పత్రాలను రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేసి భద్రపరచాలని తెలిపారు. అలాగే రెవెన్యూ అధికారులు తరచూ సచివాలయాలను సందర్శించి, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారి టి.ఎస్.ఎన్. రాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు కమిషనర్ ఆదేశించారు.

## జీవీఎంసీలో 19 మందికి కారుణ్య నియామకాలు



విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

జీవీఎంసీ చరిత్రలో తొలిసారిగా 19 మందికి జూనియర్ అసిస్టెంట్లుగా కారుణ్య నియామక ఉత్తర్వులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ గురువారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞానం, డ్రాఫ్టింగ్ నైపుణ్యాలు, ప్రభుత్వ నిబంధనలపై అవగాహన పెంచుకుని ఉన్నత పదోన్నతులు సాధించాలని పేర్కొన్నారు. కారుణ్య నియామకం పొందిన 19 మంది జూనియర్ అసిస్టెంట్లకు అన్ని విభాగాల్లో పని చేసేలా ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేయాలని అదనపు కమిషనర్ పీఎం సత్యవేణికి ఆదేశించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి.పద్మజ, పర్యవేక్షకుడు రియాజ్ పాల్గొన్నారు.

## సుజాతానగర్ ఫీడర్ పరిధిలో రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

పిఎం పాలెం, జూన్ 26, ప్రభాతవార్త

11 కేవీ సుజాతానగర్ ఫీడర్‌పై మరమ్మతు పనుల కారణంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సింహాచలం నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ నగర్, పోస్ట్ ఆఫీస్ ఏరియా, ఏ–జోన్, పెట్రోల్ బంక్ ఏరియా, సుజాతానగర్ మెయిన్ రోడ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించి, అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు.

## జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమం



పిఎం పాలెం, జూన్ 25, ప్రభాతవార్త

మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని వైద్యాధికారి డా.దీపికా దేవి తెలిపారు. మధుర వాడ పీహెచ్‌సీ పరిధిలోని ఐదు సచివాలయాల పరిధిలో సుమారు 1,400 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్ స్టాండ్ కేంద్రాలకు తీసుకువచ్చి తప్పనిసరిగా చుక్కలు వేయించాలని కోరారు. కార్యక్రమ నిర్వహణ కోసం ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు. ఎం.పరమేశ్వరరావు, వెంకటరమణ పాల్గొన్నారు.

## రోడ్లపై, కాలువల్లో వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు

### :జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త



నగరంలో రోడ్లపై, కాలువల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తే హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ హెచ్చరించారు. సౌత్ జోన్ పరిధిలోని జగదాంబ జంక్షన్ ప్రాంతంలో పారిశుధ్య పనులను పరిశీలించిన ఆయన, అన్ని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసి వ్యర్థాలను జీవీఎంసీ వాహనాలకు అప్పగించాలని సూచించారు. రోడ్లపై చెత్త వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారడమే కాకుండా వర్షాకాలంలో కాలువలు మూసుకుపోయి ప్రజారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. మసీదు సమీపంలోని కొన్ని హోటళ్లు, టిఫిన్ సెంటర్ల వద్ద వ్యర్థాలు కనిపించడంతో నిర్వాహకులను హెచ్చరించిన కమిషనర్, నిబంధనలు ఉల్లంఘించిన "మా ఊరి వంట" హోటల్‌పై చర్యలు తీసుకుని జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలను సీజ్ చేయాలని కూడా సూచించారు.

## మల్టీ లెవెల్ కార్ పార్కింగ్‌ను వినియోగించుకోవాలి



### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త

నగరంలో రోడ్లపై అస్తవ్యస్తంగా వాహనాలు పార్కింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ హెచ్చరించారు. జగదాంబ జంక్షన్‌లోని మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ (ఎంఎల్‌సీపీ)ను గురువారం పరిశీలించిన ఆయన, వాహనదారులు రోడ్లపై పార్కింగ్ చేయకుండా అందుబాటులో ఉన్న ఎంఎల్‌సీపీ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రోడ్లపై అక్రమ పార్కింగ్ వల్ల ట్రాఫిక్ సమస్యలు, పాదచారులకు ఇబ్బందులు, పారిశుధ్య పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఇకపై సీసీ కెమెరాల ద్వారా అక్రమ పార్కింగ్‌ను గుర్తించి ట్రాఫిక్ పోలీసుల సహకారంతో జరిమానాలు విధిస్తామని చెప్పారు. ఎంఎల్‌సీపీ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ అంశంపై పోలీసు శాఖతో సమన్వయం చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## రాజయ్యపేటలో కూటమి సంబరాలు.!



(నక్కపల్లి,ప్రభాతవార్త)

మండలంలోని రాజయ్యపేట గ్రామంలో బీసీ గురుకుల పాఠశాల మంజూరు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగల పూడి అనితమ్మ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ల చిత్రపటాలకు కూటమి నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ప్రభుత్వానికి రాజయ్యపేట కూటమి నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామానికి బీసీ గురుకుల పాఠశాల తీసుకు రావడానికి ఎంతో కృషి చేసి, నిరంతరం పోరాడి, మా గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేసిన మా ఆడపడుచు, మా అందరి అభిమాన నాయకురాలు, ప్రతిపక్షాల గుండెల్లో ధైర్యంగా నిలిచే లేడీ లెజెండ్, వంగలపూడి అనిత, పాయకరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, నక్కపల్లి మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొంది గుర్రన్న, ఐటిడిపి జిల్లా కమిటి సభ్యులు మడదా రాంబాబు, యూనిట్ ఇంచార్జ్ వాసుపల్లి శివాజీ, జనసేన పార్టీ నాయకులు పిక్కి చిన్నారి, బొందలపు అప్పలరాజు, టిడిపి నాయకులు యజ్జల లోవరాజు, చోడిపల్లి అప్పలరాజు, కోదండరావు, లోవరాజు, లక్ష్మణ, దైలపల్లి శ్రీను, కాశి,దార్లలు ఉన్నారు.

## వ్యవసాయంలో సమీకృత పోషక ఎరువుల వినియోగం పాటించాలి

### వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్

నక్కపల్లి రూరల్/ అడ్డు రోడ్డు/ ప్రభాతవార్త



వ్యవసాయంలో సమీకృత పోషక ఎరువుల వినియోగం ప్రతి ఒక్క రైతు పాటించాలని మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ కోరారు. మండలంలోని డొంకాడ గ్రామంలో (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ)ఆత్మ సౌజన్యంతో రైతులకు శిక్షణా కార్యక్రము గురువారం నిర్వహించారు. వ్యవసాయంలో సమీకృత పోషక ఎరువుల



వినియోగం వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవడానికి సమీకృత పోషక ఎరువుల వినియోగం ఎంతో అవసరం. ఇందులో రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులు, జీవ ఎరువులు, పచ్చి ఎరువు లను సమతుల్యంగా ఉపయోగించాలని కోరారు. కేవలం రసాయన ఎరువులపై మాత్రమే ఆధారపడకుండా, నేల పరీక్షల ఆధారంగా అవసరమైన మోతాదులో ఎరువులు వాడితే పంటలు బాగా పెరుగుతాయి. దిగుబడి మెరుగుపడుతుందని, రైతులకు సూచిం చారు. రైతులకు మేలు జరిగే ప్రయోజనాలు ఈ శిక్షణలో ప్రధానంగా తెలియజేశారు. నేల సారం పెరుగుతుందని, పంట దిగుబడితో పాటు ఎరువుల ఖర్చు తగ్గుతుందని తెలిపారు. పర్యావరణానికి మేలుతో పాటు రైతులు సమీకృత పోషక ఎరువుల వినియోగాన్ని పాటించి సుస్థిర వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. రైతులకు ఏపిఏఐఎంఎస్ ద్వారా యూరియా డిఏపి కొనుగోలు నమోదు ప్రక్రియను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏఈవోలు సత్యనారాయణ, శ్రీనివాస్, సాయి,గ్రామ సహాయకులు నాగేశ్వరావు, శిరీష, అజయ్, ధనరాజ్ ఆత్మ ఏటిఎం సత్యవేణి రైతులు పాల్గొన్నారు.

## కూర్మన్నపాలెంలో ఘనంగా చిట్టి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

గాజువాక, జూన్ 25,ప్రభాతవార్త



కూర్మన్నపాలెంలో 86వ వార్డు వైకాపా ఉపాధ్యక్షుడు చిట్టి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, ఉరుకుటి చందు ముఖ్య అతిథులుగా హాజరై, బాలకృష్ణతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమానికి బాలకృష్ణ తన వంతు పూర్తి సహకారం అందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ వేడుకల్లో చేగుంట శ్రీనివాసరావు, చిట్టి సన్యాసిదేముడు, భూపతి రాజు శ్రీనివాసరాజు, శ్రీనివాస్ పట్నాయక్, సంతోష్ రెడ్డి, సాయికుమార్ తదితర వైకాపా నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బాలకృష్ణకు అభినందనలు తెలియజేశారు.

## భాజపా కార్యాలయంలో 'ప్రజాస్వామ్య హత్యా దినం'

గాజువాక,జూన్ 25,ప్రభాతవార్త



నగరంలోని భాజపా జిల్లా కార్యాలయంలో 1975 నాటి అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధింపును నిరసిస్తూ 'ప్రజాస్వామ్య హత్యా దినం' కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పరశు రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకుడు పి.వి.ఎన్.మాధవ్, విశాఖ ఎంపీ శ్రీభరత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరాగాంధీ అధికార దాహంతో రాత్రికి రాత్రి ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, పత్రికా స్వేచ్ఛను హరించి లక్షలాది మంది ఆరెస్సెస్ కార్యకర్తలను జైళ్లలో పెట్టారని మండిపడ్డారు. సమావేశంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర కోశాధికారి నాగేంద్ర, నాయకులు గూటూరు శంకరరావు, రాకేష్, ధానేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖ ఎంపీ శ్రీభరత్‌తో భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) సెల్ఫీ దిగారు.

vsp10:vsp10.qxd 25-06-2026 21:40 Page 1






## రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు, యూరియా

### మండల వ్యవసాయ శాఖ అధికారిణి స్వప్న



**కశింకోట, జూన్ 25, ప్రభాత వార్త;**

రైతుభరోసా కేంద్రాలలో విత్తనాలు, యూరియా అందు బాటు లో ఉంచుతున్నామని, రైతులెవరూ భయపడొద్దు అందరికీ అందిస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారిణి స్వప్న తెలిపారు.గురువారం మండలంలోని కశింకోట గ్రామంలో రెండు ఎరువులు షాపులను ఆకస్మిక తనిఖీ చేసి వ్యాపారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారిణి స్వప్న మాట్లాడుతూ ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్ను అమలు చేసిందని ఆమె తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు సాగు చేస్తున్న పంటల విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతోందన్నారు. దీనివల్ల ఎరువుల సమాన పంపిణీతో పాటు అక్రమ నిల్వలు, మళ్లింపులను అరికట్టడం సాధ్యమవుతోందని పేర్కొన్నారు. గత వానాకాలంతో పోలిస్తే ప్రస్తుతం వరి నాట్లు నమోదైన విస్తీర్ణం తక్కువగా ఉన్నప్పటికీ రైతులు ముందస్తుగా యూరియాను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. మండల కేంద్రమైన కశింకోట పిఏసియస్‌లో 24 మెట్రిక్ టన్నులు, కసింకోట ఫెర్టిలైజర్స్ డీలర్ దగ్గర 101.655 మెట్రిక్ టన్నులు, తాళ్లపాలెం ఫెర్టిలైజర్స్ డీలర్ దగ్గర 32.985 మెట్రిక్ టన్నులు, నరసింగబిల్లి పిఏసియస్‌లో 24 మెట్రిక్ టన్నులు,అచ్చర్ల రైతు భరోసా కేంద్రంలో 7.02 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని స్వప్న చెప్పారు.

## రైతుల ఆదాయ వృద్ధి, పర్యావరణ పరిరక్షణే లక్ష్యం : కొణతాల



**అనకాపల్లి , జూన్ 25 , (ప్రభాత వార్త):**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పొలాల్లో ఒకేరోజు 30 వేల ఎకరాల్లో పండ్ల మొక్కల నాటడం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. అదేవిధంగా అనకాపల్లి నియోజకవర్గంలో 2.5 కోట్లు రూపాయలతో 250 ఎకరాలులో 50 లక్షల రూపాయలతో 50 ఎకరాలకు పండ్లు మొక్కలు నాటు కార్యక్రమం అనకాపల్లి మండలం పాపయ్యపాలెం గ్రామం నందు మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చరిత్రలోనే ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టిన ఈ ఉద్యమం ద్వారా రైతులకు స్థిరమైన జీవనోపాధి కల్పించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ పథకం కింద , జీడి మామిడి, బత్తాయి, నిమ్మ, జామ, కొబ్బరి, సపోటా, దానిమ్మ, సీతాఫలం, నేరేడు, చింత, ఆయిల్‌పామ్, డ్రాగన్ ఫ్రూట్ వంటి అధిక ఆదాయం అందించే పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ఆర్థికాభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరంలో సుమారు లక్ష ఎకరాల్లో ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతుల భూముల్లో పండ్ల తోటల అభివృద్ధికి చర్యలు చేపట్టిందన్నారు. పండ్ల తోటల ఏర్పాటుకు అవసరమైన గుంతల తవ్వకం, మొక్కల కొనుగోలు, నాటడం, ఎరువుల వినియోగం, సంరక్షణ, నీటి పారుదల వంటి అన్ని కార్యకలాపాలకు ప్రభుత్వమే పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. తోటల నిర్వహణ కోసం రెండు నుంచి మూడు సంవత్సరాల పాటు ఎకరాకు రూ. లక్ష నుంచి రూ.2.5 లక్షల వరకు ఆర్థిక మద్దతు లభిస్తుందని వివరించారు. గత రెండు సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటల అభివృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. పండ్ల మొక్కల నాటకం మంచి ప్రారంభమేనని, వాటిని శాస్త్రీయ పద్ధతుల్లో సంరక్షించి అభివృద్ధి చేస్తే భవిష్యత్తులో రైతు కుటుంబాలకు స్థిరమైన ఆదాయ వనరులుగా మారతాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ప్రతి రైతు తన భూమిని పచ్చని సంపదగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్య క్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేస్తున్న జిల్లా యంత్రాంగం, గ్రామస్థాయి సిబ్బంది, గ్రామీణాభి వృద్ధి ఉద్యానవన శాఖ అధికారులను అభినందించారు. నియోజవర్గ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలపై జాతీయ రహదారి, రెవెన్యూ అధికారుల పరిశీలన

**కసింకోట, జూన్ 25, ప్రభాతవార్త;**



మండలంలోని గొబ్బూరు పరిధిలోగల చెరువులను ఆక్రమించి స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ వారు రోడ్లు వేసుకుని తమ వ్యాపారానికి అనుకూలంగా మలుచు కున్నారని గొబ్బూరుకు చెందిన బుద్ద వెంకటరమణ పలుమార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేయడంతో జాతీయ రహదారి అధికారులు, కసింకోట రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ఆక్రమ ఆక్రమణకు గురైన చెరువు స్థలాలను పరిశీలించారు. గతంలో కూడా మండల సర్వేయర్లు ఆక్రమణకు గురైన చెరువుల స్థలాన్ని గుర్తించి ఆక్రమ ణకు గురైనట్లు నివేదికలు ఇచ్చినప్పటికీ సిమెంట్ ఫ్యాక్టరీ వారు నిష్పక్ష పాతం ఎత్తివేస్తున్న వ్యవహరించడంతో మరలా జాతీయ రహదారి ఉన్నత అధికారులు, కసంకోట మండల రెవెన్యూ అధికారులు మరోసారి సర్వే నిర్వహించారు. స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ వారు ఆక్రమించారా లేదా అన్నది ఉన్నతాధికారులకు నివేదికలో తెలియ చేయనున్నారు.

## ఏఎంఏఎల్ కళాశాలలో డిఫెన్స్ శిక్షణ తరగతులు




**అనకాపల్లి , జూన్ 25 ,(ప్రభాత వార్త) :**

స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో యాజమాన్యం మాజీ సైనికులు కూండ్రం శివ ఆధ్వర్యంలో డిఫెన్స్ శిక్షణ తరగతులను కళాశాల అధ్యక్ష, కరెస్పాండెంట్ శ్రీధరాల కృష్ణ పేర్రాజు, పెంటకోట వెంకట రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు కృష్ణ పేర్రాజు మాట్లాడుతూ కళాశాలలో ఎన్‌సిసి తో పాటు నేవీ విభాగాలలో, స్పోర్ట్స్ లలో శిక్షణ పొందుతూ అనేక మంది ప్రతి సంవత్సరం అగ్నివీర్ కు సెలెక్ట్ అవటం జరుగుతుంది. ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు ఇంటర్ , డిగ్రీలతో పాటు డిఫెన్స్ కోచింగ్ ఇవ్వటం వలన మరింత మంది డిఫెన్స్ రంగాలకు సెలెక్ట్ అవటానికి ఈ కోచింగ్ ఎంతో దోహద పడుతుందని, ఈ సదావకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ కళాశాల కు అనేక మంది విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలు నుండి వస్తారు, వారికి చాలా మందికి డిఫెన్స్ రంగాలకు వెళ్లాలని కోరుకుంటారు. అందువల్లనే వారికి ఇంటర్ డిగ్రీతో పాటు డిఫెన్స్ కోచింగ్ ప్రారంభం చేస్తే మీకు మంచి భవిష్యత్తు ఉంటుందనే సదుద్దేశంతో ప్రారంభించిన యాజమాన్యం నకు మీ తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నాను.డిఫెన్స్ కోచింగ్లో 20 సంవత్సరముల అనుభవం కలిగిన కూండ్రం శివ ను నియమించటం జరిగింది. ఆయన ద్వారా అనేక వందల మంది డిఫెన్స్ ఫోర్స్‌కు సెలెక్ట్ అవటం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ఏ ఓ డాక్టర్ జయబాబు,ఎన్ సి సి అధికారులు కెప్టెన్ జగదీష్, లెఫ్టినెంట్ కొండలరావు, కెప్టెన్ మూర్తి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ స్వామి నాయుడు, ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్ సింహాద్రి నాయుడు, సూపరింటెండెంట్ అనూరాధ, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పాపయ్యపాలెంలో ప్రజా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి, జూన్ 25, (ప్రభాతవార్త):**



అనకాపల్లి నియోజకవర్గంలోని పాపయ్యపాలెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పండ్ల మొక్కల నాటే కార్యక్రమంలో మాజీమంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గత వారం రోజులుగా తీవ్రమైన మంచినీటి కొరత నెలకొని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా, గ్రామంలోని విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కొణతాల రామకృష్ణ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, రెండు రోజుల్లోగా మంచినీటి సమస్యను పూర్తిగా పరిష్కరించి తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నేను రెండు రోజుల తర్వాత మళ్లీ ఈ గ్రామానికి వస్తాను, అప్పటికి ఈ సమస్య కనిపించకూడదు అని ఆదేశించారు. ప్రజా సంక్షేమం కన్నా మాకు ఏదీ ముఖ్యమైంది కాదు అని స్పష్టం చేశారు. వెంటనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టించారు.

## నూతన హోటల్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి, జూన్ 25 ,(ప్రభాత వార్త) :**

స్థానిక ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోని బర్మా కాలనీ రోడ్డులో జనసేన పార్టీ నాయకులు తాకాసి సత్యం దొర నిర్మించిన నూతన హోటల్ తాకాసి హెవెన్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ నూతన భవనాన్ని ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ స్థానికంగా వ్యాపార, వాణిజ్య రంగాల అభివృద్ధికి ఇటువంటి నూతన సంస్థలు దోహదపడతాయని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి ఉపాధి అవకాశాలను సృష్టించడం అభినందనీయమని అన్నారు. అనంతరం తాకాసి సత్యం దొరకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన హోటల్ భవనం విజయవంతంగా నిర్వహించబడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

### కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి, జూన్ 25, (ప్రభాతవార్త):**



జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ ప్రాధాన్యత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీసి హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు అందుతున్న ప్రజా వినతులను సంబంధిత మండలాలకు వెంటనే పంపించి, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరు నెలలుగా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసినప్పటికీ కొందరికి అందలేదని అర్జీలు వస్తున్నాయని తక్షణమే మిగిలిన వాటిని పంపిణీ చేయుటకు శ్రీకారం చుట్టాల ఎమ్మార్వోలకి, వీఆర్వోలకి ఆదేశించారు. గ్రౌండ్ సర్వే లో ఎంత భూమి సాగు చేస్తున్నారు ఎంతమంది ఉన్నారు వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు సరిపోయాయా లేవా ఈ- కే వై సి ద్వారా ఆధార్ నెంబరు, డాక్యుమెంట్ నెంబర్ చెక్ చేసుకొని పట్టాదారి పాస్ పుస్తకాలు జారీ చేయలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ-కేవైసీ, మన మిత్ర, క్రాప్ బుకింగ్, ఓడీఎఫ్ గ్రామాలు, డీఆర్‌డీఏ కార్యక్రమాలు, స్వచ్ఛాంధ్ర తదితర ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలు, పీఎం సూర్య ఘర్ యోజనలో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ ఓడీఎఫ్ హోదాను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, ఇన్‌చార్జి డీఆర్ఓ వై. శ్రీనివాస్, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**ఎలమంచిలి, జూన్ 25, ప్రభాతవార్త:**



పట్టణంలోని స్థానిక శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేయడానికి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ.చంద్రశేఖర్ తెలిపారు. ఎంఎస్‌సికి సంబంధించి ఎనలిటికల్ కెమిస్ట్రీ ఒకటి, డిగ్రీ కు సంబంధించి కంప్యూటర్ సైన్స్ ఒకటి ఖాళీగా ఉన్నాయని, డిగ్రీ , పీజీకి సంబంధించి సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55 శాతానికి మించి మార్కులు కలిగిన అభ్యర్థులపై పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. దీనితో పాటు యూజీసీ నియమ నిబంధనలు ప్రకారం నెట్, స్లెట్, పీహెచ్డీ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు కళాశాలలో దరఖాస్తులను సమర్పించి ఈ జూన్ నెల 29 వ తేదీ 2026 మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు కళాశాల ఐక్యూఏసిలో జరిగే ఇంటర్వ్యూ లకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.వీరితోపాటు కళాశాలలో 2025- 26 విద్యా సంవత్సరంలో గెస్ట్ ఫ్యాకల్టీ గా పూర్తి విధులు నిర్వర్తించిన ఇంగ్లీష్ -1, హిస్టరీ-1 కామర్స్ -2, బోటని - 2 కెమిస్ట్రీ - 4 కంప్యూటర్ సైన్స్ - 3 లైబ్రరీ సైన్స్ - 1 విభాగాల గెస్ట్ అధ్యాపకులు కూడా 2026-27 రెన్యువల్ కొరకు ఈ ఇంటర్వ్యూల కు హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ చంద్రశేఖర్ తెలియజేశారు.

## ఏపీఎన్జీవోస్ చరిత్రలో మరో చారిత్రాత్మక మైలురాయి...!

**అనకాపల్లి,జూన్ 25,(ప్రభాత వార్త):**



గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు , గురుకుల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుండి 62 సంవత్సరాలకు పెంపు చేస్తూ రాష్ట్రప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని ఎపిఎన్జీవో అసోషియేషన్ అధ్యక్షులు పీలా రవి గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కొనియాడారు. గత నాలుగు సంవత్సరాలుగా అనేక కారణాలతో తిరస్కరణకు గురైన రెండు కీలక అంశాలను కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ నేతృత్వంలోని ఏపీ జేఏసీ - ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ధృడ సంకల్పంతో తీసుకుని, అలుపెరగని పోరాటం, నిరంతర ప్రయత్నాలు, అనేక స్థాయిల్లో చర్చలు , సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లిన ఫలితంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో (క్యాబినెట్) ఈ రెండు అంశాలకు ఆమోదం లభించడం రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎంతో సంతోషకరమైన విషయం గా పేర్కొన్నారు.ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల పట్ల అత్యంత సానుకూలంగా స్పందించి ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వ నిర్ణయం అబినందనీయమన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**బుచ్చయ్య పేట, జూన్ 25, ప్రభాత వార్త :**

బుచ్చయ్యపేట నెక్సస్ ఫీడర్ పరిధిలో గల రాజాం సబ్‌స్టేషన్‌కు చెందిన 11 కేవీ సీతయ్యపేట ఫీడర్‌లో మరమ్మతు పనులు చేపట్టనున్న నేపథ్యంలో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు.ఈ మేరకు నర్సీపట్నం ఎలక్ట్రికల్ ఇంజినీర్ బి. వెంకట రమణ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతులు, నిర్వహణ పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కారణంగా సీతయ్యపేట, వడ్డాది ఎస్.ఎల్. నగర్, పంగిడి, ఉప్పరగూడెం తదితర గ్రామాలతో పాటు సమీప ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని వెల్లడించారు. అలాగే సీతయ్యపేట సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలు కూడా ప్రభావితమవుతాయని తెలిపారు. మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఎలక్ట్రికల్ ఇంజినీర్ బి. వెంకట రమణ తెలిపారు.

## వరాహానదిలో విద్యార్థి గల్లంతు



**(ఎస్. రాయవరం, జూన్ 25 ,ప్రభాత వార్త ):**

బంగారంపాలెం వరాహానదిలో విద్యార్థి గల్లంతయినట్లు ఎస్ఐ రమేష్ తెలియజేశారు. వివరాల్లోకి వెళితే.. బంగారం పాలెం గ్రామంలో గ్రామానికి చెందిన కారే అశోక్ తండ్రి దేముడు, వయసు 14,9వ తరగతిచదువుతున్న విద్యార్థి గ్రామానికి అనుకొని ఉన్న బోటును పట్టుకొని ఈత కొడుతూ వచ్చి నీటిలో గల్లంతయ్యాడని , ఆచూకీ తెలియకపోవడంతో ఎన్,ఏ,ఓ,బిలో వర్క్ చేస్తున్న స్విమ్మర్స్, గ్రామస్తులు సాయంత్రం వరకు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం



**(ఎస్. రాయవరం,జూన్ 25, ప్రభాత వార్త):**

లింగరాజుపాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో మీనా కుమారి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎస్. రాయవరం మండలం నందు 2026 -27 సంవత్సరానికి గాని పండ్ల తోటల పెంపకం కార్యక్రమం నందు 55 ఎకరాలలో చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా లింగరాజుపాలెం గ్రామంలో కొబ్బరి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఉపాధి హామీ పథకం నందు 13 రకాల పండ్ల తోటల పెంపకం చేయడం జరుగుతుందని, కార్యక్రమాన్ని సన్న, చిన్నకారు రైతులు అందరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## పార్కింగ్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన

**గొలుగొండ ,జూన్ 25 , ప్రభాతవార్త:**



మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వాహన పార్కింగ్ షెడ్ నిర్మాణ పనులకు జడ్పిటిసి వెంకటగిరి బాబు ఎంపీపీ గజ్జలకు మణికుమారితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతుం దన్నారు. ఉద్యోగులు ప్రజాప్రతినిధులు ప్రజలు తమ వాహనాలను బయట విరివిగా పార్కింగ్ చేస్తున్నారని ఎదుట నిర్మాణం పూర్తయితే వాహనాలన్నీ ఒకేచోట ఉండేలా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఎంపీపీ గజ్జలకు మణికుమార్ ఎంపీడీవో గొల్లబాల శ్రీనివాసరావు, ఏవో మహేశ్వర రావు మండల పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

### రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు

**పాయకరావుపేట జూన్ 25,ప్రభాతవార్త :**



ప్రధానమంత్రి అను సుచిత్ జాతి అభ్యుదయ్ యోజన పథకం ద్వారా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) స్వయం సహాయక సంఘాల(ఎస్ హెచ్‌జి) సభ్యులకు అందజేసేసబ్సిడీ రుణాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలనిరాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పీఎం అజయ్ ఉన్నతి పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ మహిళలకు సగం సబ్సిడీపైమంజూరైన రూ.4.5 లక్షల విలువ గల చెక్కులను పార్టీ శ్రేణులతో కలిసిఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూప్రధాన మంత్రి అజయ్ పథకం ద్వారా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) స్వయం సహాయక సంఘాలలో సభ్యత్వం కలిగిన ఎస్సీ,ఎస్టీ మహిళలకు అందజేసే సబ్సిడీ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల మహిళా సమాఖ్య సహాయ ప్రాజెక్టు మేనేజర్ (ఏపీఎం) ఆర్.శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి అజయ్ పథకం ద్వారా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్ డిఏ) నుంచి మండలంలోని 4 డ్వాక్రా సంఘాల ఎస్సీ,ఎస్టీ మహిళలకు సగం సబ్సిడీపై 4.5 లక్షల రూపాయల రూరల్ మంజూరైనట్లు తెలిపారు.ఇందులో మండలంలోని పెంటకోట వివో 2 (విలేజ్ ఆర్గనైజర్) లో గల శ్రీ వెంకటేశ్వర ఎస్ హెచ్ జి డ్వాక్రా మహిళ జల్లూరి శైలజకు కూరగాయల వ్యాపారం నిమిత్తం రూ.ఒక లక్ష, సత్యవరం వివో 1 (విలేజ్ ఆర్గనైజర్)లో థెరిసా డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు పడితి మహాలక్ష్మికి కిరాణా షాపున ఏర్పాటుకు రూ.ఒక లక్ష, పెద్ద రామభద్రపురంలోని శరణ్య డ్వాక్రా మహిళ బోడపాటి దివ్యభారతికి ఫ్యాన్సీ షాపునకు రూ.1.50 లక్షలు,అరట్లకోటలో గల విజయమ్మ డ్వాక్రా సంఘం సభ్యురాలు జిగటాల లతకు బియ్యం షాపు ఏర్పాటుకు లక్ష రూపాయలు వెరసి రూ.4.5 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు.ఈ పథకం ద్వారా రుణాలు పొందిన ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు సుమారు రూ.2 లక్షల మేర సబ్సిడీ లబ్ధి చేకూరుతుందని మండల మహిళా సమాఖ్య సహాయ ప్రాజెక్టు మేనేజర్ (ఏపీఎం) ఆర్.శ్రీనివాస రావు తెలియజేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చించలపు ప్రదీప్(పద్దు) యాళ్ల వరహాలు బాబు, శ్రీరాంపురం పిఏసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీను, టిడిపి నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్ రమా కుమారి,ఆ పార్టీ నాయకులు నాగేశ్వరావు,కలిగట్ల శ్రీను,కట్టా శ్రీను, పేర్రాజు,కుమార్, మండల మహిళా సమాఖ్య క్లస్టర్ కోఆర్డినేటర్లు(సీసీ) దేవత రెడ్డి, వీర్రాజు నాయుడు, విజయలక్ష్మి,నాగలక్ష్మి సహ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒక వ్యక్తి మృతి

**(ఎస్. రాయవరం, జూన్ 25, ప్రభాతవార్త ):**



ద్విచక్ర వాహనం అదుపుతప్పి గొంప అప్పారావు మృతి చెందారని ఎస్ ఐ రమేష్ తెలియజేశారు. వివరాల్లోకి వెళితే.. మండలంలో గుర్రాజుపేట గ్రామం నకు చెందిన గొంప అప్పారావు తండ్రి బంగారి వయసు 42,తన గ్రామం నుండి ఉదయం బయలుదేరి వెళుతుండగా తన యొక్క హీరో హోండా స్ప్లెండర్ ఏపీ 31 జిఐ 0665 బండి పై వెళుతూ పెట్రోల్ కొట్టించుకుందామని ఉద్దేశంతో,రేవు పోలవరం రోడ్డు వైపు వెళ్తూ ఉండగా తన యొక్క బండి సైడ్ స్టాండ్ రోడ్డుకు తగిలి అదుపు చేసుకోలేక రోడ్డు పక్కనే ఉన్నటువంటి కరెంటు స్తంభానికి ఢీ కొట్టి పడిపోవడంతో తలకు రోడ్డు బలముగా తగలడంతో అధిక రక్తస్రావం జరగడంతో హాస్పిటల్ తీసుకొని వెళ్ళగా హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు అంతా కృషి చేద్దాం : సీఐ



**పాయకరావుపేట జూన్ 25, ప్రభాతవార్త :**

జీవితాలను సర్వనాశనం చేసే మాదకద్రవ్యాల నిర్మూలనకు అంతా కృషి చేయాలని స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (ఎస్ హెచ్ఓ) ఎం.వినోద్ బాబు విజ్ఞప్తి చేశారు .మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగాగురువారం ఆయన స్థానిక కార్తికేయ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గంజాయి నిర్మూలన, వ్యసనాలు,సైబర్ నేరాలు,మహిళలపై జరుగుతున్న అన్యాయాలు సహా పోక్సో (పిఓసిఎస్ఓ) చట్టంపై తదితర కీలక అంశాలపైవిస్తృత స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగాసర్కిల్ ఇన్స్పెక్టర్ (ఎస్ హెచ్ ఓ) ఏం.వినోద్ బాబు మాట్లాడుతూ, విద్యార్థి దశ వారి జీవితానికి చాలా కీలకమన్నారు.ఈ సమయంలో క్షణికావేశంలో లేదా స్నేహితుల ప్రభావంతో తప్పుడు మార్గాల్లోకి వెళ్లవద్దని సూచించారు.గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగంపై ఉక్కు పాదం మోపినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సహ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**అగనంపూడి, ప్రభాత వార్త:**



అగనంపూడి శాంతి నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు సత్యనారాయణ ఆచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కె చా రీ దంపతులు, కమిటీ ప్రతినిధులు నర్సింగరావు, కృష్ణారావు, సత్యనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాతమాల్లంపేటలో రైతులకు వరి విత్తనాల పంపిణీ



**గొలుగొండ, జూన్ 25, ప్రభాతవార్త:**

పాతమాల్లంపేట పంచాయతీలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ నిర్వహించారు ఖరీఫ్ ప్రారంభం కావడంతో వరి విత్తనాలను మాజీ సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి రైతులకు అందజేశారు. మాట్లాడుతూ రైతు లకు అనువుగా సకాలంలో అవసరమయ్యే విత్తనాలు ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. ముందుగానే వరి విత్తనాలు పంపిణీ చేపట్టడంతో సిద్ధం చేసుకున్న వర్మాల్లో విత్తనాలు వేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రవణమ్మ, వ్యవసాయ సహాయకురాలు విజయ , గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పిల్లలకు బ్రాండిక్స్ ‘ జూనియర్ స్కాలర్‌షిప్’ కిట్లు

### కార్యక్రమంలో పాల్గొన్న బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి




**( అచ్యుతాపురం, జూన్ 25, ప్రభాతవార్త ) :**

సామాజిక బాధ్యతలో భాగంగా బ్రాండిక్స్ ఇండియా సంస్థ ప్రతి ఏటా నిర్వహించే ‘జూనియర్ స్కాలర్‌షిప్’ విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి పి. దొరస్వామి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కూల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన బలం అని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ చిన్నారి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో సంస్థ ఉద్యోగుల పిల్లలకు ప్రతి సంవత్సరం విద్యా సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు.ఈ పథకం కింద బ్రాండిక్స్ పరిధిలోని అన్ని యూనిట్లలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు మొత్తం 8,853 మందికి స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, వాటర్ బాటిళ్లు, కంపాస్ బాక్సులు తదితర విద్యాసామగ్రిని ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.ఉద్యోగుల పిల్లల విద్యాభివృద్ధి కోసం ‘జూనియర్ స్కాలర్‌షిప్’లతో పాటు, ఇంటర్, డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ‘సీనియర్ స్కాలర్‌షిప్’లను కూడా అందిస్తున్నామని దొరస్వామి వెల్లడించారు. విద్యతో పాటు ఉద్యోగులు, పరిసర గ్రామీణ ప్రజల ఆరోగ్యంపై కూడా సంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా ఉచిత కంటి పరీక్షలు, వైద్య శిబిరాలను నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.కార్యక్రమంలో బ్రాండిక్స్ మహిళా ఉద్యోగులు, ఉన్నతాధికారులు, పరిపాలనా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : సీఐ

**గొలుగొండ, జూన్ 25, ప్రభాతవార్త:**



సైబర్ నేరాలు ఆన్లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ అన్నారు. నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ పి రామారావుతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాదకద్రవ్యాల నిర్మూలన సైబర్ నేరాల నివారణ, మహిళలపై జరిగే నేరాల నివారణ, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రహదారి నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రమాదాలకు గురికావద్దన్నారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి, అనుమానాస్పద కార్యకలాపాలు కంటపడితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర సేవల నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సిబ్బందితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించేందుకే ఎంపీ కార్యాలయం ప్రారంభం



### అరకు ఎంపీ డా.గుమ్మ తనుజారాణి

అరకులోయ, జూన్ 25, ప్రభాతవార్త

అరకు పార్లమెంటు పరిధిలో ఉన్న అరకు లోయ, పాడేరు నియోజకవర్గం గిరిజనులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకుగాను పార్లమెంట్ కేంద్రమైన అరకులోయలో ప్రత్యేకంగా ఎంపీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనుజారాణి తెలిపారు. గురువారం అరకులోయలోని మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కార్యాలయంలో అరకు ఎంపీ నూతన కార్యాలయాన్ని ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజ రాణి, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు, మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, వైసీపీ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు, శృంగవరపు కోట నియోజకవర్గం పరిశీలకులు కె భాగ్యలక్ష్మి, అరకు పార్లమెంటు పరిశీలికలు చింతలపూడి వెంకట రామయ్య, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి దేవి, యువ నేత చెట్టి వినయ్, వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు, మాజీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీ, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి డాక్టర్ తడబారికి సురేష్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అరకు ఎంపీ డా.గుమ్మ తనుజారాణి మాట్లాడుతూ వైసిపి అధినాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో, ఆదేశాల మేరకు గిరిజనులకు మెరుగైన సేవలు అందించేందుకుగాను అరకులోయలో ప్రత్యేకంగా ఎంపీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలియజేశారు. గతంలో ఎంపీలు పార్లమెంట్ కేంద్రంలో ఎంపీ కార్యాలయాన్ని ప్రారంభించలేదని, ఎంపీలు అందుబాటులో ఉండడం లేదన్న పేరు ఉందని, అయితే తన హయంలో దానిని చెరిపి వేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో నూతనంగా ఎంపీ కార్యాలయాన్ని అరకులో ప్రారంభించామన్నారు. పార్లమెంటు లేని సమయంలో అరకు ఎంపీ కార్యాలయంలో వారానికి మూడు రోజులు ఎంపీ చెప్పారు. ఆ సమయంలో వసతి గృహాలను, పాఠశాలలను, కళాశాలలను సందర్శిస్తానన్నారు. తాను అరకు ఎంపీ కార్యాలయంలో ఉన్నప్పుడు గిరిజనులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకు రావచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శెట్టి అప్పాలు, దూరియా ఆనంద్, వైసిపి జిల్లా మాజీ యువజన విభాగం అధ్యక్షులు ఎల్ బి కిరణ్ కుమార్, వైఎస్ఆర్సిపి అరకు పార్లమెంట్ సోషల్ మీడియా ప్రతినిధి మొశ్య రంజిత్ కుమార్, గుడివాడ ప్రకాష్, డి జె బాలు, గురు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

### ఆరోగ్యశ్రీ డబ్బులు వెంటనే తమ ఖాతాలో జమ చేయాలి : ఏఐటియుసి, సీటు డిమాండ్

పాడేరు,జూన్25,ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జి.జి.హెచ్.) నందు పని చేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి అమర్, జల్లి రాజబాబు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సుందర రావు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా యూనియన్ అమర్ మాట్లాడుతూ జి.జి.హెచ్ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి నాలుగు నెలల నుంచి బకాయి జీతాలు ఉన్నాయని అలానే ఆరోగ్య శ్రీ కి సంబంధించిన డబ్బులు తమ ఖాతాలో జమ చేయలేదని అలానే ఎఫ్.ఆర్.ఎస్‌లో సాంకేతిక లోపాలు వలన విధులు నిర్వహించినప్పటికీ అటెండెన్స్ నమోదు కావట్లేదని అన్నారు. అదేవిధంగా సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ పది సంవత్సరాల పైబడి పని చేస్తున్న కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, పర్మినెంట్ ఉద్యోగులు మాదిరిగా కొనసాగించాలని వారికి అందుతున్న అన్ని రకాల సౌకర్యాలు కూడా వీరికి అందాలని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ అమలు చేయట్లేదని అన్నారు. అదేవిధంగా సరిపడా సిబ్బంది లేకపోవడం వలన తీవ్రమైన ఒత్తిడికి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే జీజీహెచ్ ఆసుపత్రి నందు సరిపడా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై సంబంధిత అధికారి అయిన సూపరెంటెంట్ వారికి తమ బాధలు తెలుపుతున్నప్పటికీ సమస్యలు పరిష్కరించమని వేడుకుంటున్నప్పటికీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి కనబరచటం జరుగుతుందని వాపోయారు. కావున తక్షణమే బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని, ఆరోగ్యశ్రీ డబ్బులు తమ ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున ఆందోళనకి దిగుతామని హెచ్చరించారు. మెడికల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సునీత, ఆనంత్,మాయావతి,అన్నపూర్ణ,లవకుశ, సత్య, మురళిమోహన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ కార్యక్రమంపై పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు



పాడేరు,జూన్25, ప్రభాతవార్త:

భారత ప్రభుత్వ "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా గురువారం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు ఆర్థిక నష్టాల గురించి వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని సూచించారు. అనంతరం కళాశాల విద్యార్థులందరితో "మాదక ద్రవ్యాలను వినియోగించము, ఇతరులను కూడా వాటి నుండి దూరంగా ఉంచేందుకు కృషి చేస్తాము" అనే ప్రతిజ్ఞ చేయించబడింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మత్తు పదార్థాల నిర్మూలనకు తమవంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి.వి. వి.ఎస్.ఎన్. ఆచారి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్--ఇన్స్పెక్టర్, టి.కేశవ హిరణ్, ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్, పి.లక్ష్మి, ప్రొహిబిషన్ అండ్ సిబ్బంది, ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డా.వి.చిట్టిబాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.గౌరీశంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత

### నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు,జూన్25,ప్రభాతవార్త:



జిల్లాలో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి టి.నిశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏఆర్ఓస్, ఏ ఇఆర్ఓస్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమాజంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ తక్కువ స్థాయిలో పూర్తయిందని పేర్కొన్న ఆమె, మిగిలిన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఇంటింటికీ ఫారాల పంపిణీతో పాటు ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పించి, ఫారాల పూరణలో సహకారం అందించాలని తెలిపారు. పూర్తి చేసిన ఫారాల డిజిటలైజేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, ఓటర్ మ్యాపింగ్‌లో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 2002 ఓటరు జాబితాను ఆధారంగా తీసుకుని వివరాలను సరిచూసి, అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చాలని ఆదేశించారు. మరణించినవారుజాబితా లో ఉన్న,ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదు అయినవారు, గుర్తింపు వివరాలు అందుబాటులో లేని ఓటర్ల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని తెలిపారు. ఈ ప్రక్రియలో కుటుంబ సభ్యులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించి అపోహలకు తావులేకుండా వ్యవహరించాలని సూచించారు. మేపింగ్ చేసే విషయంలో బిఎల్ఓ ఒకటికి రెండుసార్లు సరిచూసి మ్యాపింగ్ చేయాలని జిల్లాలో చేర్పించేసినప్పుడు ఎక్కువ శాతం తప్పులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని అలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తిగా భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న అధికారిక కార్యక్రమమని, రాజకీయ జోక్యానికి అవకాశం ఉండకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, జిల్లా రెవెన్యూ అధికారి ఏంవి ఎస్ లోకేశ్వరరావు,ఆర్డిఓ భుజంగరావు,11 మండలల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన యువతకు నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ టి.నిశాంతి



పాడేరు,జూన్25,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 24 వ తేది బుధవారం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని, అర్హులైన అభ్యర్థులను ఉద్యోగాలకు వారి కంపినిలలో పనిచేయుటకు ఎంపిక చేశారు. ఈ జాబ్ మేళా ద్వారా వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించిన యువతీ యువకులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కలెక్టరేట్ కార్యాలయంలో నియామక పత్రాల పంపిణీ చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో నైపుణ్య అభివృద్ధి సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగం లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉద్యోగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారం ఈ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, జి. ప్రశాంత్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన గిరి ప్రతిభ పురస్కారాలు -2026

### జిల్లాలో పదవ తరగతిలో టాపర్లకు నగదు ప్రోత్సాహ బహుమతి అందజేసిన జిల్లా కలెక్టర్ టి.నిశాంతి



పాడేరు,జూన్25, ప్రభాతవార్త

ప్రభుత్వ గిరిజన సంక్షేమ బీఈడీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన గిరి ప్రతిభ పురస్కారాలు- 2026, కార్యక్రమం ద్వారా జిల్లాలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచినటువంటి అల్లూరి జిల్లా గిరిజన బిడ్డలను భద్రాచలం బిఈడి కళాశాల పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. గురువారం ఉదయం స్థానిక కాపీ హౌస్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజా నా చేసి, జిల్లాలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రంతో పాటు జ్ఞాపికలు నగదు బహుమతి, దుస్సాలువతో విద్యార్థులకు వారి తల్లితండ్రులకు వారు చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫస్ట్ సాధించిన విద్యార్థి ఉబ్బేటి దీపక్‌కు పదివేల రూపాయలు నగదు రెండవ టాపర్‌గా నిలిచిన కుర్ర తేజశ్రీ కు ఎనిమిది వేల రూపాయలు మూడవ టాపర్గా నిలిచిన సాంగుల సాయి జ్యోతికి ఐదువేల రూపాయలు నగదు బహుమతి జ్ఞాపిక ప్రశంస పత్రం, దుస్సాలవలతో సత్కరించారు.అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11 మండలాలలో టాపర్స్ గా నిలిచిన అనంతగిరి చెర్ర నర్సింగరావు అరకు వ్యాలీ పెట్టేది సమీరా చల్లంగి అనూష హుకుంపేట పాంగి రోహిణి పెద్దబయలు జర్సింగి ఏలియా మున్నింగపుట్టు మండి త్రిష జిమాడుగుల సాగిన నాని చింతపల్లి నందుల కొయ్యూరు జి సంతోష్ జీకే విధి కోయం సలోమి వీరికి రెండు వేల రూపాయలు నగదు బహుమతి దుస్సాలువ జ్ఞాపకతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారికి కూడా ఘన సన్మానం చేయడం జరిగింది.అల్లూరి జిల్లాలో సత శాతం ఉత్తీర్ణత సాధించిన జిటిడబ్ల్యూఎస్ స్కూల్ పనస పుట్టు పాఠశాలకు ఉత్తమ ప్రతిభను కనపరిచిన పాఠశాలగా గుర్తించి ప్రత్యేక అవార్డును అందించారు జిల్లా ఫస్ట్ టాపర్ కు భద్రాచలం పూర్వ విద్యార్థి జి. దాలి బాబు సిఐ రెండవ జిల్లా టాపర్ కు భద్రాచలం పూర్వ విద్యార్థి ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు తృతీయ జిల్లా టాపర్ కు భద్రాచలం పూర్వ విద్యార్థి, ఏపీఎఫ్డీసి డివిజనల్ మేనేజర్ గెమ్మెలి కృష్ణబాబు నగదు ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి లో ప్రతిభను కనపరిచిన గిరిజన బిడ్డలను గుర్తించి నగదు ప్రోత్సాహాన్ని ప్రశంస పత్రాన్ని దుస్సాలులతో వారి తల్లిదండ్రులకు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారిని సన్మానించాలని ఒక గొప్ప ఆలోచన కలిగిన ఓల్డ్ స్టూడెంట్స్‌ను ప్రత్యేకంగా అభినందించారు.కృషి పట్టుదల విధేయతతో మీరు విజయాన్ని సాధించి జిల్లాలో టాపర్స్‌గా నిలబడి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కుటుంబ సభ్యులకు మంచి పేరుని తీసుకువచ్చారని, విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సుదూర ప్రాంతం నుండి ఈ కార్యక్రమానికి విచ్చేసిన భద్రాచలం పూర్వ ప్రిన్సిపల్ డాక్టర్ మారుమూడి ప్రభుదాయాల్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గిరిజన ప్రాంతం పట్ల ఉపాధ్యాయ విద్య పట్ల ప్రభు దయాల్ వారి యొక్క కృషి ఎనలేనిదని వారి సేవలను ఈ సందర్భంగా ప్రసంశించారు. ప్రభుత్వ బీఈడీ కళాశాలలో చదివి ఉన్నతమైన ఉద్యోగాలను చేస్తున్న అందరిని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. అలాగే అల్లూరి జిల్లాలో విద్యార్థులకు మంచి సేవను అందించే ఉపాధ్యాయులు ఎవరైనా ఉన్నారంటే కచ్చితంగా భద్రాచలం బిఈడిలో చదివిన ఉపాధ్యాయులు మాత్రమే అని తెపారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకఅతిథిగా విచ్చేసిన డాక్టర్ మారుమూడి ప్రభ దయాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో చదివినప్పుడు వారు ఉన్నతమైన శిఖరాలను అందుకోవచ్చని ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేసి సంస్థలకు పాఠశాలకు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని, భావితరాలకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు జీ.దాలిబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ గెమ్మెలి కృష్ణ బాబు, డివిజనల్ మేనేజర్ పట్టాసి చలపతిరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కొరవంగి సింహాచలం, మండల విద్యాశాఖ అధికారి చోడవరం అలాగే పూర్వ విద్యార్థులు జి.ఉమామహేశ్వరరావు, మస్త్య కొండబాబు, జన్ని రాంబాబు, నాగరాజు పడాల్, వెచంగి ప్రసాద్, మజ్జి ప్రశాంత్, దయానిది, ఈశ్వరరావు, గోపాల రాజు, సోంబాబు, ఉత్తమ ప్రతిభ కనపరిచిన ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేశారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా అదనపు ఎస్పీ శృతి



పాడేరు,జూన్25, ప్రభాతవార్త:

జిల్లా నూతనంగా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా వై.శృతి బుధవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె గురువారం ఉదయం జిల్లా టీ.నిశాంతిని కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్‌లో ఆమె మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అదనపు ఎస్పీ, కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి భేటీలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, పోలీస్ శాఖ పరంగా చేపట్టాల్సిన పరిపాలనా పరమైన అంశాలపై వారు కాసేపు చర్చించారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

అరకులోయ, జూన్ 25, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వైసిపి పార్టీ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి డాక్టర్ తడబారికి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. చోడవరం డివిజన్ సోషల్ అటవీశాఖ సహకారంతో అల్లూరి జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన, గురువారం మాజీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీతో కలిసి అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు రోజులుగా సమాజానికి ఎంతో ఉపయోగకరమైన మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నట్టు తెలియజేశారు . దీనిలో భాగంగానే కళాశాల వద్ద మొక్కలను నాటి, విద్యార్థులకు అవగాహన పరిచినట్లు చెప్పారు. మొక్కలు నాటడం, పెంచడం వలన పర్యావరణ పరిరక్షణతో పాటు మానసిక, శారీరక, ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. మానవ మనుగడకు మొక్కలు అత్యంత అవసరమని చెప్పారు . ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించి భవిష్యత్ తరాలకు పచ్చని ప్రపంచాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మాపురంలో సాధారణ నిధులతో మిషన్ బోర్




అరకులోయ, జూన్ 25, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ కేంద్రంలో సాధారణ నిధులతో 250 అడుగుల లోతు లో మిషన్ బోర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆ పంచాయతీ అభివృద్ధి అధికారి ఏ వై పాత్రుడు తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పద్మాపురం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారాని కి గాను 250 అడుగుల లోతులో మిషన్ బోరును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇక్కడి నుండి పైప్ లైన్ ద్వారా తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ పరిధిలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. దీనిలో భాగంగానే తాగునీటి సమస్య పరిష్కారానికి మిషన్ బోరు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా యండపల్లివలస గ్రామం లో ఉన్న దంపింగ్ యార్డును శుభ్రం చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పద్మాపురం కు వెళ్లే మార్గ మధ్యలో సీసీ రోడ్డును ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కటిగా చేపడుతూ మేజర్ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి ఏవై పాత్రుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీరో ఎంఎంఆర్ (మాతృ మరణాల రహిత) పైలట్ ప్రాజెక్టుపై జిల్లా కలెక్టర్ టి.నిశాంతి సమగ్ర సమీక్ష

పాడేరు,జూన్25,ప్రభాతవార్త



జీరో ఎంఎంఆర్ (మాతృ మరణాల రహిత) పైలట్ ప్రాజెక్టుపై జిల్లా కలెక్టర్ టి.నిశాంతి కలెక్టర్ ఛాంబర్ నుంచి వర్చువల్ విధానంలో వైద్య అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. 100శాతం సంస్థాగత ప్రసవాలు, గర్భిణీల ముందస్తు నమోదు, హై-రిస్క్ గర్భిణీల గుర్తింపు, నిరంతర పర్యవేక్షణ, నాణ్యమైన గర్భధారణ సేవలు, బర్త్ వెయిటింగ్ హాల్స్‌లో చేరికల పెంపు, మారుమూల గిరిజన ప్రాంతాల్లో గర్భిణీలపై ప్రత్యేక నిఘా వంటి అంశాలపై చర్చించారు. పివిటిజీ గర్భిణీలను ప్రసవ తేదీ కి ముందుగానే గుర్తించి వైద్య కేంద్రాలకు తరలించడం ద్వారా డోలీ మోత వంటి అత్యవసర పరిస్థితులను నివారించాలని సూచించారు. అలాగే గ్రామస్థాయి పర్యవేక్షణ, అంబులెన్స్ సేవల వినియోగం, కుటుంబ సభ్యుల్లో అవగాహన పెంపు, శాఖల మధ్య సమన్వయం మరియు సకాలంలో వైద్య సేవల అందింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ టీ ప్రతాప్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అఖిల్ అన్ని 11 పీహెచ్‌సీల వైద్యాధికారులు, ఫీల్డ్ సిబ్బంది, డీఎంహెచ్‌వో, ఏడీఎంహెచ్‌వో ఏహెచ్ చింతపల్లి వైద్యులు పాల్గొన్నారు.




## గిరిజన హక్కులు,చట్టాల పరిరక్షణకై వైసిపి పోరాటం

### అరకు ఎంపీ - డాక్టర్ గుమ్మ తనూజా రాణి



అరకలోయ, జూన్ 25, ప్రభాతవార్త

గిరిజనుల హక్కులు చట్టాలు పరిరక్షణకే వైసీపీ నిరంతరం పోరాటం చేస్తుందని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజరాణి స్పష్టం చేశారు. గురువారం అరకులోయలో నూతనంగా అరకు ఎంపీ కార్యాలయాన్ని ఆమె వైసీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి హక్కులు, చట్టాలు పరిరక్షణకై వైసిపి నిరంతర పోరాటం చేస్తుందని తెలియజేశారు. నాడు వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బాక్సైట్ జీవో 97ను రద్దు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా అరకు ఎంపీ గుర్తు చేశారు. పార్లమెంటు సాక్షిగా జిఓ నెంబర్ 3 పై 9 సార్లు ప్రస్తావించడం జరిగిందని చెప్పారు. అలాగే 1 బై 70 గురించి కూడా ప్రస్తావించాన్నారు. ఆదివాసీల హక్కులు చట్టాల పరిరక్షణ గురించి భవిష్యత్తులో కూడా పార్లమెంటులో ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న సర్వేలను ఆమె ఖండించారు . ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వసతి విగ్రహాల్లో జరుగుతున్న విచారకర సంఘటనలపై ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రాబోయే స్థానిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు విజయ దుందుభి మ్రోగిస్తారని అన్నారు. అదేవిధంగా 2029లో జరగబోయే ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్సిపి అత్యధిక సీట్లను కైవసం చేసుకుంటుందని, కడప తరువాత అరకు, పాడేరు నియోజకవర్గాల్లో అత్యధిక మెజార్టీ వస్తుందని చెప్పారు. అరకు, పాడేరు నియోజకవర్గాలు వైసీపీకి కంచుకోట అని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ గతం లో కంటే మరింత బలపడిందని పేర్కొన్నారు. ప్రతి పక్షాలు వైసీపీని లేకుండా చేయాలని పగటి కలలు కంటున్నాయని విమర్శించారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు అరకులో ఎంపీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. పార్లమెంటు లేని సమయంలో వారంలో మూడు రోజులు అరకు ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందు బాటులో ఉంటామని చెప్పారు. కాగా గత రెండు సంవత్సరాల్లో గిరిజన ప్రాంతాలకు 10 అంబులెన్సులు అందించినట్లు తెలిపారు. 20 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. తారాబు వాటర్ ఫాల్స్ అభివృద్ధికి రాజ్యసభ సభ్యుల నిధుల నుంచి 5 కోట్లు నిధులు తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ఎంపీ, సిఎస్ఆర్ నిధుల నుండి అరకు, పాడేరు నియోజకవర్గాల్లో 36 పాఠశాలలకు ఆర్వో ప్లాంట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమ సమస్యలపై వైసీపీ ముందుండి స్పందిస్తుందని తెలిపారు. అరకు పార్లమెంటు పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టూరిజం, వైద్యం, ఆరోగ్యరంగాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అందాల అరకులోయలో అధ్వాన్న పరిస్థితులు

### అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టండి : మాజీ మంత్రి బాలరాజు

అరకులోయ, జూన్ 25, ప్రభాతవార్త



ప్రపంచ పర్యాటక పఠంలో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకున్న అందాల అరకు లోయలో ప్రస్తుతం అధ్వాన్న పరిస్థితులు దర్శనమిస్తున్నాయని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అరకులోయ విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పర్యాటకం పేరుతో విస్తృత ప్రచారం చేస్తుందని, అయితే ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. ప్రకటనలకు తగ్గట్టు పని చేయడం లేదని వాపోయారు. ముఖ్యంగా అరకు పేరుని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారే తప్పా అందుకు తగ్గ అభివృద్ధిని జరగడం లేదని చెప్పారు. అరకులోయలో ప్రస్తుతం అధ్వాన్నంగా ఉన్న పరిస్థితిలే అందుకు నిదర్శనమన్నారు. ఎక్కడ పడితే అక్కడే చెత్తా, చెదారాలు దర్శనమిస్తున్నాయని, ముఖ్యంగా అనారోగ్యానికి గురి చేసే వయ్యారి భామ మొక్కలు ప్రధాన రహదారిలో డివైడర్ల మధ్య విపరీతంగా పెరుగుతున్నాయని, అయినప్పటికీ అధికారులు తమకేమీ పట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఇది చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. ఎక్కడ చూసినా అపరిశుద్ధ్యమే కనిపిస్తుందని, ఒక్కో చోట దుర్వాసనను కూడా వెదజల్లుతున్నాయని తెలియజేశారు. సుదూర ప్రాంతాల నుండి అరకు అందాలను తిలకించడానికి విచ్చేస్తున్న పర్యాటకులకు కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదని విమర్శించారు. పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేపట్టడం లేదన్నారు. ఎంతసేపు ప్లాస్టిక్ ను నిషేధిద్దాం, మొక్కలను పెంచుదాం, పర్యావరణాన్ని కాపాడుదాం అని ప్రకటనలు చేస్తున్నారే తప్పా ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని పేర్కొన్నారు. చివరికి వీధిలైట్లును ఏర్పాటు చేయలని పరిస్థితిలో కూటమి ప్రభుత్వ అధికారులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు కూడా పిచ్చి మొక్కల మధ్య దర్శనమిస్తున్నాయని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు బాధ్యతతో వ్యవహరించి అందాల అరకులోయను మరింత అందంగా తీర్చి దిద్దాలన్నారు. హైవేకు అనుకొని ఉన్న గ్రామాలకు సరైన ప్రాంతంలో కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని, పర్యాటక కేంద్రమైన అరకులోయకు ప్రత్యేకంగా విద్యుత్ వెలుగుల్లో కనెక్టివిటీని ఏర్పాటు చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు శెట్టి వెంకటరావు, బూర్జ సుందరరావు, కృష్ణ పాల్గొన్నారు.

## అరకులోయలో టిఆర్ఎన్‌హెచ్ఆర్ఏసిపి సమావేశం



అరకు రూరల్, జూన్ 25, ప్రభాతవార్త


అరకులోయ గిరిజన భవన్ కార్యలయంలో గురువారం టిఆర్ జాతీయ మానవ హక్కుల అవినీతి, నిరోధక సంఘం ప్రత్యేక సమావేశం జరిగింది. టిఆర్ఎన్‌హెచ్ఆర్ఎసిఎ అరకులోయ మండలం చైర్మన్ వంతల ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆ సంఘం వ్యవస్థాపకులు, డైరెక్టర్ తరమంగి మత్స్యరాజు, బోర్డు డైరెక్టర్ వంతల సన్ని బాబు, అల్లూరి జిల్లా చైర్మన్ లకే రామకృష్ణ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అవినీతి రహిత, నేర రహిత సమాజం కోసం సామాన్యుల భాగస్వామ్యంతో పనిచేయడమే తమ సంఘం ప్రధాన లక్ష్యమని వారు సమావేశంలో పేర్కొన్నారు. అవినీతిని అరికట్టడానికి, పౌరుల ప్రాథమిక హక్కులను రక్షించ డానికి తమ సంఘం పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎన్‌హెచ్ఆర్ఏసిఏ దుంబ్రిగూడ మండలం చైర్మన్ వంతల బైరాగి, అరకులోయ మండలం మహిళా విభాగం చైర్మన్ వంతల గౌతమి, వైస్ చైర్మన్ తాంగుల సుమిత్ర, అనంతగిరి మండల చైర్మన్ రవి, వైస్ చైర్మన్ దుక్కు మూడు మండలాల కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు పాల్గొన్నారు.

## గంజాయి మరియు డ్రగ్స్ రహిత సమాజ స్థాపనే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి : జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు,జూన్25,ప్రభాతవార్త



డ్రగ్స్ రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా కేంద్రం పాడేరులో గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ టి.నిశాంతి ముఖ్య అతిథిగా హాజరై, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనే ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ టి.నీశాంతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాలను నిర్వహిస్తూ, గంజాయి, డ్రగ్స్ వంటి నిషేధిత మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, యువతకు అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. గంజాయి



ఒక నిషేధిత మత్తు పదార్థమని, దానిని కలిగి ఉండటం, వినియోగించడం, రవాణా చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల యువత ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని, కుటుంబాలు, సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తూ పాడేరు జిల్లా కేంద్రం శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారీ ర్యాలీ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మానవహారంగా ఏర్పడి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేశారు. ఎఎస్పీ పంకజ్ కుమార్ మీనా, వై.శృతి, అడిషనల్ ఎస్పీ ఎన్‌డిపిఎస్ పైడప్ప నాయుడు, అరకు సిఐ ఎల్.హిమగిరి, డిడి పరిమళ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గౌరీశంకర్‌రావు, వివిధ శాఖల అధికారులు, ఇతర పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

26-6Pg7exHMNWJQE.qxd:26-6Pg7exHMNWJQE.qxd 1/1/02 8:11 AM Page 1



# ముగ్గురు దొంగలు అరెస్టు

## రూ.18 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం



**ఓబులవారిపల్లె, జూన్ 25 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలం వైకోట పంచాయతీ యద్దలవారిపల్లి గ్రామానికి చెందిన అనంతమ్మ, తన అన్న యద్దల ఈశ్వరయ్య నివాసంలో బీరువాలో భద్రపరిచిన సుమారు 10గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన యద్దల మోనిక తన నివాసంలో కబోర్డులో భద్రపరిచిన సుమారు 9 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు స్థానిక పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో రేణిగుంట డిఎస్పి వై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు బృందం కేసును సునాయాసంగా ఈ రెండు దొంగతనాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు ఎట్టికేలకు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. అయితే నిందితులు పొందేటి జ్యోతి ప్రకాష్, ఉమ్మక శివ మనోజ్, నందలూరు కౌశిక్ కుమార్ రెడ్డిలను పట్టుకొని విచారించగా కేసు వివరాలను తెలియజేశారు. ఇందులో మరో నిందితుడు ఎద్దుల అఖిల్ వర్ధన్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీసులు తెలిపారు. అధిక మొత్తంలో బంగారు నగదు లేదా ఇతర విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని పోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన సీఐ శ్రీనివాసులను, పోలీసు బృందాన్ని ఎస్పి అభినందించారు.



# జనసైనికులకు గుడ్‌న్యూస్

## నాగబాబు, బాలినేనికి కీలక బాధ్యతలు



**ఒంగోలు, జూన్ 25 ప్రభాతవార్త:** జనసేన పార్టీలో సంస్థాగత మార్పులకు, భవిష్యత్ వ్యూహాలకు అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. కేవలం ఎన్నికల వేళ మాత్రమే కాకుండా క్షేత్రస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసి, సాధారణ కార్యకర్తలను సైతం రేపటి తరం నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఒక భారీ కార్యచరణను ప్రకటించారు. తన స్వీయ పర్యవేక్షణలో జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీలను నియమిస్తున్నట్లు పవన్ కళ్యాణ్ ట్విట్టర్(ఎక్స్) ద్వారా వెల్లడించారు. 2014 నుంచి ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటూ పార్టీ జెండాను భుజాన మోసిన అసలైన జన సైనికులకు గుర్తింపునిచ్చేలా ఈ కమిటీలు పని చేయనున్నాయి.

**పార్లమెంట్ నుంచి విలేజ్ స్థాయి వరకు పక్కా స్కెచ్:** పార్టీ నిర్మాణంలో ఎలాంటి పక్షపాతం లేకుండా, కేవలం ప్రతిభ, అంకితభావానికే పెద్దపీట వేసేలా పవన్ కళ్యాణ్ ఈ కమిటీల నిర్మాణాన్ని డిజైన్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించడమే ఈ కమిటీల ప్రధాన ఉద్దేశం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కనీసం ముగ్గురు సాధక్స్(సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొన్నారు.) చొప్పున, ఒక సీనియర్ పరిశీలకుడు, స్థానిక అంశాలపై పట్టున్న ముగ్గురు సీనియర్ నాయకులతో కూడిన 28 మంది సభ్యుల భారీ కమిటీ ప్రతి లోక్‌సభ స్థానంలో పని చేస్తుంది. వీరికి సహాయంగా కేంద్ర కార్యాలయం నుంచి ప్రత్యేక సిబ్బంది కూడా ఉంటారు.

**ఎవరు ఏ బాధ్యతకు అర్హులు..? అభ్యర్థుల నుంచి దరఖాస్తులు:** ఈ సరికొత్త పక్రియలో భాగంగా, తొలి నుంచి పార్టీ కోసం కష్టపడిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. నియోజకవర్గాల్లో ఏ కార్యకర్త ఏ స్థాయిలో బాధ్యతలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు..? ఎవరికి ఏ విభాగంలో పట్టు ఉంది..? అనే వివరాలను సేకరించేందుకు 25 పార్లమెంట్ స్థానాలకు ఒక్కో పరిశీలకుడిని నియమించారు. పార్లమెంట్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీలో పని చేసేందుకు ఉత్సాహంగా ఉన్న వారి సమాచారాన్ని వీరు సేకరిస్తారు. ఆ తర్వాతే.. నేరుగా పవన్ కళ్యాణ్ సమక్షంలో అభ్యర్థుల లీడర్‌షిప్ క్వాలిటీస్, నైపుణ్యాన్ని బట్టి తుది బాధ్యతలు కేటాయించనున్నారు. శ్రీకాకుళం వంశీకృష్ణ శ్రీనివాస్, విజయనగరం కొరికాన రవికుమార్, విశాఖపట్నం కొణాల రామకృష్ణ, అరకు కొణిదెల నాగబాబు, అనకాపల్లి పెందెం దొరబాబు, అమలాపురం పంచకర్ల రమేష్‌బాబు, కాకినాడ సామినేని ఉదయభాను, రాజమహేంద్రవరం కొటికలపూడి గోవిందరావు, ఏలూరు బత్తుల బాలరామకృష్ణ, నరసాపురం పంతం నానాజీ, విజయవాడ కందుల దుర్గేష్, మచిలీపట్నం పిడుగు హరిప్రసాద్, గుంటూరు బొలిశెట్టి శ్రీనివాస్, నరసరావుపేట బాలినేని శ్రీనివాసరెడ్డి, బాపట్ల దేవ వరప్రసాద్, ఒంగోలు కిలారు వెంకట రోశయ్య, నెల్లూరు బొమ్మిడి నాయకర్, తిరుపతి లోకం నాగమాధవి, చిత్తూరు పత్సమట్ల ధర్మరాజు, రాజంపేట కల్యాణం శివశ్రీనివాస్, కడప చిలకం మధుసూదన్‌రెడ్డి, కర్నూలు టి.ఉదయ శ్రీనివాస్, నంద్యాల వల్లభనేని బాలశౌరి, హిందూపురం చిల్లపల్లి శ్రీనివాసరావు, అనంతపురం వేములపాటి అజయ్‌కుమార్. సాధారణంగా ప్రాంతీయ పార్టీలో పదవులు పెంపకం అనేది కేవలం సిఫార్సులు, పైస్థాయి పరిచయాల ఆధారంగా జరుగుతుంటుంది. కానీ, పవన్ కళ్యాణ్ ఏరికోరి సమాచార సేకరణ కమిటీలను వేయడం వెనుక ఒక పెద్ద రాజకీయ వ్యూహం ఉంది. క్షేత్రస్థాయిలో కష్టపడిన నిజమైన కేడర్‌ను గుర్తించి వారికి పదవులు ఇస్తే.. పార్టీ పునాదులు మరింత గట్టిపడతాయనేది జనసేనాని ఆలోచన. ఈ సరికొత్త ప్రయోగం రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తుందో చూడాలి.

# నేటి నుంచి రొట్టెల పండుగ

- దేశ విదేశాల నుంచి కదిలి వస్తున్న భక్తజనం
- భక్తులతో కళకళలాడుతున్న దర్గా ప్రాంగణం



**నెల్లూరు (కలెక్టరేట్), జూన్ 25 ప్రభాతవార్త:** మతసామరస్యానికి ప్రతీకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు సర్వం సిద్ధమైంది. కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. భక్తజన కోర్కెల తరంగాలతో స్వర్ణాల చెరువు సరికొత్త శోభను సంతరించుకుంది. నేటి నుంచి ఈనెల 30 వరకు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ విదేశాల నుంచి భక్తజనం తరలి రావడంతో దర్గా ప్రాంగణం భక్తులతో కళకళలాడుతుంది. ఈనెల 26వ తేదీ సంధల్ మాల్, 27న గంధ మహోత్సవం, 28న రొట్టెల పండుగ, 29న తహలీల్ ఫాతేహ, 30న ముగింపు వేడుకలతో రొట్టెల పండగ ముగియనుంది. రొట్టెల పండుగకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎస్పీ అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్పొరేషన్ నందన్ నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# ఒంగోలులో ఎసిబి సోదాలు

- మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారుల ఇళ్లలో తనిఖీలు...

## 13 మందిపై కేసులు



**ఒంగోలు (క్రైమ్), జూన్ 25 ప్రభాతవార్త:** ఒంగోలు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో జరిగినట్లు ఆరోపణలు ఉన్న అవినీతి, అక్రమాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దూకుడు పెంచింది. విభాగానికి చెందిన 13 మంది అధికారులు, ఉద్యోగులపై కేసులు నమోదు చేసిన ఏసీబీ అధికారులు గురువారం తెల్లవారుజాము నుంచే వారి నివాసాలపై ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఒంగోలు ఇన్‌చార్జి డీఎస్పీ రామకృష్ణుడు పర్యవేక్షణలో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ప్రత్యేక బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. సోదాల్లో కీలక పత్రాలు, బ్యాంకు లావాదేవీల వివరాలు, ఆస్తులకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు సమాచారం. గత మార్చి నెలలో రాష్ట్రవ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ విభాగాలపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఆ సమయంలో ఒంగోలు టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న టీపీఎస్ షేక్ రసూల్, వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ కార్యదర్శులు మూల రఘురాం ప్రకాష్ రెడ్డి, కాకర్ల మణిరావు, కాసినబోయిన ముఖేష్ కుమార్, బక్కమంతుల ప్రవీణ్ కుమార్, పుల్లేటికుర్తి తరుణ్ కుమార్, దీపావత్ రవికుమార్, బలగాని శరత్, ద్వారశీల శశినాద్ రావు రెడ్డి, కనగల లక్ష్మీపావని, గండు శ్రీకాంత్, వల్లభుని పార్థివ్ హర్ష, దేవరపల్లి శశిధర్‌ల వ్యవహారాలపై విచారణ చేపట్టారు. భవన నిర్మాణ అనుమతులు, లేఔట్ల క్రమబద్ధీకరణ, అక్రమ కట్టడాల అనుమతుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తించిన అధికారులు పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. విచారణలో లభించిన ఆధారాలు, రికార్డుల పరిశీలన అనంతరం సంబంధిత 13 మందిపై కేసులు నమోదు చేయడానికి అనుమతులు లభించడంతో ఏసీబీ బృందాలు రంగంలోకి దిగాయి. ప్రస్తుతం వారి ఆస్తులు, ఆదాయ వనరులు, కుటుంబ సభ్యులు మరియు సన్నిహితుల పేర్లపై ఉన్న స్థిర, చరాస్తుల వివరాలను కూడా అధికారులు ఆరా తీస్తున్నారు. భవన అనుమతులకు సంబంధించిన ఫైళ్లు, లేఔట్ ఆమోద పత్రాలు, కార్యాలయ రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ పథకం అమలులో భారీగా అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది. గతంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్రాథమిక విచారణలో లభించిన సమాచారాన్ని కూడా ఏసీబీ అధికారులు క్రాస్ చెక్ చేస్తున్నారు. అనుమతుల జారీ సమయంలో నిబంధనలు ఎంత మేరకు ఉల్లంఘించారనే అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కొన్ని నిర్మాణాలకు సంబంధించి అనుమతులు మంజూరు చేసిన విధానాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. సంబంధిత ఫైళ్లలో నమోదైన వివరాలు, వాస్తవ పరిస్థితుల మధ్య వ్యత్యాసాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ సాగుతోంది. సోదాల్లో లభించిన డిజిటల్ రికార్డులు, కంప్యూటర్ డేటాను కూడా అధికారులు విశ్లేషిస్తున్నారు. అవసరమైతే మరికొంతమందిని విచారణకు పిలిచే అవకాశముందని సమాచారం. సోదాల్లో లభించిన పత్రాల ఆధారంగా మరిన్ని కేసులు నమోదు చేసే అవకాశాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై చాలా కాలంగా వినిపిస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ చేపట్టిన ఈ చర్యలు ఒంగోలు నగరంలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ కేసులో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. సోదాలు పూర్తయిన అనంతరం సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నారు. గురువారం సాయంత్రం వరకు సోదాలు కొనసాగుతుండగా, దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి

# ఎర్రచందనం డంప్‌పై టాస్క్‌ఫోర్స్ దాడి

- అనంతలో ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్
- రూ.2కోట్ల ఎర్రచందనం స్వాధీనం
- 109 రెడ్ శాండిల్, కారు సీజ్



**అనంతపురం క్రైమ్ జూన్ 25 ప్రభాతవార్త:** శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికించి డిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన స్మగ్లింగ్ నెట్‌వర్క్ బట్టబయలు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు మార్గదర్శకత్వంలో, ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ ఎస్పీపీ. శ్రీనివాస్ ఆడిషినల్ జె. కులశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా రూపొందించారు. శేషాచల అడవుల్లో ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడంతో పాటు, ఎర్రచందనం కేసుల్లో ముద్దాయిలుగా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న రెడ్ శాండిల్ డంప్ పై టాస్క్ ఫోర్స్ అమాంతం దాడి చేసింది. అనంతపురం జిల్లాలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. స్మగ్లర్ల నుండి 2 కోట్ల రూపాయల విలువైన 109 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లర్లు ఉపయోగిస్తున్న కారును సీజ్ చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతపురం జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 24న సాయంత్రం టాస్క్‌ఫోర్స్ బృందం, అటవీ సిబ్బందికి రాబడిన విశ్వసనీయమైన సమాచారంతో ముగ్గురు నిందితులను అనంతపురం జిల్లా, నార్పల మండలం, బొందల వాడ గ్రామ పొలిమేరలో అదుపులోకి తీసుకున్నారు. ఎర్ర చందనం అక్రమ రవాణాను అడ్డుకోవడంలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన రెడ్ శాండిల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అనంతపురం జిల్లాకు చెందిన నల్లాని నంద కుమార్ (32), నల్లాని జయ రామయ్య, బొట్టు రాఘవేంద్రలను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి ఒక కారుతో సహా 109 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలు ఒక ముఠాగా ఏర్పడి ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని డంప్‌గా చేసి ఎక్కువ మొత్తంలో ఇతర రాష్ట్రాల్లో విక్రయించేందుకు పన్నాగం పన్నుతున్నారు. ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక కు చెందిన భడా ఎర్ర చందనం స్మగ్లర్లు కు అమ్ముకుందాం అని కూలీల ద్వారా శేషాచలం అడవిలో ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని దుంగలుగా చేసి వాటిని నార్పల మండలం బొందలవాడ గ్రామ సమీపంలో ఎర్రచందనం డంప్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడి నుండి బొమ్మలాటపల్లి గ్రామానికి వెళ్ళు మట్టి రోడ్డు మార్గంలో జయరామయ్యకు చెందిన పొలంలో ఉన్న ఒక రేకుల షెడ్ పక్కన డంప్ చేశారు. అక్కడ దాచిన 109 ఎర్ర చందనం దుంగలతో సహా ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. స్మగ్లర్లు వినియోగించే కార్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మొత్తం 109 ఎర్రచందం దుంగలు వాహనముతో సహా విలువ సుమారు రూ.కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అంతర రాష్ట్ర స్మగ్లర్‌ను అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ బృందాన్ని టాస్క్‌ఫోర్స్ హెడ్ యల్. సుబ్బ రాయుడు అభినందించారు.

# ఘనంగా శ్రీ పైడితల్లి ఆలయ శిఖర ప్రతిష్ట



**విజయనగరం, జూన్ 25 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం గురువారం అత్యంత ఘనంగా జరిగింది. గోవా గవర్నర్, ఆలయ అనువంశిక ధర్మకర్త, మాన్సాస్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతుల చేతుల మీదుగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా, వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎస్పి ఏఆర్ దామోదర్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, పూసపాటి వంశీయులు, పలువురు ప్రముఖులు, అధికారులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శిరీష పర్యవేక్షణలో సింహాచలం దేవస్థానం ఆగమ పాఠశాల శైవాగమ పండితులు కాళ్లకూరి సుబ్రమణ్యశర్మ ఆధ్వర్యంలో వేదపండింతులు ఈ క్రతువును పూర్తి చేశారు. ఆలయ విస్తరణ అనంతరం అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టా కార్యక్రమం పూర్తి కావడంతో, మధ్యాహ్నం నుంచి సాధారణ భక్తులకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ, అమ్మవారి ఆలయ విస్తరణ పనులు విజయవంతంగా పూర్తి అయినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అమ్మవారి కృప అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు.

# భక్తిశ్రద్ధలతో గురువుకు అభిషేకాలు



**శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేకాభిషేకాలు, హోమాలు, అర్చనలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణా కర్ గురుకుల్ సారధ్యంలో గురువుకు సేవలు అందించారు. ఈ కార్యక్రమాలకు వచ్చిన భక్తులు కూడా అభిషేకాలకు సుగంధ ద్రవ్యాలతో పాటు పాలు, పన్నీరు, పెరుగు, గంధం, విభూది తదితరాలను అందించారు. ఆలయ ఇఓ బికె వెంకటేశు, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ హాజరయ్యారు.

# ఎన్టీఆర్ ఆశయాల అమలే లక్ష్యం

- సిఎం చంద్రబాబు సారథ్యంలో సంక్షేమ పథకాలు అమలు
- మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో పెట్టుబడుల వరద: మంత్రి శ్రీనివాస్



**విజయనగరం(గంట్యాడ) జూన్ 25 ప్రభాతవార్త:** పేద ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం గంట్యాడ మండలం పెదవేమలి గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ జన సందోహం మధ్య అభిమానులు జేజేలు పలుకుతూ, డిజె సౌండ్ సిస్టంతో, కోలాటం నృత్యాలతో, మహిళలు హారతులు ఇచ్చి, తిలకం దిద్దుతూ మంత్రికి స్వాగతం పలికారు. పెదవేమలి గ్రామంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి కొండపల్లి ప్రారంభించారు. అనంతరం రైతులకు విత్తన ధాన్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాడు స్వర్గీయ ఎన్టీఆర్ పెన్షన్ పథకాన్ని ప్రారంభిస్తే అదే పథకాన్ని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు 4వేల రూపాయలకు పెంచి అందజేస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందన్నారు. నేడు గ్రామాల్లో మౌలిక వసతులు సమకూర్చడంతో పాటు సంక్షేమ పథకాలను అందిస్తున్నా మన్నారు. తొలకరి ప్రారంభంలోనే అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఎకౌంట్లోకి వేయటం శుభపరిణామం అన్నారు. వివిజి రాంజీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. యువ నాయకులు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశాలకు వెళ్లి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తీసుకు వస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు, కొప్పుల వెలమ రాష్ట్ర డైరెక్టర్ అల్లు విజయ్, తాటిపూడి ప్రాజెక్టు చైర్మన్ జగన్నాథం, క్లస్టర్ ఇంచార్జ్ బూడి అప్పలనాయుడు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో మంత్రి అనిత



**ఇంద్రకీలాద్రి, జూన్ 25 ప్రభాతవార్త:** దుర్గమ్మని రాష్ట్ర హోంమంత్రి అనిత గురువారం దర్శించుకున్నారు. హోంమంత్రికి పాలకమండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పి రాఘవరాజు, వెలగపూడి శంకరబాబు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషశస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116ల విరాళాన్ని గురువారం విజయవాడకు చెందిన ఎం భారతి, ప్రభుకుమార్ అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషశస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# ఉద్యోగుల స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణకు గడువు పొడిగింపు

**విజయవాడ, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియకు ప్రభుత్వం మరింత గడువును పొడిగించింది. పోస్టుల ఫ్రీజింగ్, కేడర్ మార్పులపై అమలులో ఉన్న పరిమితులను జూలై 5, 2026 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి ఈ గడువు జూన్ 25తో ముగియాల్సి ఉండగా, స్థానిక కేడర్ల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసేందుకు శాఖలకు అదనపు సమయం అవసరమని భావించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో కొత్త పోస్టుల సృష్టి, పోస్టుల అప్‌గ్రేడేషన్, పునర్విభజన వంటి ప్రక్రియలను చేపట్టేందుకు అవకాశం కల్పించింది. అలాగే శాఖల వారీగా డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ సమావేశాలను త్వరితగతిన నిర్వహించి ప్రమోషన్ల ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించింది. ఇప్పటివరకు ప్రమోషన్లు ఇవ్వని విభాగాల్లో అర్హులైన ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం సూచించింది. నాన్‌సెలెక్షన్ పోస్టుల్లో అర్హత సాధించిన ఉద్యోగులకు కూడా పదోన్నతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అవసరమైన చోట బదిలీలు, డిప్యుటేషన్‌లు, అపాయింట్‌మెంట్ ట్రాన్స్‌ఫర్‌లకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం, వాటికి అవసరమైన చోట ఆర్థిక శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేసింది. అన్ని శాఖల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు ఈ ప్రక్రియను వేగవంతం చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు సర్వీసెస్ అండ్ హెచ్‌ఆర్‌ఎం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంశేర్ సింగ్ రావత్ పేరుతో సర్క్యులర్ జారీ అయింది. స్థానిక కేడర్ల ఏర్పాటు ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికే ప్రభుత్వం ఈ చర్యలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# టిడ్కో ఇళ్లు వద్దనుకుంటే సొమ్ములు వాపసు


## రూ.4కోట్లు విడుదల... లబ్ధిదారుల ఖాతాల్లో జమ



టిడ్కో గృహాలు వద్దనుకున్న లబ్దిదారులకు సొమ్ములు తిరిగి చెల్లిస్తున్న కమిషనర్ కృష్ణారెడ్డి

**శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పురపాలకసంఘం పరిధిలో 2017లో చేపట్టిన టిడ్కో గృహాలకు దరఖాస్తు చేసుకొని సొమ్ములు జమచేసిన లబ్దిదారులు 2019 –2024 మధ్య వద్దనుకొని రద్దు చేసుకున్నారు. వారికి కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత లబ్దిదారుల సొమ్ములు వాపసు ఇస్తామంటూ ప్రకటించారు. ఈ నేపధ్యంలో పూర్తి అయిన ఇళ్ళను గత నెల లబ్దిదారులకు అందించారు. రద్దు చేసుకున్న వారికి వారు చెల్లించిన సొమ్ములను వారి ఖాతాల్లోకి జమ చేసారు. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో మొత్తం 6వేల టిడ్కో ఇళ్ళను మంజూరు చేసారు. శ్రీకాళహస్తి పురపాలకసంఘంలో ఎపి టిడ్కో పథకంలో ముందస్తు చెల్లింపులు చేసిన వారికి గురువారం మున్సిపల్ కార్యాలయంలో సొమ్ములు తిరిగి చెల్లించారు. ఈ సందర్బంగా కమిషనర్ కెవి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో టిడ్కో ఇళ్ళ కోసం లబ్దిదారులు ముందస్తు సొమ్ములు చెల్లించారు. అయితే తరువాత విరమించుకున్నారు. అలాంటి వారికి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సొమ్ములు తిరిగి చెల్లించుటకు రూ.4.34కోట్లు విడుదల చేసారన్నారు. ఈ మొత్తాన్ని లబ్దిదారులకు వెంటనే తిరిగి చెల్లించాలని శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి సూచించారన్నారు. ఈ మేరకు లబ్దిదారులు 1468 మందికి తిరిగి చెల్లిస్తున్నట్లు వివరించారు. ఎవరైతే వద్దనుకున్నారో వారు సంబంధిత ఆధారిత పత్రాలను సమర్పించి తిరిగి తీసుకోవాలని కమిషనర్ కెవి కృష్ణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ కెవి కృష్ణారెడ్డితో పాటు ఈ పథకాన్ని పర్యవేక్షిస్తున్న శ్రావణి పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ఎన్‌జిఒ హర్షం



**విజయనగరం, జూన్ 24 ప్రభాతవార్త:** ఎన్జీవోస్ అసోసియేషన్ ఉద్యోగుల సంక్షేమం కోసం సాగించిన పోరాటంలో మరో మూడు చారిత్రాత్మక విజయాలు నమోదయ్యాయి. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల కీలక డిమాండ్లకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం (క్యాబినెట్) ఆమోదం తెలపడం పట్ల ఏపీ యన్‌జిఒ అసోసియేషన్ విజయనగరం జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ విజయనగరం జిల్లా చైర్మన్, ఏపీ యన్ జి జి ఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏ.సురేష్, ఏపీ జే ఏ సి సెక్రటరీ జనరల్ పైడిరాజు, జిల్లా కార్యదర్శి టి.శ్రీధర్ బాబు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించి, ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎపి జెఏసి, ఎపి ఎన్‌జిఒ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

26skl13:26skl13.qxd 25-06-2026 21:13 Page 1



## త్యాగానికి ప్రతీక మొహర్రం





ఇచ్ఛాపురం, జూన్ 25, ప్రభాతవార్త:

మొహరం త్యాగానికి, సత్యానికి గుర్తుగా నిలుస్తుందని జ్ఞానభారతి పాఠశాల కార్యదర్శి, ముఖ్య కార్య నిర్వహణాధికారి జోహార్ ఖాన్ అన్నారు. మొహర్రం సందర్భంగా పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మొహర్రం త్యాగం, ఓపిక, సత్యం కోసం నిలబడే గుణాలు నేర్పుతుందన్నారు. కర్బలాలో హజ్రత్ ఇమామ్ హుస్సేన్ సత్యం కోసం చేసిన త్యాగం గుర్తు చేస్తుందని, ఆయన అధికారం కన్నా, సిద్ధాంతాల కన్నా, న్యాయం కోసం ప్రాణం ఇచ్చారని తెలిపారు. మొహర్రం అంటే దుఃఖం మాత్రమే కాదని, తప్పుని ఎదిరించి నిలబడడం నేర్చుకోవడమని పేర్కొన్నారు. ఎంత కష్టం వచ్చినా, సత్యం పక్కనే నిలబడాలని మొహర్రం తెలియజేస్తుందన్నారు. ఈ నెల ఐక్యత, అవసరంలో ఉన్న వారికి సహాయం, అందరినీ గౌరవించడం నేర్పుతుందన్నారు. విద్యార్థులందరూ దేశభక్తిని పెంపొందించుకొని, సర్వ మానవ సౌభ్రాతృత్వం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. సత్యం,అహింస ధర్మం వైపు నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ బి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ పాల్గొన్నారు.

## బీజామృతంతో విత్తన శుద్ధి



వీరఘట్టం, జూన్ 25, ప్రభాతవార్త:

బీజామృతంతో విత్తనాలు శుద్ధి చేసి విత్తితే ఎంతో లాభదాయకమైన, నాణ్యమైన పంటలు పండేందుకు సాధ్యమవుతుందని ప్రకృతి సేద్యం మండల యాంకర్ సింహాచలం అన్నారు. గురువారం మండలంలో కుంబిడి పంచాయతీ గంగంపేట గ్రామంలో సామూహికంగా 20 మంది రైతులతో 13 ఎకరాల్లో దేశవాళి కూజీ పటాలియా వరి రకం భీజామృతంతో విత్తన శుద్ధి చేయించారు. ఈ రకం తెలుపు సన్న రకాలు కొవ్వు రహిత మరియు జీరో సోడియం తక్కువ క్యాలరీస్ మరియు తక్కువ గ్లూకోజ్ ఉండి, రోగ నిరోధక శక్తి పెరగడానికి తోడ్పడుతాయన్నారు. తినడానికి చాలా బాగుండడమే కాకుండా బాగా జీర్ణం అవుతుందన్నారు. అంతేకాకుండా ఈ రకం గాలికి పడదు అందుకు ఈ రైతులు దీనిని ఎంచుకొని మరీ పోటీ పడి పంటలు వేస్తున్నారన్నారు. ఈ రకంకు చెందిన విత్తనాలు ఇప్పటి వరకు వీరఘట్టం మండలంలో 100 ఎకరాల వరకు రైతులు వేయడానికి సిద్ధపడ్డారన్నారు.

## ఏఏఐలో మెరిసిన సిక్కోలు కుర్రోడు

### కార్యనిర్వాహక ఇంజనీరుగా ఎంపికైన దేవదీప్ జూన్

### గేట్ ప్రతిభతో జాతీయస్థాయిలో గుర్తింపు



వీరఘట్టం, జూన్ 25, ప్రభాతవార్త :

కృషి, పట్టుదల సాధన ఉంటే ఎంతటి అసాధ్యమైన పనైనా సాధ్యం చేయవచ్చునని నిరూపించాడు ఒక మారుమూల ప్రాంతానికి చెందిన చిక్కోలు కుర్రోడు. జాతీయస్థాయి సంస్థ ఏ ఏ ఐ (భారత విమానశ్రయాల ప్రాధికార సంస్థ) లో కార్యనిర్వహక ఇంజనీర్‌గా తన సత్తాను చాటి ఎంతో ఉన్నతమైన ఉద్యోగాన్ని సంపాదించాడు రెడ్డి దేవదీప్. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహించే గేట్ ప్రతిభ ఆధారంగా ఏ ఏ ఐ లో కొలువు సంపాదించాడు. దీంతో తన సొంత గ్రామం వంగర మండలంలోని బాగెమ్మపేటలోను, స్థిర నివాసంగా ఉంటున్న శ్రీకాకుళంలోనూ తన కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం పంచుకుంటూ సంబరాలు చేసుకుంటున్నారు. దేవదీప్ విశాఖపట్నంలోని గాయత్రి విద్యా పరిషత్‌లో బిటెక్ (ఈసీఇ), బిట్స్‌లో ఎంటెక్ (మైక్రో ఎలక్ట్రానిక్స్)లో విద్యను అభ్యసించి జాతి స్థాయిలోనే ఇంతటి ఘనత సాధించడం పట్ల పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు. దేవదీప్ తండ్రి రెడ్డి సీతన్నానాయుడు శ్రీకాకుళంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గాను, తల్లి రేవతి ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్ గానూ విధులు నిర్వహిస్తున్నారు. ఇంతటి పెద్ద కొలువు సాధించిన దేవదీప్‌కు కుటుంబ సభ్యులు విద్యావంతులు ఉపాధ్యాయ వర్గాలు తదితరులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## వేరుశనగలో అంతర పంటగా కందిని సాగు చేసుకోవాలి

### -టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకుడు జగన్మోహన్‌రావు



కోటబొమ్మాళి, జూన్ 25, ప్రభాతవార్త:

ఈ ఖరీఫ్ సీజన్‌లో మెట్టప్రాంత రైతులు సాగు చేస్తున్న వేరుశనగ పంటలో అంతర పంటగా కంది పంటను వేసుకుంటే అదనంగా ఆదాయం వస్తుందని, కంది విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుందని టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు డాక్టర్ కె.జగన్మోహన్‌రావు తెలిపారు. గురువారం మండలం నిమ్మాడ గ్రామంలో వేరుశనగ పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వేరుశనగ పంట ఏడు వరుసలు, కంది పంట ఒక వరుస చొప్పున వేసుకోవడం వల్ల వేరుశనగతో పాటు కంది పంటను కూడా అధనంగా తీసుకోవచ్చునన్నారు. జాతీయ ఆహార భద్రతా పథకం కింద గట్లు పై కంది పంటను వేసుకోవడానికి ఇటీవల కురిసిన వర్షాలు అనుకూలమైనవన్నారు. మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, వీఏఏ వి.బాలక్రిష్ణ, రైతులు పాల్గొన్నారు.

## అసిరమ్మతల్లికి ప్రత్యేక పూజలు



కోటబొమ్మాళి, జూన్ 25 ప్రభాతవార్త:

మండలం కొత్తపేటలో గల శ్రీ అసిరమ్మతల్లి అమ్మవారి దేవాలయం పునఃప్రతిష్టా మహోత్సవం సందర్భంగా చివరిరోజు గురువారం మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, దేశం శ్రేణులతో కలిసి అసిరమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ససరాపు గణపతి శర్మ, అంపోలు రుద్రకోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి శాంతిహోమం, పూర్ణాహుతి, శయ్యోత్తరణలు ఘనంగా నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలనుంచి 5వేలు మం దికి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి దివంగత ధర్మాన చిన్నబాబు జ్ఞాపకార్థం ఆయన కుమారులు ధర్మాన శ్రీనివాసరావు, నాగరాజులు 600కేజీల సీసీబియ్యం ప్యాకెట్లును వితరణగా అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, టిడిపి పార్టీ అధ్యక్షుడు బోయిన సత్యశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యానికి ప్రతీక క్రీడలు : ఎమ్మెల్సీ రామారావు



కవిటి, జూన్ 25, ప్రభాతవార్త:

ఐక్యమత్యానికి ప్రతీక క్రీడలు అంటూ ఎమ్మెల్సీ ఎన్.రామారావు అన్నారు. మండలం శవసానపుట్టుగ గ్రామంలో శ్రీ శ్యామలమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ ద్వితీయ స్థానాలను గొల్ల కంచిలి, ఆర్ బెగాం గ్రామాలు కైవసం చేసుకొన్నాయి. ఈ సందర్భంగా బహుమతి ప్రధానంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామారావు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి ఐక్యమత్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గెలుపు ఓటములు దైవ దీనమని మీరంతా క్రమశిక్షణతో ఆడి ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల పద్మ ప్రకాష్, వైసీపీ యువ నాయకుడు ఎన్.శివాజీతోపాటు పలువురు గ్రామ పెద్దలు క్రీడాకారులు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జూనియర్ సివిల్ జడ్జి రమ్య



ఆముదాలవలస, జూన్ 25, (ప్రభాతవార్త):

ప్రతి ఒక్కరూ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి బి.రమ్య అన్నారు. గురువారం కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి బి.రమ్య మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉంటే చిన్న చిన్న తగాదాల్లో తల దూర్చరన్నారు. చట్టాలపై అవగాహన ఉన్నప్పుడు మోసాలు జరగకుండా ఉంటాయని అన్నారు. అనవసర తగాదాల్లో తలదూర్చి కోర్టులు చుట్టూ తిరగరాదన్నారు. ఈ సందర్భంగా వినియోగదారులచట్టం, భూ హక్కు చట్టం, వరకట్న వేధింపులు చట్టం, లైంగిక వేధింపుల చట్టం, అనేక చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి భాయి, ఉపాధ్యక్షుడు జి.వెంకటరావు, ఏజిపి పైడి వరహా నరసింహులు, ఉచిత న్యాయ సలహాదారు తమ్మినేని అన్నమనాయుడు, కింతలి త్రినాధరావు, న్యాయవాదులు జి.ప్రభాకరరావు, కె.వి రమణమూర్తి, ఎస్.ప్రసాదరావు, వి.రాజేశ్వర రావు బి.రమణారావు, బి.మోహనరావు బి.గోవిందరావు, హెచ్.అచ్చెన్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ మరవద్దు.. కుటుంబానికి దూరం కావద్దు



ఇచ్ఛాపురం, జూన్ 25, ప్రభాతవార్త:

ప్రయాణంలో శిరస్త్రాణం అతి ముఖ్యమని, హెల్మెట్ ధరించడం ఎట్టి పరిస్థితుల్లో మరవద్దని, కుటుంబానికి దూరం కావద్దని రూరల్ ఎస్ఐ అర్.జనార్ధనరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఎస్.పి. కె.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు లొద్దపుట్టి జంక్షన్ వద్ద అభయం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ హెల్మెట్ మరువ వద్దని ప్రమాదాలతో వారి కుటుంబాలకు దూరం కావద్దని హితవు పలికారు. ప్రయాణంలో ప్రమాదాలు జరిగే సందర్భాల్లో ప్రాణం కాపాడేది ఒక్క హెల్మెట్ మాత్రమేనని ఆమె పేర్కొన్నారు. ప్రతీ వ్యక్తి ప్రయాణంలో హెల్మెట్ పట్ల నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు. తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు లేక నిలువునా ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రమాద సమయంలో హెల్మెట్ ఉండటం వలన తల సురక్షితంగా ఉంటుందని తద్వారా ప్రాణాపాయం నుంచి రక్షించబడతారన్నారు. ప్రాణం ఖరీదు చాలా విలువైనదని గుర్తు చేశారు. నిర్లక్ష్య ప్రయాణాలు ద్వారా ప్రాణాలు కోల్పోయి ఆయా కుటుంబాలకు ఆసరా లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలకు అండగా ఉండవలసిన వ్యక్తులు రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలై ప్రాణాలు కోల్పోవడం ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపుతుందని అన్నారు. చేతులారా ప్రాణాల్ని కోల్పోవడం అంటే మన నిర్లక్ష్యమేనని డిఎస్పి పేర్కొన్నారు. రోడ్లపై పోలీసులు పట్టించుకోవడం లేదన్న తేలిక భావనతో హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం వారికి, వారి కుటుంబాలకు తీవ్ర ప్రమాదకరమని అన్నారు.

## సొంత నిధులతో బోరుబావి తవ్వింపు

### ప్రజల దాహార్తి తీర్చిన వైసీపీ నేత మృత్యుంజయరావఌ



కంచిలి, జూన్ 25, ప్రభాతవార్త:

గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు తన సొంత నిధులతో బోరుబావిని ఏర్పాటు చేసి విద్యార్థులు, గ్రామస్తుల దాహార్తిని తీర్చారు. సాలినపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పాఠశాల ఉపాధ్యాయులు నాయకుడు మృత్యుంజయరావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన పాఠశాల ఆవరణలోనే బోరుబావి తవ్వకానికి శ్రీకారం చుట్టారు. అయితే తవ్వకం సమయంలో బోరు కూలిపోవడంతో ఆ ప్రయత్నం ఫలించలేదు. అయినప్పటికీ సమస్య పరిష్కారం విషయంలో వెనక్కి తగ్గకుండా, విద్యార్థులకు తాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రత్యామ్నాయ మార్గాన్ని అన్వేషించారు. పాఠశాల సమీపంలోని ప్రైవేటు స్థలంలో సుమారు రూ.2 లక్షల స్వంత నిధులతో కొత్త బోరుబావిని తవ్వించి, విద్యుత్ మోటారు ఏర్పాటు చేయించారు. అనంతరం పైప్‌లైన్ ద్వారా పాఠశాలకు నేరుగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టారు. గురువారం బోరుబావిని ప్రారంభించి విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. బోరు కూలిపోయినా నిరాశ చెందకుండా ఇచ్చిన మాటను నిలబెట్టి విద్యార్థులకు, గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించిన వజ్జ మృత్యుంజయరావును వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాలిన బాస్కర రావు,సాలిన బాలాస్వామి, సాలిన జగ్గారావు, సాలిన అబ్బాయి, సాలిన లక్ష్మణమూర్తి, సాలిన రామారావు, నర్తు గురుమూర్తి, సాలిన జానకిరావు, కొర్రాయి వెంకట రమణ, సాలిన శివ కుమార్, తాళిన శివకుమార్, సాలిన వేణు గోపాల్ (చంటి)తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా సమగ్ర సర్వే చేపట్టండి



ఆమదాలవలస, జూన్ 25, (ప్రభాతవార్త):

భారత ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాను సమగ్ర సవరణకు ఆదేశించిన నేపథ్యంలో బిఎల్‌వోలు ఇంటింటా సమగ్ర సర్వే నిర్వహించి అర్హత ఉన్న ప్రతి ఒక్క ఓటర్లను చేర్చాలని, విమర్శలకు తావు లేకుండా చూడాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు మొదలవలస రమేష్ పిలుపునిచ్చారు. వెంగళరావు కాలనీలో బిఎల్వోలు చేపడుతున్న ఓటరు జాబితా సమగ్ర సర్వే (సర్)లో ఆయన పాల్గొని పరిశీలన చేపట్టారు. 2002 ఓటర్ల జాబితా ఆధారంగా సర్వే నిర్వహిస్తున్నందున ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధన ప్రకారం ఎస్ ఐ ఆర్ చేపట్టాలని కోరారు. పార్టీ తరపున నియమించిన ఏ ఎల్ వో లు సమగ్ర సర్వేలో పాల్గొనాలని ఏ ఎల్ వోలుకు సూచించారు. అనంతరం ఆయన ఇన్యుమరేషన్ ఫారాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో సర్ అధికారి నరేష్ ఉమామహేశ్వరరావు ఉన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ కొనుగోలుకు రూ.15 వేల విరాళం



కంచిలి, జూన్ 25, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనే ఆకాంక్షతో గ్రామంలోని విద్యాభిమానులు మరోసారి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన ప్రశ్నపత్రాలు, అధ్యయన సామగ్రి సిద్ధం చేసేందుకు ప్రింటర్ అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేసిన విజ్ఞప్తికి స్పందించి పలువురు దాతలు రూ.15 వేల విరాళాలను అందజేశారు. ఈ మొత్తాన్ని గురువారం మండల విద్యాశాఖాధికారి-2 చిట్టిబాబు సమక్షంలో పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. గౌనప కృష్ణారావు రూ.5,000, వజ్జ నవీన్ సాగర్ రూ.5,000, తమరాల శివాజీ రూ.2,000, బిరకట సురేష్ రూ.2,000, తమరాల గోవిందరావు రూ.1,000 అందించి మొత్తం రూ.15 వేల నిధిని సమకూర్చారు. పాఠశాల అభివృద్ధికి తొలి అడుగు నుంచి అండగా నిలుస్తూ వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందిస్తున్న మాజీ సర్పంచ్ వజ్జ మృత్యుంజయ రావు, తమరాల శోభన్ బాబు సేవలను ఈ సందర్భంగా పాఠశాల కుటుంబం ప్రత్యేకంగా కొనియాడింది. విద్యా వికాసం కోసం వారు అందిస్తున్న సహకారం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న కోండ్రు జగదీష్



రాజాం, జూన్ 25, ప్రభాతవార్త:

రాజాం నియోజకవర్గం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోండ్రు జగదీష్ గురువారం వివిధ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. రాజాం బస్టాండ్‌లో 'డీ ఆర్ పార్సిల్ కౌంటర' ను కోండ్రు జగదీష్ ప్రారంభించి, జ్యోతిప్రజ్వలన చేసారు. రాజాం పాలకొండ రోడ్డులో 'హ్యాపీ మొబైల్ షోరూం' ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంది సూర్య ప్రకాశరావు, గురవాణ నారాయణరావు, గన్ను రమేష్, టి.దిలీప్, చిట్టి, శ్రీను, మధుసూదన్, మరిపి జగన్, రవీంద్ర, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మున్సిపల్ కమీషనర్ రామచంద్రరావు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు వినియోగంపై అవగాహన సదస్సు



రాజాం, జూన్ 25, ప్రభాతవార్త:

రాజాం మండలం పెనుబాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు మత్తు పదార్థాలు వినియోగం వలన కలుగు అనార్థాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ మహిళా పోలీసు కళ్యాణి కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనేం మహేష్, పాలవలస మధు, ఆర్ వి జె నాయుడు, శ్రీలక్ష్మి, శార్వాణి, కొండవలస మధుసూదనరావు, బలరాం మూర్తి, పి.ఈ.టి రాజా రమేష్ పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపిక



హిరమండలం, జూన్ 25, ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హిరమండలం విద్యార్థి టి.జీవన్ కుమార్ పదో తరగతి ఫలితాల్లో 590/600 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ నెల 29వ తేదీన హాయ్ ల్యాండ్ హోటల్, మంగళగిరిలో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ అవార్డు పొందనున్నారు. 590 మార్కులతో పాతపట్నం నియోజకవర్గం గవర్నమెంట్ స్కూల్స్‌లో టాపర్ గా నిలిచిన జీవన్ కుమార్ జిల్లాస్థాయిలో మూడవ స్థానం పొందారు. గతంలో జీవన్ కుమార్ నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్‌కు కూడా ఎంపికయ్యారు.అలానే పాతపట్నం నియోజకవర్గంలో పదో తరగతి ఫలితాల్లో టాపర్ గా నిలిచినందుకు వెలమల బాలరాజు నగదు పురస్కారం 15 వేల రూపాయలు, హిరమండలం మండల స్థాయి టాపర్‌గా నిలిచినందుకు డాక్టర్ పోతురాజు శ్రీధర్ నగదు పురస్కారం పదివేల రూపాయలు, స్కూల్ టాపర్‌గా వచ్చినందుకు కంచి లక్ష్మీదేవి మెమోరియల్ అవార్డు పదివేల రూపాయలు అందుకున్నారు. పాతపట్నం నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయిలో షైనింగ్ స్టార్ అవార్డును అందుకుంటున్న ఏకైక విద్యార్థి టి.జీవన్‌కుమార్‌కు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హిరమండలం ప్రధానోపాధ్యాయులు తులగాపు కేశవరావు, హిరమండలం మండల విద్యాశాఖ అధికారులు కె.రాంబాబు, దాలయ్య, ఎసఎంసి చైర్‌పర్సన్ సింహాద్రి కళ్యాణి, కమిటీ మెంబర్స్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# శ్రీకాకుళం వార్త



## పంచాయతీరాజ్ రోడ్లపై విజిలెన్స్ విచారణ జరపాలి : కలమట



కొత్తూరు, జూన్ 25, (ప్రభాతవార్త):

ప్రభుత్వ నిధులతో చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి హెచ్చరించారు. మండలంలోని ఎఫ్.డి.పేట నుంచి గార్లపాడు వరకు జాడుపేట మీదుగా నిర్మిస్తున్న 4 కి.మీ. బీటీ రోడ్డు పనులను బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.1.80 కోట్లతో గత ఏడాది మంజూరైన ఈ పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడం ఆందోళనకరమన్నారు. రోడ్డుపై క్రషర్ డస్ట్ వేసి, తప్పనిసరి రోలింగ్ చేయకుండానే పనులు చేస్తున్నారని, ఇది నిబంధనల ఉల్లంఘన అని ఆరోపించారు. ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ లోపించడంతోనే ఇలా జరుగుతోందని, రోలింగ్ లేకుండా బీటీ వేస్తే రోడ్డు నిలవదని, ఇది ప్రభుత్వ నిధుల దుర్వినియోగమేనని విమర్శించారు. కొందరు పంచాయతీరాజ్ అధికారులు బినామీ కాంట్రాక్టర్లుగా మారి ప్రైవేట్ వ్యక్తులతో పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట మండలాల్లోని పంచాయతీరాజ్ రోడ్లన్నింటిపై విజి లెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ మూడు మండలాల్లో రోడ్ల నాణ్యతను సాంకేతిక నిపుణు లతో పరిశీలించి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రజాధనాన్ని సమర్థంగా వినియోగించి, నాణ్యతతో రోడ్లు నిర్మించాలని కోరారు.

## శభాష్ అనిత : కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్





కవిటి, జూన్ 25, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన కర్రి అనితను శభాష్ అంటూ కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ కొనియాడారు. గత విద్యా సంవత్సరంలో కళ్యాణి విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదివిన విద్యార్థిని కర్రి అనిత 470 మార్కులు గాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు గురువారం కళ్యాణి విద్యా సంస్థల కరస్పాండెంట్ లోళ్ల రాజేష్ అనితను ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. సాధారణ కుటుంబంలో పుట్టిన మత్స్యకార కుటుంబానికి చెందిన కర్రి అనిత ఇంతటి మార్కులు సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. మీరంతా అనితను మార్గదర్శంగా తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిందు మాధవి ఏవో రాణి డైరెక్టర్ రమేష్‌తో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన



ఇచ్ఛాపురం, జూన్ 25, ప్రభాతవార్త:

ఇచ్చాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.మధుకుమార్ ఆధ్వర్యంలో సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.కృష్ణారావు, సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం స్వర్ణభారతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో యాజమాన్యం చైర్మన్ సి.హెచ్.తులసీదాస్‌రెడ్డి, కళాశాల ఇన్‌చార్జి రాము, అధ్యాపక బృందంతో కలిసి డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు వివరించారు. డ్రగ్స్‌కు బానిసైతే చదువులో వెనుకబాటుతనం, ఆరోగ్యం క్షీణించడం, కుటుంబ కలహాలు, విబేధాలు, నేరాల వైపు మొగ్గు చూపడం, డ్రగ్స్‌పై అనర్థాలు వివరిస్తూ విద్యార్థులకు, యువతకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అన్నారు. క్రమశిక్షణగా చదువుపై శ్రద్ధ చూపాలని, డ్రగ్స్‌పై సమాచారం తెలిస్తే టోల్‌ఫ్రీ 1972 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.జయప్రకాష్, ఎక్సైజ్ సిబ్బంది డి.సూర్యారావు, టి.కాంతారావు, యు.యోగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి : డీఎస్పీ





ఆమదాలవలస, జూన్ 25 (ప్రభాతవార్త)

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని డీఎస్పీ సిహెచ్ వివేకానంద పిలుపు నిచ్చారు. నషా ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిఎస్పీ సి.హెచ్.వివేకానంద మాట్లాడుతూ గంజాయి కోకెన్ బ్రౌన్ షుగర్, ఖైని గుట్కా లాంటి మత్తు పదార్థాలను ప్రభుత్వం నిషేధించినందున వాటికి విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ కేసులో పట్టుబడితే అటువంటి వారికి జీవితం నాశనం అవుతుందని అటువంటి వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడిన విద్యార్థులకు ఉద్యోగాలు రావని చెప్పారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు చేపట్టిన రవాణా చేసిన పోలీసు వారికి సమాచారం అంది ఇవ్వాలని అటువంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. డ్రగ్స్ వినియోగించిన వారు ఎవరైనా ఉంటే అటువంటి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఎటువంటి కేసులు పెట్టమని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, 18 ఏళ్లు నిండని వారు వాహనాలు నడపరాదని, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాల నడపాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు, ఎస్సై సీపాన కాంతారావు, అధ్యాపకులు భాస్కరరావు, రేవతి, జె.రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో రాష్ట్రంలో రెండు లక్షల ఇల్లు మంజూరు

### - రూ. 640 కోట్లతో టెక్కలి నియోజకవర్గంలో సుజలధార

### - రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



సంతబొమ్మాళి, జూన్ 25, ప్రభాతవార్త:

రాష్ట్రంలో త్వరలో రెండు లక్షల ఇళ్లు ఇస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గురువారం సంతబొమ్మాళి మండలం బోరుభద్రలో 10 కోట్ల రూపాయలతో సిమెంటు రహదారులు, డబుల్ లైన్‌ల రహదారులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 640 కోట్ల రూపాయలతో టెక్కలి నియోజకవర్గంలో సుజల పథకం ద్వారా ఇంటింటికి నీరు అందించే కార్యక్రమం చేపడతామని ఆయన అన్నారు. అమ్మ ఒడి పథకం త్వరలో మంజూరు చేస్తామని, ఇక నుంచి గ్యాస్ విడిపించుకునేందుకు సమస్య లేకుండా మూడు గ్యాస్ బండలకు పూకెళ్ళు మంజూరు చేస్తామని ఇప్పటిలాగా ఇబ్బంది పడకుండా తీసుకెళ్తే గ్యాస్ దిమ్మ ఇస్తారని ఆయన తెలియజేశారు. గోదాలంలో 34 కోట్లతో ఎత్తిపోతల పథకానికి సంబంధించి రూపకల్పన జరుగుతుందని ఇప్పటికే అధికారులు వచ్చి సర్వే చేశారని తెలియజేశారు. టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి, టీడీపీ మండల అధ్యక్షులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బాడాన రమణమ్మ, ధర్మార్జున రెడ్డి, కర్రి విష్ణుమూర్తి, పుక్కళ్ల శ్రీనివాస్, ముద్దపు రమణ మూర్తి, అప్పిని వెంకటేష్, పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయండి : మంత్రి



కోటబొమ్మాళి, జూన్ 25 ప్రభాతవార్త:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎసఐఆర్) ప్రక్రియలో భాగంగా 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుత ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో నాలుగు మండలాల పరిధిలోని క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ ఇన్‌చార్జీలు, బీఎలఏలతో ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సర్వే చేపట్టిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఎల్వోలు, బీఎలఏలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచేలా కృషి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. నాలుగు మండలాల యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇంచార్జులు పాల్గొన్నారు.

# అన్నీ తానైతే !



పిల్లలే లోకంగా బతికేస్తారు కొందరు అమ్మలు. వారికోసం ఇష్టాలు, కెరియర్ వదిలిపెడతారు. అలాంటివారికి పిల్లలకు దూరంగా బతకడం ఎంత కష్టం? దీన్నే 'ఎమ్టీ నెస్ట్ సింగ్రోమ్'గా చెబుతున్నారు నిపుణులు.

పిల్లలకు టిఫిన్, పుస్తకాలు గుర్తు చేయడం, సమయానికి స్కూలు, కాలేజీకి పంపడం.. వాళ్లలా అడుగు బయటపెట్టగానే వారి తాలూకూ పుస్తకాలు, దుస్తులు సర్దడం..తిరిగి సాయం త్రానికి స్నాక్స్, భోజనం సిద్ధం చేయడం.. క్షణం తీరిక లేదన్నట్టుగా సాగుతుంది అమ్మల జీవితం. ఒక్కసారిగా పిల్లలు భవిష్యత్తు నిర్మించుకోవడా నికని ఆమెకు దూరమయ్యాక బోలెడు ప్రశ్నలు వేధించడం మొదలు పెడతాయి. ఉరుకులు పరుగు లుండవు. ఇల్లంతా బోసిగా కనిపిస్తుంది. సరిగా తిన్నారో లేదో! ఏమైనా ఇబ్బంది పడుతున్నారేమో! సురక్షితంగా చేరు కున్నారో లేదో.. ఇలా అనుకుంటూ భయపడటమే కాదు.. ఏడ్చేస్తుంటారు కూడా. ఇవన్నీ ఎమ్టీనెస్ట్ సింగ్రోమ్ లక్షణాలేనట. ఒంటరి తల్లులు, ఏకైక సంతానం ఉన్నవారు దీని బారిన పడుతున్నారట. అలాగని పిల్లలను భవిష్యత్తును నిర్మించుకోకుండా ఆపలేం కదా! ఈ ఆలోచనలతో నిండిపోతే మానసిక సమస్యలు ఎదురవుతాయి. దాన్నుంచి బయటపడ టానికి.. కొత్త వ్యాపకాలు, అలవాట్లను ఏర్పరచుకోమంటున్నారు నిపుణులు. వాటిలో పడి, ఈ బాధనుంచి బయట పడతారట. ఇంకా పిల్లలతో ఫోన్, వీడియో కాల్స్ మాట్లాడటం, వీలున్నప్పుడల్లా సర్‌ప్రైజ్‌లిస్తూ కలిసొచ్చినా మంచిదే. ఇంకా చేయాలనుకుని పక్కన పడేసిన పనులపై దృష్టి పెట్టినా.. ఈ ఖాళీ భావన దూరమవు తుంది. మిమ్మల్ని మీరు కొత్తగా పరిచయం చేసుకునే వీలుం టుంది. □

## కసరత్తులు చేస్తున్నారా?



క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారికి ఎక్కువ శక్తి నిచ్చే కొన్ని పోషకాలు అవసరమవు తాయి. అవేంటంటారా?

✪ కసరత్తులు చేసేవారు తప్పనిసరిగా రోజూ గుప్పెడు బాదం నానబెట్టి తీసుకోవాలి. ఇవి కండరాలకి శక్తినిస్తాయి. చెడుకొవ్వుల్ని కరిగించి.. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపు చేస్తాయి.

✪ ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మెదడు ఆరోగ్యాన్ని కాపాడతాయి. పీచు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే యాపిల్, జామ, బొప్పాయి వంటివి తీసుకోవాలి. ఇవి హృదయ సంబధిత రోగాలను రానివ్వవు. వ్యాయామానికి ముందు కొన్ని నట్స్ తీసుకోవడం వల్ల మెదడు, శరీరం మరింత ఉత్సాహంగా పనిచేస్తాయి. కండరాల పనితీరుకీ ఎముకల ఆరోగ్యానికీ మేలు చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లూ, మెగ్నీషియం, ఫైబర్ మెండుగా ఉండి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. □

# త్యాగానికి, సత్య నిరతికి ప్రతీక ముహర్రం




ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల పేరు ముహర్రం. సాధారణంగా దీనిని ఒక పండుగగా భావిస్తారు, కానీ వాస్తవానికి ఇది పండుగ కాదు; ఇదొక శోకదినం. సత్యం కోసం, మానవీయ విలువల రక్షణ కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించిన ఒక గొప్ప త్యాగనిరతికి, వీరత్వానికి ఇది స్మరణ దినం. కర్బలా యుద్ధం చారిత్రక నేపథ్యం క్రీస్తుశకం 680 (హిజ్రీ 61) లో ఇరాక్‌లోని కర్బలా మైదానంలో జరిగిన చారిత్రాత్మక పోరాటమే ముహర్రం వెనుక ఉన్న అసలు నేపథ్యం. మహమ్మద్ ప్రవక్త మనవడైన హజ్రత్ ఇమామ్ హుస్సేన్, అప్పటి క్రూర, నిరంకుశ పాలకుడైన యజీద్ విధించిన అన్యాయమైన ఆధిపత్యాన్ని అంగీకరించ డానికి నిరాక రించారు. యజీద్ లొంగి పోవాలని ఎంత ఒత్తిడి చేసినా, హుస్సేన్ ధర్మాన్ని, ప్రజా స్వామ్య విలువలను కాపాడటానికే మొగ్గు చూపారు. కేవలం 72 మంది ఉన్న హుస్సేన్ సైన్యంపై యాజిద్‌కు చెందిన వేలాది మంది సైనికులు దాడి చేశారు. మొహర్రం నెల 10వ రోజును 'ఆషూరా' అంటారు. ఇమామ్ హుస్సేన్, ఆయన కుటుంబ సభ్యులు, పసిపిల్లలు దాహంతో అల్లాడిపోతూ కూడా శత్రువుకు లొంగిపోకుండా వీరమరణం పొందారు.ముహర్రం ఇచ్చే అంతిమ సందేశంకర్బలా యుద్ధం కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య లేదా రెండు సైన్యాల మధ్య జరిగిన ఒక సాధారణ పోరాటం కాదు. అది 'అధర్మంపై ధర్మం' సాధించిన ఆత్మీయ విజయం. ఈ నిరంతర స్మరణ సమాజానికి కొన్ని అమూల్యమైన సందేశాలను ఇస్తుంది: 1.సంఖ్యాబలం, ఆయుధబలం కంటే ఆశయబలమే గొప్పదని కర్బలా నిరూపించింది. 2. అన్యాయం, అక్రమాల ముందు మోకరిల్లడం కంటే, ధర్మం కోసం ప్రాణాలు అర్పించడం మిన్న అనే సత్యాన్ని ఇది చాటింది. అందుకే మహాత్మాగాంధీ సైతం మామ్ హుస్సేన్ త్యాగం నుండి నేను శత్రువుకు లొంగిపోకుండా పోరాడే నైతిక శక్తిని పొందాను!" అని కొనియాడారు. అందరికీ స్ఫూర్తిదాయకం! ప్రతి మనిషి ముందూ ధర్మంఅధర్మం, సత్యంఅసత్యం, న్యాయంఅన్యాయం అనే రెండు ఆప్షన్స్ వచ్చి నిలుస్తూ ఉంటాయి. వాటిలో ఎంపిక చేసుకునే సందర్భంగా ఆంతర్యంలో జరిగే సంఘర్షణే కర్బాలా యుద్ధం. కాబట్టి ముహర్రం కేవలం ఒక్క ముస్లిములకే కాక, ప్రతి మనిషికీ స్ఫూర్తి, మార్గదర్శకం అవుతుంది. తెలుగునాట మొహర్రం పీర్ల పండుభారత దేశంలో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో మొహర్రానికి ఒక అద్భుతమైన సాంస్కృతిక రూపం ఉంది. ఇక్కడ దీనిని 'పీర్ల పండుగ' అని పిలుస్తారు. ఈ వేడుకల ప్రత్యేకత ఏమిటంటే, ఇవి కులమతాలకు అతీతంగా సాగు తాయి. గ్రామాలలోని చావడిలలో 'పీర్లు' (ఇమామ్ హుస్సేన్ మరియు ఆయన అనుచరుల గుర్తుగా చేసే ప్రతిమలు) ప్రతిష్ఠిస్తారు.హిందూముస్లింలు కలిసి భక్తిశ్రద్ధలతో పీర్ల సాఖిలు (శోక గీతాలు) పాడటం, అలాయ్ బూడిద చల్లుకోవడం, అగ్నిగుండాలు తొక్కడం వంటి ఆచారాలను నిర్వహిస్తారు.ఇది భారతదేశపు గంగాజమునా తెహజీబ్ (మత సామరస్య సంస్కృతి)కి అత్యున్నత ప్రతీకగా నిలుస్తుంది.ముహర్రం సంఘటన కేవలం ఒక నిర్దిష్ట వర్గానికి పరిమితమైన శోకం కాదు. అది యావత్ మానవాళికి నైతిక స్థైర్యాన్ని ఇచ్చే ఒక సార్వజనీన ధర్మ పాఠం. సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా దానిని నిలదీయాలనే బాధ్యతను, మానవత్వం కోసం త్యాగానికి సిద్ధపడా లనే సందేశాన్ని ముహర్రం ప్రతి ఏటా ప్రపంచానికి గుర్తు చేస్తూనే ఉంటుంది. ఇక దాని నుండి స్ఫూర్తిని పొంది, అధర్మం నుండి ధర్మం వైపునకు మరలేవారే ధన్యజీవులు!

- ముష్తాఖ్ అహ్మద్ అభిలాష్

# మట్టిలో ఆడనిద్దాం !



పిల్లలు మట్టిలో ఆడుతుంటే.. వద్దని చెప్పే స్తాం. చేతులు మురికి చేసుకుంటు న్నారని కానీ, ఇది వారిలో వ్యాధినిరోధక శక్తిని పెంచ డమే కాదు... మరెన్నో ఆరోగ్యకర ప్రయోగం అందిస్తుందని తెలుసా? 2024లో ఓ అమె రికన్ సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయ నం.. మట్టిలో ఉండే 'మైకోబ్యాక్టీరియం వాక్సీ' అనే సూక్ష్మజీవులు.. చిన్నారుల శరీరంలోకి ప్రవేశించి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయని వెల్లడిస్తోంది. అంతేకాదు, ఇవి సెరటోనిన్ ఉత్పత్తిని పెంచి మానసిక ఆనందాన్నీ పెంచుతా యట. అలర్జీలు, ఆస్తమా వంటి వ్యాధుల ప్రమా దాన్నీ తగ్గస్తాయి. ఇక, మట్టి టెక్స్చర్, చల్లదనం, వాసన.. వంటివి ఇంద్రియ జ్ఞానాన్ని ఉత్తేజపరు స్తాయి. ఫలితంగా వారి నాడీ వ్యవస్థ బలోపేతం అవుతుంది. సులువుగా దేన్నైనా గ్రహించ గల శక్తీ ఏర్పడుతుందట. అలానే, మట్టి తో ఆట లాడుతూ తయార చేసే ఇళ్లు, జంతు వులు.. వంటి బొమ్మ రూపాలు వారిలో సృజనాత్మకతను పెంచు తాయి. దీంతో స్క్రీన్ టైమ్ కూడా తగ్గి శారీరకంగానూ చురుగ్గా ఉంటారట. మరి ఇప్పుడైనా వారిని మట్టిలో ఆడనిస్తారా? □

# నప్పకపోతే.. అంతే !



**ఈ దుస్తుల మీదకు నప్పుతాయి. ఇది కొత్త ట్రెండ్ అంటూ కోరి కోరి షూ, చెప్పులను ఎంచుకుంటాం. తీరా వేసుకున్నాక ఇబ్బందిపడే సంద ర్భాలెన్నో. ఒక్కోసారి పాదాల నొప్పులూ మొదలవుతాయి. అలాగని పట్టించు కోకపోతే ఆర్థరైటిస్ సహా ఎన్నో సమస్యలు ఇబ్బంది పెడతాయి కాబట్టి...**

చెప్పుల విషయంలో ఆకర్షణీయంగా ఉండటం ఒక్కటే ప్రామాణికం కాకూడదు. డిజైన్ బాగుంటే చాలని ఎప్పుడూ తీసుకోకూడదు. వాటి నాణ్యత కూడా గమనించు కోవాలి. కాలికి సరిపోయిందా లేదా అనేకాదు. నడిచేప్పుడు సౌకర్యంగా ఉన్నాయా అన్నదీ గమనించు కోవాలి. ఏమాత్రం అసౌకర్యం కలిగించినా, ఇబ్బంది పెట్టినా 'తర్వాత సర్దుకుంటాయి' అని కూర్చోక దూరం పెట్టడమే మేలు. ఎక్కువసేపు నిలబడడం, వాకింగ్, షాపింగ్.. ఇలా బోలెడు అవసరాలు ఉంటాయి. వాటికీ సౌకర్యంగా ఉండాలి. కాబట్టి, ఫ్యాషన్‌ని మాత్రమే కాకుండా సౌకర్యంగా ఉందా అనేదీ చూసుకోండి. నాలుగు అడుగులు అలా వేసి కాక, కొద్దిసేపు గమనించి చూడండి. అప్పుడే అవెంతవరకూ మీకు సరిపోతాయో తెలుస్తుంది. ఒక్కో డ్రెస్ మీదకి ఒక్కో పాదరక్షలు కొంటూ పోతే ఎలా? మ్యాచింగ్ కావాలి కానీ ఇలా అన్నీ కొను క్కుంటూ పోయినా వృథానే. కాబట్టి కాస్త క్లాస్‌గా ఉండే రంగులను ఎంచుకునే ప్రయత్నం చేయండి. ఇవి ఎటువంటి డ్రెస్సులు, చీరలు, కుర్తీల మీదకు అయినా ఇట్టే నప్పుతాయి. ఇక వెస్ట్రన్ మేర్‌కు షూస్ అయితే మేలు. ఈ రోజుల్లో చీరల మీదకీ షూ వాడుతున్న వారూ ఉన్నారు. మీదీ అదే కోవ అయితే వైట్, బ్లాక్, క్రీమ్ వంటి రంగు తీసుకుంటేకొంచెం టెండీగా ఉంటాయి. □

# గులాబ్ ఫిర్నీ



**కావలసినవి :** పాలు: లీటరు, యాలకుపొడి : అరటీస్పూను, బాస్మతి బియనయం: పావు కప్పు, పంచదార: కప్పు, రోజ్ సిరప్:2 టేబుల్‌స్పూన్లు, బాదం : టేబుల్‌స్పూన్లు, ఎండిన గులాబీ రేకులు : కొద్దిగా .

**తయారుచేసే విధానం :** బియ్యం కడిగి అరగంటసేపు నాననివ్వాలి. తరవాతమెత్తగా రుబ్బాలి. మధ్యలో నాలుగైదు టేబుల్‌స్పూన్ల పాలు కూడా పోయాలి. మందపాటి బాణలిలో పాలు పోసి కాగనివ్వాలి.అవి మరిగిన తరవాత రుబ్బిన బియ్యం ముద్ద వేసి సిమ్‌లో ఉడికించాలి. ఉండలు కట్టకుండా మధ్యమధ్యలో తిప్పుతూ మిశ్రమం చికనకబడేవరకూ సుమారు అరగంటసేపు ఉడికించాలి. తరవాత పంచదార, రోజ్‌సిరప్ వేసి కలపాలి.ఇష్టానినబట్టి పంచదార, రోజ్‌సిరప్ మరికాస్త వేసుకోవచ్చు. తరవాత స్టవ్ ఆఫ్ చేసి కాసేపు అలాగే ఉంచి చిన్న చిన్న బౌల్స్‌లో చల్లారాక ఫ్రిజ్‌లో పెట్టి తీయాలి.ఇప్పుడు ఒక్కోదాంట్లో సన్నగా తరిగిన డ్రైనట్స్ గులాబీ రేకులు చల్లి అందించాలి. □



## సుస్వర తరంగ్ హీరోగా సురవి విజన్స్
# 'ప్రొడక్షన్ నం1' ప్రారంభం


ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ కుమారుడు సుస్వర తరంగ్ హీరోగా పరిచయం అవుతున్నారు. వీరేష్ కోకా దర్శకత్వంలో సురవి విజన్స్ బ్యానర్‌పై పి చక్రధర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముహుర్తపు సన్నివేశానికి డైరెక్టర్ డాలీ క్లాప్ కొట్టి గౌరవ దర్శకత్వం వహించారు. గంటా రవితేజ కెమరా స్విచ్ ఆన్ చేశారు. నల్లమలుపు బుజ్జి మేకర్స్‌కి స్క్రిప్ట్ అందించారు. ఈ చిత్రంలో దివ్యాని మొండల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎస్. చంద్రశేఖరన్ డీవోపీగా, బిబిన్ అశోక్ సంగీత దర్శకుడిగా, నిరంజన్ దేవరమానే ఎడిటర్ గా పని చేస్తున్నారు. జూన్ 29 నుంచి షూటింగ్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. మూవీ లాంచింగ్ ఈవెంట్‌లో వందేమాతరం శ్రీనివాస్ మాట్లాడుతూ..'నేను 275కు పైగా సినిమాలకు పని చేశాను. ప్రేక్షకులు నాకు ఎంతో ప్రేమ, అభిమానాన్ని అందించారు. ఇప్పుడు ఈ సినిమాతో మా అబ్బాయి హీరోగా పరిచయం అవుతున్నాడు. అదే ప్రేమ, అభిమానాన్ని తనపై కూడా చూపిస్తారని కోరుకుంటున్నాను' అన్నారు. హీరో సుస్వర తరంగ్ మాట్లాడుతూ.. 'నాకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన మా దర్శకుడు, నిర్మాతతో పాటు మా టీమ్ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నా తొలి సినిమాకే ఇంత మంచి అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. దర్శకుడు వీరేష్ కోకా మాట్లాడుతూ.. 'నన్ను, నా టీమ్‌ను నమ్మి వందేమాతరం శ్రీనివాస్ వారి అబ్బాయిని హీరోగా పరిచయం చేసే బాధ్యత మాకు ఇచ్చారు. వారు పెట్టుకున్న నమ్మకాన్ని కచ్చితంగా నిలబెట్టుకుంటాను' అన్నారు. హీరోయిన్ దివ్యాని మాట్లాడుతూ.. 'తెలుగులో ఇది నా తొలి సినిమా. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన మా దర్శకుడు, నిర్మాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు' అన్నారు..

## హీరో ప్రియదర్శి కాంబో మూవీ
# 'ఇడుపు కాయితం'



ప్రముఖ యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్, జీనియస్ డైరెక్టర్ సుకుమార్ తమ బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై ప్రియదర్శి హీరోగా నిర్మిస్తున్న సినిమా "ఇడుపు కాయితం". ఈ సినిమాలో తెలంగాణ ఫోక్ సాంగ్స్ ద్వారా పేరు తెచ్చుకున్న నటి నాగదుర్గ హీరోయిన్‌గా నటిస్తోంది. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో ఎంటర్ టైనింగ్ డ్రామాగా 'ఇడుపు కాయితం' సినిమాను యువ దర్శకుడు వంశీరెడ్డి దొండపాటి రూపొందిస్తున్నారు. ఈ రోజు ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛ నంగా ప్రారంభమైంది. అల్లు అరవింద్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఈ సందర్భంగా నటుడు బిత్తిరి సత్తి మాట్లాడుతూ 'ఇడుపు కాయితం' సినిమా ప్రారంభోత్సవం చూస్తుంటే ఒక పండుగ వాతావరణం కనిపిస్తోంది' అన్నారు. నటి సావిత్రి మాట్లాడుతూ 'నటిగా నా మొదటి సినిమా ఇది. ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన డైరెక్టర్ వంశీ అన్నకు థ్యాంక్స్' అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ 'ఈ కథ విన్న తర్వాత, ఇంతమంది టీమ్ మెంబర్స్ ప్రాజెక్ట్‌లోకి వచ్చాక, నాకు ఒక్కటే అనిపిస్తోంది. ఈ 'ఇడుపు కాయితం' పంచాయితీకి మూవీ రిలీజైన ఫస్ట్ డే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి చూస్తారు' అన్నారు. డైరెక్టర్ వంశీకృష్ణ దొండపాటి మాట్లాడుతూ 'ఈ కథ చెప్పగానే నమ్మి సినిమా చేస్తున్నామని గట్టిగా చెప్పిన మా ఆడబిడ్డ తబిత గారికి థ్యాంక్స్. నమ్మితేనే ఎవరైనా పైకి వస్తారు' అన్నారు. ప్రొడ్యూసర్ తబిత సుకుమార్ మాట్లాడుతూ 'నేను హైదరాబాద్‌లో పుట్టి పెరిగాను. పక్కా తెలంగాణ అమ్మాయిని. డైరెక్టర్ వంశీ ఈ కథ చెబుతున్నప్పుడు మేము చిన్నప్పుడు విన్న విషయాలు, పెద్ద వాళ్లు ఎలా హ్యాండిల్ చేసేవాళ్లు.. అవన్నీ గుర్తొచ్చాయి. నేను ఈ కథ విన్నప్పుడు సుకుమార్‌తో చెప్పాను. మీరు ఈ కథకు కనెక్ట్ అవుతున్నారో లేదోగానీ నేను తెలంగాణ అమ్మాయిని కాబట్టి చాలా కనెక్ట్ అయ్యాను. మనం ఎలాగైనా సుకుమార్ రైటింగ్స్‌లో ఈ సినిమా చేయాలని' అన్నారు. ప్రొడ్యూసర్ బన్నీ వాస్ మాట్లాడుతూ 'చాలా మంచి కథతో ఈ సినిమా చేస్తున్నాం. సబ్ టైటిల్స్‌తో బిహార్‌లో వేసినా అక్కడ ప్రేక్షకులు కూడా చూసే చిత్రమిది. మన అందరి ఇళ్లలో ఒక కామన్ ప్రాబ్లమ్ ఉంటుంది. ఈ సినిమా రిలీజ్ అయ్యాక అమ్మాయి అయితే వాళ్ల అత్తామామను తీసుకుని థియేటర్‌కు వెళ్లండి' అన్నారు, హీరోయిన్ నాగదుర్గ మాట్లాడుతూ 'యూట్యూబ్‌లో నా పాటలు చూసి విని ఉంటారు. ఇప్పుడు "ఇడుపు కాయితం" అనే అద్భుతమైన మూవీతో మీ ముందుకు హీరోయిన్‌గా వస్తున్నాను' అన్నారు. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ 'ఈ రోజు "ఇడుపు కాయితం" లాంఛింగ్ ఈవెంట్ చూస్తుంటే హ్యాపీగా ఉంది.మీరు నాపై చూపించిన ప్రేమను ఈ సినిమా ద్వారా తిరిగి మీకు అందించబోతున్నా. ఈ సందర్భంగా సుకుమార్‌కి, బన్నీ వాస్‌కి, తబితకి థ్యాంక్స్ చెబుతున్నా' అన్నారు.

# ఘనంగా NBK 112 ప్రారంభం




గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంచలన దర్శకుడు కొరటాల శివ కలయికలో రాబోతున్న చిత్రంపై ప్రకటన వచ్చినప్పటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. SLV సినిమాస్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై నిర్మాతలు సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని సంయుక్తంగా నిర్మి స్తున్న ఈ చిత్రం, అమరావతిలో జరిగిన పూజా కార్యక్రమంతో ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏపి మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సినీ ప్రముఖులు సురేష్ బాబు, గోపీచంద్ మలినేని, వెంకట సతీష్ కిలారు, సాహు గారపాటి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని చిత్ర బృందానికి స్క్రిప్ట్‌ను అందజేశారు. కందుల దుర్గేష్ కెమెరాను స్విచ్ ఆన్ చేయగా, నారా లోకేష్ క్లాప్ కొట్టారు. బాలకృష్ణ కుమార్తె నందమూరి తేజస్విని ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రారంభోత్సవానికి సంబంధించిన మొదటి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగమయ్యే అవకాశాన్ని కల్పించినందుకు మా మామగారు బాలకృష్ణకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. డైరెక్టర్ కొరటాల శివ మాట్లాడుతూ.. 'బాలకృష్ణ గారి కోసం ఒక సినిమాను రాసి, దర్శకత్వం వహించే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. 'కోట్లాది మంది అభిమానుల ప్రేమను, ఆప్యాయతను పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్‌కి, అలాగే ప్రారంభ షాట్‌కు దర్శకత్వం వహించిన తేజస్వినికి నా హృదయపూర్వక ధన్యవాదాలు'అన్నారు.

# 'వెంకట్రామయ్య గారి తాలూకా' టీజర్ ఆవిష్కరణ



దినేష్ కుమార్ హీరోగా, ప్రముఖ నటుడు ఈటీవీ ప్రభాకర్ కుమార్తె దివిజ ప్రభాకర్ హీరోయిన్‌గా పరిచయమవుతున్న చిత్రం 'వెంకట్రామయ్య గారి తాలూకా'. సతీష్ ఆవాల దర్శకత్వంలో కోమలి క్రియేషన్స్ బ్యానర్‌పై కోమలి మహేందర్ తొట్టె, సోమేష్ సారిపల్లి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూలై 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమాలో మురళీధర్ గౌడ్, సుధ కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుత సమాజంలో డబ్బు చుట్టూ తిరుగుతున్న మానవ సంబంధాలు, వృద్ధాప్యంలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను హృద్యంగా ఆవిష్కరించిన కుటుంబ కథా చిత్రమిది. ఈటీవీ ప్రభాకర్ మాట్లాడుతూ... "ఈ సినిమా టీజర్, పాటల ఆవిష్కరణ వేడుకలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ముత్యాల సుబ్బయ్య చిత్రాలను గుర్తు చేసే గొప్ప కథ ఇది. చాలా కాలం తర్వాత ఇలాంటి కథ వినడంతో మా అమ్మాయి దివిజను ఈ సినిమా చేయమని ప్రోత్సహించాను' అన్నారు. నటుడు మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ... "ప్రతి ఒక్కరి కళ్లలో నీళ్లు తెప్పించే సినిమా ఇది. చాలా కాలంగా చేయాలనుకున్న తరహా పాత్ర ఈ సినిమాలో దక్కింది' అన్నారు. దర్శకుడు సతీష్ ఆవాల మాట్లాడుతూ..."మన దేశ సంస్కృతిలో పెద్దలకు గౌరవం ఇవ్వడం గొప్ప సంప్రదాయం. కుటుంబాల్లో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలో ఈ సినిమా చూపిస్తుంది' అన్నారు. నిర్మాతలు కోమలి, మహేందర్ తొట్టె మాట్లాడుతూ... "హనుమాన్ సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో, మా సినిమా కూడా అంతటి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటు న్నానము' అన్నారు. హీరో దినేష్ కుమార్ మాట్లాడుతూ... 'జయమ్మ పంచాయితీ' తర్వాత చేసిన మంచిసినిమా ఇది. అన్ని వర్గాల ప్రేక్షకు లను ఆకట్టుకునే అంశాలు ఇందులో ఉన్నాయి" అన్నారు. హీరోయిన్ దివిజ ప్రభాకర్ మాట్లాడుతూ..."అందరికీ నచ్చే కథ ఇది. ప్రతి ఒక్కరూ ఎంతో మనసుపెట్టి పని చేశారు' అన్నారు. నిర్మాత కోమలి ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని నిర్మించారు. జూలై 18న ప్రేక్షకులంతా థియేటర్లలో చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

# 'సూపర్ సుబ్బు' ట్రైలర్ లాంచ్



ప్రముఖ ఓటిటి నెట్‌ఫ్లిక్స్ తన తొలి తెలుగు ఒరిజినల్ కామెడీ సిరీస్ 'సూపర్ సుబ్బు' ట్రైలర్‌ను విడుదల చేసింది. మల్లిక్ రామ్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో సందీప్ కిషన్, మిథిలా పాల్కర్, మురళీ శర్మ ప్రధాన పాత్రల్లో నటించారు. సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు చిల్లుకూరి రావు అనే టీచర్ పాత్రలో సందీప్ కిషన్ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సందీప్‌కిషన్ మాట్లాడుతూ..'సూపర్ సుబ్బు సాధారణంగా ప్రజలు మాట్లాడ టానికి సంకోచించే అంశాన్ని హాస్యం, హృదయానికి హత్తుకునే భావోద్వేగా లతో చెప్పే ప్రయత్నం. సుబ్బు ఒక సమస్యను పరిష్కరించాలనుకుని చివరికి మరిన్ని సమస్యల్లో చిక్కుకుంటాడు'అన్నారు. మిథిలాపాల్కర్ మాట్లాడుతూ.. 'హాస్యంతో పాటు మానవ సంబంధాలు, అంగీకారం, పరస్పర అవగాహన వంటి అంశాలను ఎంతో అందంగా చెప్పిన కథ ఇది. మల్లిక్ రామ్ క్రియేట్ చేసిన మాకిపూర్ ప్రపంచం జీవంతో నిండిపోయి ఉంటుంది' అన్నారు. సుబ్బు తండ్రి కుకటేశ్వరరావుపాత్రలో నటించిన మురళీ శర్మ మాట్లాడుతూ.. ప్రేక్షకులను నవ్విస్తూనే సాధారణంగా దూరంగాపెట్టే కొన్ని అంశాలపై చర్చకు దారి తీసే కథ ఇది' అన్నారు. మల్లిక్ రామ్, రమేష్ ఎలిగేటి, శివాని ధోబాల్ రచించిన ఈసిరీస్‌ను చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్‌చిలక, భరత్ లక్ష్మీ పతి నిర్మించారు.సూపర్‌సుబ్బు జూలై2నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది.

విజయనగరం 25
పార్వతీపురం మన్యం
వార్త

## ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ఉండాలి : మంత్రి



దత్తిరాజేరు, జూన్ 25, ప్రభాత వార్త:

ప్రతి ఒక్కరు భక్తి భావంతో ఉండాలని రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికార సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మరడాంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రవిగురు స్వామి మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతంపలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ గ్రామ ప్రధాన సెంటర్లో ఆంజనేయ స్వామి వారి ఆలయశీ నిర్మించుకోవడం చాలా సభ ప్రదమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక భావంతో ముందుకు సాగాలన్నారు. అభి ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు ఆలయ నిర్వాహకులు మంత్రి కొండపల్లిని పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి కొండలు రావని సాల్వత సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి వి గోపాలరాజు మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ మిత్తిరెడ్డి ఈశ్వరరావు. మిత్తిరెడ్డి రామఆలయ నిర్మాణకర్తలు సలాది నర్సింగరావు రాధా సలాది వీర వెంకట సత్యనారాయణ వనిత, తదితరులు పాల్గొన్నారు.

## మాదక మహమ్మారిని తుది ముట్టించాలి

### విజయనగరం ఈగల్ సెల్ పిలుపు




చీపురుపల్లి, జూన్ 25, ప్రభాతవార్త:

మాదకద్రవ్య మహమ్మారిని తుది ముట్టించిన నాడే సమాజం బాగుపడుతుందని విజయనగరం ఈగల్ సెల్ అధికారులు పిలుపునిచ్చారు. గురువారం నాడు నషా ముక్త్ భారత్ అభియాన్ – వికసిత్ భారత్ కి పెహచన్ అనే ఇతి వృత్తంలో భాగంగా జూన్ 17 నుండి 26 వరకు జరిగే అవగాహన కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లిలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ పై అవగహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలను వివరించారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక మరియు సామాజికంగా కలిగే నష్టాల కారణంగా యువత భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సూచించారు. సిగరెట్, పొగాకు, మద్యం వంటి వ్యసనాలు భవిష్యత్తులో ప్రమాదకర మాదక ద్రవ్యాల వైపు దారితీసే అవకాశం ఉందని విద్యార్థులకు వివరించారు.అంతేకాకుండా డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తుల విద్య, ఉపాధి, కుటుంబ జీవితం మరియు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాలు ఉంటాయని విద్యార్థులకు హెచ్చరించారు. ప్రధానంగా విద్యార్థులు చెడు స్నేహాలు, అనుమానాస్పద వ్యక్తులు మరియు వ్యసనాలకు ప్రోత్సహించే వాతావరణాలకు దూరంగా ఉండాలని కోరారు.యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సృజనాత్మక కార్యకలాపాలలో పాల్గొనాలని యువతకు సూచించారు. అంతేకాకుండా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం మరియు వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ఎన్డిపిఎస్ చట్టం కింద కఠిన చర్యలు ఉంటాయని విద్యార్థులకు వివరించడం జరిపారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఇండిసెల్ గ్రూపు 25 వేలు వితరణ



గరివిడి, జూన్ 25,ప్రభాత వార్త

శ్రీరాం నగర్ స్త్రీ శిశు సంక్షేమ కేంద్రం లో గల దివ్యాశీగ విద్యార్థులకు గర్భాము ఇండిసెల్ హైడ్రో పవర్ అండ్ మాంగనీస్ లిమిటెడ్ కంపెనీ 25 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించింది. ఈ మేరకు ఆ పైకాన్ని సంస్థ యూనిట్ హెడ్ వాకాడ గోపి వికలాంగ పాఠశాల ప్రతినిధులు నారాయణ మూర్తి, పి.కుమార్ లకు అందించారు. జులై 26 నుండి మౌంట్ అబూ లో జరిగే జాతీయ సాంస్కృతిక కార్యక్రమంలో వికలాంగ విద్యార్థులు పాల్గొనేందుకు అవసరమయ్యే రవాణా ఖర్చు కి వాకాడ గోపి ఆ పైకాన్ని కంపెనీ యాజమాన్యం ద్వారా సమకూర్చి పాఠశాల ప్రతినిధులకు అందించారు. అలాగే ధీరా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ బొత్స సందీప్ శ్రీరాం నగర్ విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ వికలాంగ విద్యార్థులకు 25 వేలు రూపాయలు మౌంట్ అబీ లో జరిగే వికలాంగ సాంస్కృతిక కార్యక్రమ రవాణా వ్యయానికి గాను 25 వేలు సాయాన్ని అందించారు. ఆ పైకాన్ని పాఠశాల ప్రతినిధి పి.కుమార్‌కి ధీరా ఫౌండేషన్ తరపున డాక్టర్ బొత్స అనూష అందించారు. వేర్వేరు గా జరిగిన కార్యక్రమాల్లో ఇండిసెల్ ప్రతినిధులు రమేష్, సరిది రాంబాబు, గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, వైస్ ఎంపిపి గుడివాడ శ్రీరాములు నాయుడు, వైకాపా నాయకులు బెల్లాన వంశీ కృష్ణ,బూడి శ్రీరాములు నాయుడు, తదితరులు పాల్గొన్నారు. కాగా విద్యార్థులు ప్రయాణ ఖర్చులకు నిధులు సమకూర్చిన వాకాడ గోపికి, ఇండిసెల్ యాజమాన్యంకి, వైకాపా నాయకులు డాక్టర్ బొత్స సందీప్, డాక్టర్ బొత్స అనూషకు సంస్థ ఉపాధ్యక్షులు , తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

### రాష్ట్ర టిడిపి కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు



చీపురుపల్లి, జూన్ 25, ప్రభాతవార్త :

రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు జరిగాయని ఆ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కిమిడి మల్లి నాయుడు అన్నారు. గురువారం నాడు చీపురుపల్లి నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో ఇటీవల నాలుగు మండలాల్లో ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గౌరవం తన నివాసంలో విందు ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఇంతటి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు తల్లిదండ్రుల కృషి ముఖ్యమని ఈ సందర్భంగా వారిని అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు విద్యార్థులతో కలిసి ఆయన సహబంతి భోజనాన్ని ఆరగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రవేశపెట్టిన '100 రోజుల యాక్షన్ ప్లాన్' క్షేత్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలను సాధించిందని కొనియాడారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ప్రత్యేక చొరవతో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, నిరుపేద విద్యార్థులకు కూడా నాణ్యమైన చదువు అందుతోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.కష్టపడి చదివి సీట్లు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుని, చీపురుపల్లి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, తెలుగుదేశం పార్టీ నాయకులు , మండల విద్యాశాఖ అధికారులు,పాఠశాలల ఉపాధ్యాయులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ జన్మదినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం




విజయనగరం, జూన్ 25, ప్రభాతవార్త:

మాన్సాస్ చైర్మన్, గోవా రాష్ట్ర గవర్నర్ పి. అశోక్ గజపతి రాజు 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, ఎంవీజీఆర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విజయనగరం ఎన్‌వీఎన్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ పిఎస్ సీతారామరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొంటూ, విద్యార్థులు ఇటువంటి సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని సమాజానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థుల నుంచి మొత్తం 101 యూనిట్ల రక్తం సేకరించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వై. ఎం. సి. శేఖర్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. షణ్ముఖరావు , అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### -డీఆర్‌డీఏ ఏపీడీ సావిత్రి




నెల్లిమర్ల, జూన్ 25, ( ప్రభాతవార్త ):

డీఆర్‌డీఏ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకుని మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వెలుగు ఏపీడీ సావిత్రి సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో 16 మండలాల ఏపీఎంలు, సీసీలకు రెండ్రోజుల పాటు నిర్వహించిన ఏపీ-2 శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. కార్యక్రమంలో సావిత్రి మాట్లాడుతూ సంఘాల అభివృద్ధికి వార్షిక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. తద్వారా సుస్థిర జీవనోపాధులను మెరుగుపరచుకోవాలని సూచించారు. ట్రైనీలు శేషగిరి, సాయి ప్రసాద్, విశ్వేశ్వరరావు పలు అంశాలపై శిక్షణ అందించారు. కార్యక్రమంలో ఇంచార్జి ఏపీఎం మధు మహేష్, వీవోఏలు, ఈసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాల స్వామి వార్షికోత్సవ వేడుకలు



గరివిడి, జూన్ 25, ప్రభాత వార్త:

గరివిడి లోగల వేణుగోపాల స్వామి ఆలయ మూడవ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేద పండితులు జగన్నాధచార్యులు, సీతారామాచార్యులు, సూర్యానారాయణ,సంపత్ తదితర వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమాన్ని ఆలయ ధర్మ కర్త, కొండ పాలెం మాజీ ఉప సర్పంచ్ బమ్మిడి అప్పల స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణ మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. బమ్మిడి అప్పల స్వామి ,బమ్మిడి కృష్ణమ్మ దంపతులు, ఆలమూరు సత్య శ్రీనివాస్ దంపతులు, పూజలు చేశారు.హోమం లో పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త బమ్మిడి అప్పల స్వామి, వైకాపా యువ నేత డాక్టర్ బొత్స అనూష, గరివిడి, చీపురుపల్లి వై ఎస్ ఆర్ సి పి నాయకులు మీసాల విశ్వేశ్వర రావు, వలిరెడ్డి శ్రీనివాసులు నాయుడు, ఇప్పిలి అనంత్, బమ్మిడి కార్తీక్ , వలిరెడ్డి లక్ష్మణరావు, శివుకు కాంతారావు, దుర్గా ప్రసాద్ సరాఫ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ముదునూరు జగన్నాధరాజు,జిల్లా యాదవ్ సంఘ నాయకులు ముచ్చు రామలింగ స్వామి,మాన్యాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. భక్తులు వేణుగోపాల్ స్వామిని దర్శించుకొని తరించారు.అనంతరం జరిగిన అన్న ప్రసాదవితరణ కార్యక్రమంలో పెక్కు సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నాన్ని అరగించారు.

## సత్యదేవుని ఆలయంలో సామూహిక వ్రతాలు



నెల్లిమర్ల, జూన్ 25,( ప్రభాతవార్త):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తపేట పంచాయతీ చిన్న అన్నవరంలోని శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి సన్నిధిలో సామూహిక వ్రతాలు జరిపించారు. ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్న సమారాధన గావించారు. ఆలయ ధర్మకర్త సురేష్ కొండేటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పట్టుబడిన బియ్యానికి 27న వేలం

నెల్లిమర్ల, జూన్ 25, ప్రభాతవార్త:

మండలంలోని బొప్పడాం గ్రామ పరిధిలో గతంలో అక్రమ రవాణా వ్యవహారంలో పట్టుబడిన 21 క్వింటాళ్ల బియ్యాన్ని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఈ నెల 27వ తేదీ ఉదయం 9:30 గంటలకు వేలం వేయనున్నట్లు తహసిల్దారు కే. శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిదారులు ఈ వేలంపాటకు హాజరు కావాలని ఆయన సూచించారు.

## రెండేళ్ల పాలన "సర్" పై నాయకులకు దిశానిర్దేశం : మంత్రి

సాలూరు ,జూన్ 25, ప్రభాతవార్త :




కూటమి ప్రభుత్వం రెండేళ్లు పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని అధినేత సీఎం చంద్రబాబు అదేశాలు మేరకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు మంత్రి సంధ్యారాణి దిశా నిర్ధేశం చేశారు.గురువారం మంత్రి క్యాంప్ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతు నియోజకవర్గం వర్గంలో ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచన చేసారు. అభివృద్ధి,సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అలాగే ప్రజలకు మరింత చేరువ కావాలని పార్టీ శ్రేణులకు క్లారిటీ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు. టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ చిట్టి,పరమేష్,గుల్లావేణు,ముఖీసూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వావిలపల్లి వారి వివాహ మహోత్సవానికి హాజరైన మంత్రి



మెరకముడిదాం, జూన్ 25, ప్రభాత వార్త :

మండలంలో భీమవరంలో జరిగిన వావిలపల్లి సత్యనారాయణ సోదరుడు శ్రీను వివాహ మహోత్సవానికి మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి హాజరైన వారిలో ఆయనతోపాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, ఎ.ఎం.సి చైర్మన్ తాడ్డి చంద్రశేఖర్, మండల నాయకులు తాడి సన్యాసినాయుడు, కార్యకర్తలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## ఖరీఫ్ ఎరువులు అందుబాటులో ఉంచాలి

### ప్రైవేట్ డీలర్లకు సూచించిన ఏవో అనురాధ



మెరకముడిదాం, జులై 25, ప్రభాతవార్త:

మండలంలో ఉన్న ప్రైవేటు డీలర్లు అందరూ ఖరీఫ్ కి అవసరమైన యూరియా డి ఏ పి మరియు ఎంఓపి కాంప్లెక్స్ వంటి ఎరువులు రైతులుకి అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారిని ఎం అనురాధ సూచించారు. గురువారం మండలంలో గర్భాం వెంకట్ నరసింహ ఫెర్టిలైజర్స్ షాపులో ఉన్న విత్తనాల నాణ్యత ప్రమాణాలను తెలుసుకోవడానికి వరి మరియు మొక్కజొన్న శాంపిల్స్ ను రీజనల్ కోడింగ్ సెంటర్ అమరావతికి పంపించడం జరిగింది. అనంతరం స్టార్ బుక్స్ బిల్ బుక్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతుకు బిల్ ఇవ్వాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో ఆమెతో పాటు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గొలజాం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు




లక్క వరపు కోట, జూన్ 25 (ప్రభాత వార్త ):

మండలంలోని గొలజాం ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదివి పది ఫలితాలలో మంచి మార్కులు సాధించి పాఠశాలలో మొదటి మూడు ర్యాంక్ సాధించిన విద్యార్థులకు గొల జాం గ్రామ మాజీ సర్పంచ్ తూర్పాటి సంతోమ్మ రామకృష్ణ దంపతులు మొదటి ర్యాంక్ విద్యార్థి కి 10 వేలు మిగిలిన ఇద్దరికీ 5 వేలు చొప్పున మొత్తం 20 వేలు బహుమతి గా అందజేశారు అలాగే ఇదే పాఠశాల లో సైన్స్ ఉపాధయునిగా పనిచేస్తున్న నారాయణ రావు మొదట మంచి మార్కులు సాధించిన 4 గురు విద్యార్థుల కు ఒక్కొక్కరికి 2 వేలు చొప్పున 8 వేలు ఎచ్ ఎం సుదర్శన్ స్కూల్ కమిటీ సభ్యులు సమక్షంలో అందజేశారు ఈ సందర్భంగా ప్రోత్సాహక బహుమానం అందజేసిన సంతోషమ్మ రామకృష్ణ దంపతులకు ఎచ్ ఎం కృతజ్ఞతలు తెలిపారు ఈ బహుమాతులు ఇవ్వడం వలన మిగిలిన విద్యార్థులు కూడా మంచి మార్కులు తెచ్చుకోవాలి అనే తపన తో చదువు తారు అని అన్నారు ఈ కార్యక్రమం లో స్కూల్ కమిటీ అధ్యక్షులు సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హోం టాస్క్ డైరీస్ వితరణ

లక్క వరపు కోట, జూన్ 25, (ప్రభాత వార్త ):




మండలం లోని కొట్యాడ తలారి గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాల అలాగే ఉన్నత పాఠశాల విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు బాదిరెడ్డి సత్య సముద్రం ఉచితంగా బుధవారం అందజేశారు కొట్యాడ ,తలారి పాఠశాల పిల్లలకు అందజేయడం జరిగింది మొత్తం 300 డైరీలు పదివేల రూపాయలతో కొనుగోలు చేసి నేడు ప్రధానోపాధ్యాయులు జామి అప్పలనాయుడు , ఏళ్ల ఈశ్వరరావు గుమ్మడి శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది అందుకు ప్రధానోపాధ్యాయులు దాతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనఊరు మనబడి కొట్యాడ అభివృద్ధి కి పెద్దలు , పూర్వ విద్యార్థులు ముందుకు రావటం గర్వించదగినదని కనుక విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## 3వేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం లక్ష్యం

### -డుమా పీడీ శారదాదేవి



రామభద్రపురం,జూన్ 25,ప్రభాత వార్త :

జిల్లాలో ఈ ఏడాది 3వేల ఎరరాల్లో పండ్ల తోటల పెంపకంలక్ష్యంగా పెట్టుకున్నామని డుమా ప్రాజెక్టు డైరెక్టర్ శారధాదేవి తెలిపారు. మండల పరిధిలోని జమ్మువలస గ్రామంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ ఒక్కరోజే 350 ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేశామని తెలిపారు. జిల్లాలో 6 నియోజకవర్గాల్లో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కల పంపిణీకి చర్యలు తీసుటుంటున్నామన్నారు. అలాగే ఎకరాకు 3 సంవత్సరాల్లో రైతుకు లక్షా 50వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ మొక్కల పెంపకంతోపాటు అంతర పంటలు కూడా ఆ పంట పొలాల్లో సాగుచేసుకోవచ్చని తెలిపారు. మామిడి, జీడి, కొబ్బరి, నేరేడు, ఉసిరితోపాటు వెదురు మొక్కలు పెంచడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడివో ఎం. రత్నం, ఏపీవో గొలగాని త్రినాధరావు, ఉపాధిహామీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేకే ఆరోపణలు



బొబ్బిలి, జూన్ 25, ప్రభాతవార్త:

ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) పాల్గొనడం జరిగింది.. అనంతరం, బొబ్బిలి కోటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇరువురు పాల్గొన్నారు.మాజీ మంత్రివర్యులు, చీపురుపల్లి నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు కళా వెంకట్రావులి మాట్లాడుతూ, వైసీపీ నాయకులు వారి ఉనికికోసం కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.. వైసీపీ హయాములో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తూ తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక, తాము మాట ఇచ్చిన విధంగా 16 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేశామని తెలిపారు..ఒకటిన్నర సంవత్సరం గడిచాక ఇప్పుడు కల్పిత వీడియోలు, అబద్ధపు వ్యక్తులను ద్వారా ప్రభుత్వంపై ఏదో ఒకవిధంగా బురద జల్లి, మేము చేస్తున్న అభివృద్ధి వైపు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి విశ్వప్రయత్నాలను చేస్తున్నారని అన్నారు.. వారు ఎన్ని కుట్రలు చేసినా, విచారణలో వాస్తవాలు బయటకు వచ్చాయని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ బొబ్బిలి రాజకుటుంబం మరియు కిమిడి వారి కుటుంబానిది 4 తరాల అనుబంధం అని గుర్తు చేశారు.

## పారిశుధ్య లోపంతో కంపుకొడుతున్న మరడాం

దత్తిరాజేరు , జూన్ 25,ప్రభాత వార్త :



మండలంలోని మరడాశీ గ్రామంలోని వీధి కాలువలు పారిశుధ్యశీ చేయక దుర్వాసనతో మురుగు కాలువలు కంపు కొడుతున్నాయనిఆ గ్రామ ప్రజలు స్థానిక విలేకరుల ముందు మొరపెట్టుకున్నారు కాలువుల్లోకి చెత్తంతా పేరుకుపోవడంతో పారిశుధ్య చేయకపోవడంతో చెడువాసనకు దోమలు విపరీతంగా పేరుకుపోవడంతో రాత్రి సమయంలో దోమలు కరడం వల్ల అనారోగ్యాలు చేరితాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు దీని ప్రభావంవర్షాకాలంలో ఎక్కువ అంటూ వ్యాధులు సోకే ప్రమాదం వస్తది అది ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేస్తారని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## మల్లంపేటలో ఆత్మ పథకం ద్వారా శిక్షణ



బొబ్బిలి, జూన్ 25, ప్రభాతవార్త:

బొబ్బిలి మున్సిపాలిటీ మల్లంపేట గ్రామంలో వ్యవసాయ శాఖ ద్వారా ఆత్మ పథకంలో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రధాన అంశం రాబోయే పంట కాలములో వాతావరణ మార్పుకు ప్రధాన కారణమైన ఎల్లినో ప్రభావం పంటలపై ఏ విధంగా ఉంటుంది వాటికి రైతాంగం తీసుకోవలసిన జాగ్రత్తల మీద మరియు పంట మార్పిడి విధానం పైన అలాగే ప్రస్తుత సీజన్లో రైతులకు అవసరమైన యూరియా మరియు డిఏపి ఎరువులను నూతన విధానంలో అనగా ఏపీ ఎయిమ్స్ 2.0 విధానములో ఎరువులు పంపిణీ పై అవగాహన కల్పించడం జరిగినది ముఖ్యంగా రైతులు అనవసరమైన రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి మోతాదు ప్రకారం అవసరం మేరకు వాడగలిగితే ఖర్చు తగ్గడంతో పాటుగా భూసారాన్ని మరియు భూమాతని కాపాడి వాళ్ళం అవుతామని అవగాహన కల్పించి ప్రస్తుత పరిస్థితుల్లో తొందరపడి విత్తనం వేయడం గాని నాట్లు వేయడం గాని చేయకుండా సమయానుకూలంగా వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటలకు వేయలాలని రైతులకు సూచించడం జరిగినది. కార్యక్రమానికి విజయనగరం జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ తెల్ల లక్ష్మణరావు, మండల వ్యవసాయాధికారి మధ్య శ్యాంసుందర్ పాల్గొనడం జరిగినది.

## 27న మిరాకిల్‌లో జాబ్ మేళా

నెల్లిమర్ల, జూన్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, మిరాకిల్ ఇంజనీరింగ్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం మాధవి సహకారంతో ఈ నెల 27న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి టి. చాముండేశ్వరరావు చెప్పారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి భోగాపురం మండలంలోని మిరాకల్ ఇంజనీరింగ్ కాలేజీ సిటీ ఆవరణలో జరుగుతుందని తెలిపారు.ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్ లేదా ఏదైనా పీజీ అర్హత కలిగి, 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరుకావచ్చ ని తెలిపారు. కార్యక్రమంలో 53 ప్రముఖ బహుళజాతి కంపెనీలు పాల్గొని, అర్హత కలిగిన అభ్యర్థులను తమ సంస్థలలో నియమించుకోనున్నాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను తప్పనిసరిగా హెచ్ టి టి పి ఎస్ :// నైపుణ్యం. ఏపీ. గౌవ్. ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని, అడ్మిట్ కార్డుతో హాజరు కావాలని అన్నారు. నిరుద్యోగులు తాజా రెస్యూమ్,ఆధార్ కార్డు,విద్యార్హతల ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్లు,ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని అన్నారు.అభ్యర్థులు ఉదయం 9 గంటలకు జాబ్ మేళా వేదిక వద్ద హాజరు కావాలని చాముండేశ్వరరావు తెలిపారు.మరిన్ని వివరాల కోసం 7989826953,7995691295,8099461303, 9988853335నంబర్లను సంప్రదించాలన్నారు.

**జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ**

ఇందుకు సంబంధించి జనసేన పార్టీ నాయకుడు, మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాల అధినేత లోకం ప్రసాద్ పోస్టర్ ఆవిష్కరించారు. పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, బంటుపల్లి వాసుదేవరావు, పతివాడ గోవిందరావు, ఎడ్ల గోవిందరావు, బాసి దుర్గ, అవనాపు మురళీకృష్ణ, పతివాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌లో ఫారముల పంపిణీ శతశాతం పూర్తి

చీపురుపల్లి , జూన్ 25, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి నియోజకవర్గంలో దరఖాస్తుల పంపిణీ శత శాతం పూర్తి చేశామని చీపురుపల్లి తాసిల్దార్ సంతోష్ కుమార్ గురువారంనాడు విలేకరులకు తెలిపారు. నెం - 15 చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గములో భాగముగా ఎన్యుమరేషన్ ఫారముల పంపిణీ దాదాపుగా పూర్తి కాబడినదని, తదుపరి ఎన్యూమరేషన్ ఫారముల సేకరణ వాటి డిజిటలైజేషన్ ప్రక్రియ నియోజక వర్గములోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో కొనసాగుతున్నదని ఆయన తెలిపారు. అదే విధముగా నెం-15 చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నందు తేది:25-06-2026 సాయంత్రం 4 గంటలకు ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రగతి కొనసాగుతుందన్నారు. నియోజకవర్గం పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య : 2,07,471 ఫారములు పంపిణి కాబడిన ఓటర్లు: 2,07,068 ఉన్నారన్నారు.

# నేడు ఐర్లాండ్‌తో టి20 పోరు

## టీమిండియా ఓపెనింగ్ రేసులో నలుగురు



**న్యూఢిల్లీ:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 చారిత్రాత్మక విజయానంతరం సరికొత్త రోడ్‌మ్యాప్‌తో బరిలోకి దిగుతున్న టీమిండియా, ఐర్లాండ్ పర్యటనలో తొలి సమరానికి సిద్ధమైంది. ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తుది జట్టు ఎంపిక ఇప్పుడు పెను సంచలనంగా మారింది. ముఖ్యంగా ఓపెనింగ్ స్థానం కోసం నలుగురు స్టార్ ఆటగాళ్లు పోటీ పడుతుండటంతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఐర్లాండ్‌తో జరిగే ఈ తొలి టీ20లో వైభవ్ సూర్యవంశీ బరిలోకి దిగడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అయితే, వైభవ్ కేవలం ఓపెనర్‌గా మాత్రమే ఆడగలడు. దీంతో తుది జట్టులో అతనికి చోటు కల్పించాలంటే ఓపెనింగ్ స్థానాల్లో భారీ మార్పులు తప్పవని సెలక్టర్లు భావిస్తున్నారు.

ప్రస్తుతం అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఐసీసీ నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్న అభిషేక్ శర్మను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించే అవకాశాలు లేవు. ఇటీవల ముగిసిన ప్రపంచకప్‌లో కొన్ని మ్యాచ్‌ల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా, అతనికున్న హిట్టింగ్ సామర్థ్యంపై యాజమాన్యానికి పూర్తి నమ్మకం ఉంది. పైగా అభిషేక్ కూడా లోయర్ ఆర్డర్‌లో ఆడటం కష్టం. ఈ నేపథ్యంలో, లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం కాకుండా, ఇద్దరు విధ్వంసకర లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లయిన అభిషేక్ శర్మ, వైభవ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే వీలుంది. ఇక వైభవ్ ఓపెనర్‌గా బరిలోకి దించేందుకు సీనియర్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ఓపెనింగ్ స్థానం నుండి తప్పుకోక తప్పడం లేదు. మొన్నటి ప్రపంచకప్‌లో అభిషేక్‌తో కలిసి ఓపెనర్‌గా అదరగొట్టి భారత్‌ను విశ్వవిజేతగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిన సంజూ మారిన సమీకరణాలతో ఐదో స్థానంలో మిడిలార్డర్ బ్యాటర్‌గా రావాల్సి ఉంటుంది.

ఈ సిరీస్‌లో మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ ఇప్పటికే తన స్థానాన్ని కోల్పోయి మూడో ప్లేస్‌తో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. సంజూ శాంసన్‌ను ఐదో స్థానానికి పంపడం అనివార్యంగా మారింది. కాగా గాయంతో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ పర్యటనకు దూరం కావడంతో ఐదో స్థానంలో సంజూకు ప్లేస్ రానుంది. దీనివల్ల యువ ఆటగాడు తిలక్ వర్మకు తుది జట్టులో చోటు దక్కడం కష్టమే అవుతోంది. ఒకవేళ తిలక్‌ను తీసుకోవాలనుకుంటే సంజూను బెంచ్‌కే పరిమితం చేయాల్సి ఉంటుంది. ఇక నాలుగో స్థానంలో సూర్యకుమార్ యాదవ్ స్థానంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు చేపట్టనున్నాడు.

# ఫిఫా వరల్డ్ కప్‌లో బ్రెజిల్ జైత్రయాత్ర

**న్యూఢిల్లీ:** ఫిఫా ప్రపంచకప్ 2026 టోర్నీలో బ్రెజిల్ తమ జైత్రయాత్రను కొనసాగిస్తోంది. గ్రూప్‌సీలో అగ్రస్థానంలో నిలిచి నాకౌట్ దశకు అర్హత సాధించింది. మయామిలో గురువారం తెల్లవారుజామున జరిగిన మ్యాచ్‌లో బ్రెజిల్ 3-0 తేడాతో స్కాట్లాండ్‌ను చిత్తు చేసింది. స్టార్ స్ట్రైకర్ వినీషియస్ జూనియర్ రెండు గోల్స్‌తో బ్రెజిల్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ గెలుపుతో గ్రూప్ సీ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచిన బ్రెజిల్ మొరాకోను వెనక్కినెట్టింది. ఈ పరాజయంతో స్కాట్లాండ్ నాకౌట్ ఆశలు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడ్డాయి. మ్యాచ్ ప్రారంభమైన 7వ నిమిషంలోనే స్కాట్లాండ్ డిఫెండర్ చేసిన తప్పును అనుకూలంగా మార్చుకున్న రాయన్ అందించిన పాస్‌ను వినీషియస్ గోల్‌గా మలిచి బ్రెజిల్‌కు 1-0 ఆధిక్యాన్ని



ఇచ్చాడు. ఆ తర్వాత మరో గోల్ చేసినా వీఏఆర్ ఫౌల్‌గా ప్రకటించారు. ఫస్టాఫ్ అదనపు సమయంలో (45+3 నిమిషం) బ్రూనో గుమారెస్ ఇచ్చిన అద్భుతమైన క్రాస్‌ను వినీషియస్ హెడర్ ద్వారా నెట్‌లోకి పంపి బ్రెజిల్ ఆధిక్యాన్ని 2-0కు పెంచాడు. ఈ టోర్నీలో గ్రూప్ స్టేజ్ మూడు మ్యాచ్‌ల్లోనూ గోల్స్ చేసిన ఐదో బ్రెజిల్ ఆటగాడిగా వినీషియస్ రికార్డు సృష్టించాడు. సెకండాఫ్‌లోనూ బ్రెజిల్ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 60వ నిమిషంలో గుమారెస్ అందించిన మరో అసిస్ట్‌ను మాథ్యూస్ కున్హా గోల్‌గా మార్చడంతో బ్రెజిల్ 3-0తో తిరుగులేని విజయాన్ని ఖాయం చేసుకుంది. స్కాట్లాండ్ ఆటగాళ్లు స్కాట్ మెక్‌టోమినే, ఫెర్గూసన్ గోల్స్ చేయడానికి గట్టి ప్రయత్నాలు చేసినప్పటికీ, బ్రెజిల్ గోల్ కీపర్ అలిసన్ వారి ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకున్నాడు. బ్రెజిల్ జట్టు ఏకంగా 21 సార్లు గోల్ కోసం ప్రయత్నించి మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించింది.




## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో..

# రికార్డు బద్దలు

## సంచలనాత్మక ప్రదర్శనతో రాణించిన అనుష్క, దేవ్

**న్యూఢిల్లీ:** జాతీయ రికార్డును బద్దలు కొట్టి, 2026 ఆసియా క్రీడలకు అర్హత సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. 18 ఏళ్ల ఆ అమ్మాయి వరుసగా అద్భుతమైన త్రోలు చేసింది. ఆమె 62.07 మీటర్లతో ప్రారంభించి, ఆసియా క్రీడల అర్హత మార్కు అయిన 61.72 మీటర్లను సులభంగా అధిగమించింది. ఆ తర్వాత ఆమె తన దూరాన్ని 65.64 మీటర్లకు మెరుగుపరుచుకుని, తన చివరి ప్రయత్నంలో హ్యామర్‌ను 67.02 మీటర్లకు విసిరి, తన కెరీర్‌లోనే అత్యుత్తమ త్రోను నమోదు చేసింది. దీంతో తొమ్మిది సంవత్సరాల క్రితం సరితా సింగ్ నెలకొల్పిన 65.25 మీటర్ల సుదీర్ఘకాల జాతీయ రికార్డును బద్దలు కొట్టి, అనుష్కను భారతదేశానికి కొత్త జాతీయ రికార్డు హోల్డర్‌గా నిలిపింది. ఇదే రోజు పురుషుల పోల్ వాల్ట్‌లో మరో జాతీయ రికార్డు కూడా నమోదైంది. దేవ్ కుమార్ మీనా 5.46 మీటర్ల ఎత్తును అధిగమించి తన అద్భుతమైన ప్రస్థానాన్ని కొనసాగించాడు. ఈ మార్కుతో, అతను కుల్దీప్ కుమార్‌తో పంచుకున్న 5.45 మీటర్ల జాతీయ రికార్డును అధిగమించి, ఆసియా క్రీడల అర్హత ప్రమాణాన్ని అందుకున్నాడు. జాతీయ రికార్డును బద్దలు కొట్టడం దేవ్‌కు ఇది వరుసగా రెండవ ప్రదర్శన. ఇక




మహిళల ట్రిపుల్ జంప్‌లో, ఐ. ఇషా ఎలాంగో 13.89 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, ఈ ఈవెంట్‌లో తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఈ పోటీలో అంతకుముందు 13.67 మీటర్ల దూరం దూకి, ఆమె ఇప్పటికే 13.34 మీటర్ల ఆసియా క్రీడల అర్హత ప్రమాణాన్ని అధిగమించింది.




# యుఎస్ ఓపెన్‌లో తన్వి, దేవిక, శ్రీకాంత్, రౌనక్ విజయం

**న్యూఢిల్లీ:** యూఎస్ ఓపెన్-2026 తొలి రోజు భారత షట్లర్లు విజయం సాధించారు. తన్వి శర్మ, దేవికా సిహాగ్, కిదాంబి శ్రీకాంత్, రౌనక్ చౌహాన్ అద్భుతమైన విజయాలు నమోదు చేసి, బిడబ్ల్యూఎఫ్ సూపర్ 300 టోర్నమెంట్ రెండో రౌండ్‌కు చేరుకున్నారు. ఫుల్లెర్టన్‌లో జరిగిన ఈ టోర్నీలో ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్స్ రజత పతక విజేత తన్వి శర్మ, మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో జర్మనీకి చెందిన యవోన్ లీపై 23-21, 21-16 తేడాతో విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన తొలి గేమ్‌లో గెలిచిన ఈ యువ క్రీడాకారిణి, ఆ తర్వాత పోటీపై పట్టు సాధించి వరుస గేమ్‌లలోనే మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. థాయ్‌లాండ్ మాస్టర్స్ ఛాంపియన్ దేవికా సిహాగ్ కూడా పెరూకు చెందిన ఇనెస్ లూసియా కాస్టిల్లోను 21-14, 21-14 తేడాతో ఓడించి, తన ప్రచారాన్ని విజయంతో ప్రారంభించింది. ఇక పురుషుల సింగిల్స్ డ్రాలో, ఇద్దరు భారతీయుల మధ్య జరిగిన పోరులో మొదటిదానిలో, మాజీ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్స్ రజత పతక విజేత ఎస్. శంకర్ ముత్తుసామిని 23-21, 21-16 తేడాతో ఓడించి రౌనక్ చౌహాన్ విజయం సాధించాడు. ఆ తర్వాత ఐదవ సీడ్ కిదాంబి శ్రీకాంత్ మరో ఆధిపత్య ప్రదర్శన కనబరిచి, తన స్వదేశీయుడైన డి. సనీత్‌ను కేవలం 30 నిమిషాల్లో 21-14, 21-12 తేడాతో ఓడించి తదుపరి రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. మహిళల సింగిల్స్‌లో కూడా భారత్ విజయం సాధించింది. రక్షితా శ్రీ చెక్ రిపబ్లిక్‌కు చెందిన టెరెజా స్వాబికోవాను 21-15, 21-8 తేడాతో సునాయాసంగా ఓడించింది.

# శ్రీలంక టెస్ట్ మ్యాచ్‌లో.. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 333 రన్స్



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్‌ఏ తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవరల్లో 4 వికెట్లకు 333 పరుగులు చేసింది. సాయి సుదర్శన్‌తో (175 బంతుల్లో 19 ఫోర్లతో 132) పాటు, కెప్టెన్ ధ్రువ్ జురెల్(138 బంతుల్లో 5 ఫోర్లతో 68 బ్యాటింగ్), తెలుగు తేజం షేక్ రషీద్ (92 బంతుల్లో 4 ఫోర్లతో 53) అజేయ హాఫ్‌సెంచరీలతో రాణించారు.శ్రీలంక బౌలర్లలో సుదీర 2 వికెట్లు తీయగా, చామిక గుణశేఖర,రావిందు ఫెర్నాండో తలో వికెట్ తీసారు. గురువారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు సాయి సుదర్శన్, ఆయుష్ పాండే(25) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 82 పరుగులు జోడించారు. రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి సాయి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. రుతురాజ్ గైక్వాడ్(22) ఎల్బీగా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా, సాయి సుదర్శన్ శతకం పూర్తి చేసుకున్నాడు. సెంచరీ అనంతరం సాయి సుదర్శన్‌ను గుణశేఖర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.